ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కర్నూలు
fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 287 పేజీలు: 10+4 వెల: 6.50



పద్మావతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య 2లో

నటి కస్తూరికి మద్రాసు హైకోర్టు బెయిలు తిరస్కృతి 5లో






## ప్రధాని మోడీకి డొమినికా అత్యున్నత పురస్కారం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రధాని నరేంద్రమోడీకి మరో అరుదైన పురస్కారం లభించింది. నరేంద్ర మోడీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డును వెల్లడించింది. కొవిడ్ సమయంలో డొమినికాకు అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈపురస్కారాన్ని అందచేయ నున్నట్లు తెలిపింది. ఇరు దేశాలమధ్య సంబంధాలను బలోపేతంచేయడానికి మోడీ విశేష కృషి చేసినట్లు ఆదేశం ప్రకటించింది. గయానాలో జరిగే ఇండియా కరికోమ్ సదస్సులో ఆ అవార్డును ప్రధానం చేస్తామని తెలిపింది. ఈనెల 19 నుంచి 21 మధ్య ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 2021 ఫిబ్రవరిలో ప్రధానిమోడీ డొమినికాకు 70వేల డోసుల కొవిడ్‌వ్యాక్సిన్‌ను పంపించారు. >>2

# పదవికి గౌరవం రఘురామ



గురువారం రఘురామకృష్ణరాజును పోడియం వద్దకు తీసుకుని వెళ్లి అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

### డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన కనుమూరు రాఘురామ కృష్ణరాజును అభినందించిన సిఎం చంద్రబాబు

### కక్ష సాధింపులతో ఏ నాయకుడిని ఎవరూ బెదరించలేరు..

#### అన్ని కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థాయికి రఘురామ వచ్చారు: సిఎం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కక్ష సాధింపులు, దౌర్జన్యాలతో ఏ నాయకుడిని ఎవ్వరు బెదిరించలేరని సిఎం చంద్రబాబు అన్నారు. చట్టాలను అక్రమంగా దుర్వినియోగం చేసిన వారు అందుకు ఫలితం అనుభవించాల్సిందేన్నారు.ఎటువంటి అడ్డంకి,కష్టం,వేధింపులు వచ్చినా తట్టుకునే వారే రాజకీయాల్లో మంచి నాయకునిగా ఎదుగుతారన్నారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా టీడీపీ శాసనసభ్యుడు రఘురామకృష్ణ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగంలో చంద్రబాబు... రఘురామను ఒక పోరాట యోధుడిగా, ధైర్యసాహసాలకు మారుపేరుగా అభివర్ణించారు.

అనంతరం సిఎం చంద్రబాబుమాట్లాడుతూ.. తాను జైల్లోఉన్న సమయంలో.. తనరూంలో సిసి టీవీలు పెట్టి రిమోట్ ద్వారా చూడాలనుకున్నారన్నారు. అయితే గతంలో రఘురామరాజు విషయంలో ఆయన్ను కొడుతూ వీడియో కాల్‌లో చూసారన్నప్పుడు అలా జరగుతుందా? అని అనుకున్నానని చెప్పారు. కానీ తనకు అదే జరిగే సరికి నమ్మాల్సి వచ్చిందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ తరహా ఘటనలు ఎక్కడైనా చోటు చేసుకున్నాయా? అని పరిశీలిస్తే.. ఇటువంటి వ్యక్తి కొలంబియాలో ఉన్నాడని తెలిసిందని.. అతడి పేరు ప్యాబ్లో ఎస్కోబార్ అని చెప్పారు.ఆ దేశంలోనే అత్యంత ధనికుడిగా, దుర్మార్గుడిగా ఖ్యాతి గాంచాడన్నారు. ప్రపంచంలో 80 శాతం కొకైన్ ఆయనే తయారు చేసి.. సరఫరా చేసే వాడని తెలిపారు. ఇక్కడ ఈయన్నిచూస్తే.. డ్రగ్స్, గంజాయి వచ్చిందని వివరించారు. రానున్న రోజుల్లో >>2

## జూ. కాలేజిల్లో ఉత్తీర్ణత పెంచుతాం

### - మంత్రి నారాయణ



**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వజూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇందుకు నారాయణ విద్యాసంస్థలు నుంచి పూర్తి మద్దతును ఇస్తామని, వారికి పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామని అన్నారు...ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికాశుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని మేరీస్‌స్టెల్లా కాలేజీలోని ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి నారాయణ పాల్గొని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు,ఆర్ ఐవోలు,జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు,ఐదు రీజినల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా చదివించాలి... ర్యాంకుల సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి..పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై మంత్రి నారాయణ అధ్యాపకులకు సూచనలు చేశారు.

గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ మార్కులు తగ్గడానికి గల కారణాలేంటని ఆరా తీసారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని...దానికి తగ్గట్లుగానే విద్యార్థులకు అవసరమైన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యా >>2

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటకు సిఎం చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందుకోసం వెలగపూడిలోని సచివాలయం ఎదురుగా ఉన్న హెలి ప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు.సాయంత్రం 3:45 గంటలకు ఢిల్లీ చేరుకుంటారు. ఈ ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో ఆయనచర్చించనున్నారు.అలాగే ఢిల్లీలోని బిజెపి పెద్దలతో సైతం ఆయన సమా >>2

## ఒఆర్ఆర్, తూర్పు బైపాస్‌కు సీనరేజ్ మినహాయింపు

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి చుట్టూ నిర్మిస్తున్న బాహ్య వలయ రహదారి విజయవాడ తూర్పు బైపాస్‌లకు వినియోగించే చిన్నతరహా ఖనిజాలకు సీనరేజ్ ఫీజు తదితరాలను మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వివిధమెటీరియల్స్‌కు వసూలు చేసే జీఎస్టీలో రాష్ట్ర జీఎస్టీ కేంద్రానికి వెనక్కి ఇచ్చేందుకు వీలు కల్పించారు. ఈ మేరకు రవాణా, ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం ఉత్తర్వులిచ్చారు. 189 కి.మీ.మేర ఒఆర్ఆర్ 50 కి.మీ మేర విజయవాడ తూర్పు బైపాస్ నిర్మించనుండగా వీటికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించే పరిస్థితి లేదని, భూసేకరణ నిధులనూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కేంద్ర రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ భరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రత్యామ్నాయంగా వీటి నిర్మాణంలో వినియోగించే చిన్నతరహా ఖనిజాలైన మట్టి, గ్రావెల్ ఇసుక, కంకర తదితరాలకు సీనరేజ్‌తోపాటు దానికి అనుబంధంగా ఉండే జిల్లా ఖనిజ నిధి ఖనిజాన్వేషణ నిధి నుంచి మినహాయింపును ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ సమ్మతించింది. అలాగే ఈ రెండు రహదారుల నిర్మాణంలో వినియోగించే స్టీల్, సిమెంట్ తదితరాలకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే రాష్ట్ర జీఎస్టీ మినహాయింపుపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆయా మెటీరియల్‌పై వసూలు చేసే జీఎస్టీలో రాష్ట్ర జీఎస్టీ వాటా మన ప్రభుత్వానికి వచ్చాక దాన్ని తిరిగి కేంద్రానికి చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.






డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామరాజును అభినందిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ సీఎం పవన్

# పదవికి గౌరవం రఘురామ

>>గంజాయి విక్రయించినా.. పంట పండించినా తమ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఎంతో మంది విద్యార్థులు గంజాయి తీసుకొని నాశనం అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా నాటి సీఎం వైఎస్ జగన్ మాత్రం స్పందించలేదన్నారు.ఇక 1985లో సుప్రీంకోర్టులో గెరిల్లా దాడులు చేసి 11 మంది న్యాయమూర్తులను సైతం దారుణంగా చంపేశారని గుర్తు చేశారు. అలాగే నాటి ఈ ఎంపీ ట్రిపుల్ ఆర్‌ని సైతం అలాగే చంపేవారన్నారు. కానీ కోర్టులు ఉండ బట్టే ఈయన తప్పించుకో గలిగారని చెప్పారు. ఓ మంత్రి పార్లమెంట్‌లో మాట్లాడాడన్నందుకు అతన్ని చంపేశాడని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో సైతం ట్రిపుల్ ఆర్ ఎదురొడ్డి నిలబెడ్డారన్నారు. ఒక పోరాటం చేసి.. పోరాట యోధుడుగా గెలిచి ఈ కుర్చీలో కుర్చున్నందుకు ట్రిపుల్ ఆర్‌ను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.గతంలో ఎవరెంత భయపెట్టాలని చూసినా, వెనుకంజ వేయకుండా, తాను నమ్ముకున్న సిద్ధాంతం ప్రకారం ముందుకెళ్లారని కొనియాడారు. ఆ సమయంలో ఏమాత్రం భయపడి ఉన్నా రఘురామ పరిస్థితి ఎలా ఉండేదో అని వ్యాఖ్యానించారు. కానీ అన్ని కష్టాలను నిబ్బరంగా ఎదుర్కొన్నారని ప్రశంసించారు. ఆనాడు ఎలాంటి కుట్రలు చేయకపోయినా, ఏకపక్షంగా వ్యవహరించి రఘురామపై రాజద్రోహం కేసు పెట్టారని చంద్రబాబు వెల్లడించారు.

2021 మే 14న రఘురామను అరెస్ట్ చేశారని, ఆ రోజు ఆయన పుట్టినరోజు అని తెలిపారు. పుట్టినరోజునే అరెస్ట్ చేసిన పైశాచిక ఆనందం పొందారని, ఒక ఎంపీని అరెస్ట్ చేసి కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం దేశంలో సంచలనం సృష్టించిందని వివరించారు. హార్ట్ సర్జరీ చేసిన వ్యక్తిని ఆ విధంగా టార్చర్ చేయడం గతంలో జరగలేదని అన్నారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను... ఇలాంటి ఘటనను ఎప్పుడూ చూడలేదు, వినలేదు... బహుశా ఇదే మొదటిది, చివరిది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

"ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్ర చేశారంటూ రఘురామపై నాడు రాజద్రోహం కేసు పెట్టారు.కొన్ని మాధ్యమాలతో కలిసి కుట్ర చేశారని ఆరోపణలు మోపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా రఘురామ ఆత్మస్థైర్యం కోల్పోలేదు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత హిట్టయిందో... రాజకీయాల్లో రఘురామ రచ్చబండ కార్యక్రమాలు కూడా అంతే హిట్టయ్యాయి. ఆయన డిప్యూటీ స్పీకర్ గా నిబద్ధతతో పనిచేస్తారని విశ్వసిస్తున్నాను" అంటూ చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఉత్తీర్ణత పెంచుతాం

>> ర్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ ఏడాది ఇఎపిసెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తానని చెప్పారు...స్వతహాగా లెక్కల అధ్యాపకుడు అయిన మంత్రి నారాయణ...విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్ షాప్‌కు హాజరైన అధ్యాపకులకు ఉదాహరణలతో వివరించారు..ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు మంత్రి నారాయణ సూచనలు ఇంటర్ తరగతుల నిర్వహణ ఎలా ఉండాలి, విద్యార్థులను ఎలా చదివించాలి, సబ్జెక్టుల వారీగా తీసుకోవలసిన ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేసిన మంత్రి నారాయణ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు వర్క్ షాప్‌లో పాల్గొని సూచనలు చేసిన మంత్రిప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా నారాయణ గ్రూప్ నుంచి సహకారం అందిస్తామని వెల్లడించారు.

## అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా
# రఘురామ ఎన్నిక

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయాన్ని ప్రకటించారు. బుధవారం ఈ పదవికి ఒక్క నామినేషనే దాఖలు కావడంతో రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. రఘురామ 2019 ఎన్నికల్లో లోక్‌సభ స్థానం నుంచి వైకాంగ్రెస్‌పార్టీ తరపున గెలిచారు. తర్వాత కొద్ది రోజుల్లోనే వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసారు.అధికారపక్షంలో ఉంటూనే స్వపార్టీ విధానాలపై అభియోగాలు చేసారు.ప్రభుత్వంపై పలు కేసులు ఆయన న్యాయస్దానంలో వేసారు.అప్పటి సిఎం జగన్‌పై పలు అభియోగాలు చేసారు. రచ్చబండ పేరుతో ఎప్పటికప్పుడు అధికార పార్టీ నేతల అవినీతి అక్రమాలపై బహిరంగ ఆరోపణలు చేసారు.దీంతో ఆగ్రహించిన వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేసి కస్టడీలో చిత్రహింసలు పెట్టిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.. జగన్ వ్యవహారాలపై మాట్లాడడం మొదలుపెట్టినప్పటి నుండి ఆయన్ను వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు రాష్ట్రంలోకి అడుగుపెట్టనీయకుండా అడ్డుకున్నారు.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసులచేత పలు కేసులు నమోదు చేసారని రఘురామ న్యాయస్థానంలో ఫిర్యాదు చేసారు.ఆ పరిస్దితుల్లో ఆయన అధిక సమయం దిల్లీకే పరిమితమయ్యారు. 2024 ఎన్నికలకు ముందు వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన రఘురామ ఉండి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రఘురామకృష్ణరాజు తనను గతంలో చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పట ముఖ్యమంత్రి జగన్‌తోపాటు పోలీసు ఉన్నతాధి కారులు నిందితులుగా ఉన్నారు. మరోవైపు జగన్ అక్రమాస్తుల కేసుపై విచారణ వేగవంతం చేయాలని తెలంగాణ హైకోర్టు నుంచి మార్చాలని సుప్రీంకోర్టులో రఘురామ న్యాయపోరాటం చేస్తు న్నారు. ఉపసభాపతిగా ఎన్నికయిన రఘురామ కృష్ణరాజును స్పీకరు అయ్యన్నపాత్రుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్ననాయుడు,సత్యకుమార్ యాదవ్ హోంమంత్రి వంగలపూడి అనిత ,పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్,విద్యామంత్రి లోకేష్ ఎంఎల్‌ఏ విష్ణుకుమార్ రాజు తది తరులు అభినందించారు.వారంతా ఆయనను స్వయంగా పోడియంకు తీసుకుని వెళ్ళడం విశేషం.

## ఢిల్లీలో గుండెలు పిండేస్తున్న
# వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలోని వాయునాణ్యత రానురాను తీవ్రస్థాయికి చేరింది. ఇప్పటికీ కూడా తీవ్రస్థాయి కేటగిరీలోనే ఉంది. గురువారం కూడా ఇదేపరిస్థితి నెలకొనడంతో ప్రజలు శ్వాసకోస ఇబ్బందులు, ఆస్తమా వంటి వాటితో విషమపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దట్టమైన పొగమంచు రాజధానిని కమ్మేసింది. ముఖ్యమంత్రి అతిశి సోషల్‌మీడియా పోస్టుపెడుతూ ఐదోతరగతి లోపు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ప్రాథమిక పాఠశాలలు అన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఢిల్లీప్రభుత్వం నిర్ణయించింది. అలాగే అత్యవసరం కాని నిర్మాణాలు కూల్చివేతలపై నిషేధం ఉంటుంది. దట్టమైన మంచు కురుస్తున్న కారణంగా ఢిల్లీలో ఐదులోపు విద్యార్థులందరికీ సెలవులు ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి అతిశి తన సోషల్‌మీడియా పోస్టులో వివరించారు. పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ మాట్లాడుతూ కాలుష్యం కట్టడిచేసేందుకు అమలుచేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్ (గ్రాప్-3)ని అమలు చేస్తున్నట్లుప్రకటించారు. గడచిన రెండురోజులుగా ఈ సీజన్‌లో మొదటిసారి వాయునాణ్యత సూచీ 400కి నమోదయింది. అక్టోబరు 14వ తేదీనుంచి కూడా ఢిల్లీలో వాయునాణ్యత అధమంగాను, అత్యంత అధమంగాను ఉన్నట్లు నమోదయింది. ఇపుడు రానురాను మరింత అధ్వాన్నంగా మారి తీవ్రస్థాయి కేటగిరీలోకి చేరుకుంది. వాతావరణశాస్త్రవేత్తలు కూడా పర్వతశ్రేణుల్లోని హిమపాతాల కారణంగా ఢిల్లీలో అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీనివల్ల రాజధాని నగరంలో ఉదయం, సాయంత్రం మొత్తం ఉత్తరభారతంలో తేమస్థాయి పూర్తిగా తగ్గిపోయిందని వెల్లడించారు. సిపిసిబి అంచనాలప్రకారం ఎయిర్‌క్వాలిటీ సూచీ ప్రకారం ఉదయం 9 గంటలకు 428గా నమోదయి తీవ్రస్థాయి కేటగిరీకిచేరింది. దట్టమైన మంచు కారణంగా కనీసం 300కుపైగా విమానసర్వీసులు ఆలశ్యం అయ్యాయి. ఫ్లైట్‌రాడార్‌సంస్థ వెల్లడించిన వివరాలప్రకారం 115 ఢిల్లీకి రావాల్సిన విమానాలు,అక్కడినుంచి బయలుదేరవలసిన 226 సర్వీసులకు బ్రేక్‌పడిందని వెల్లడించింది. వాయుకాలుష్యపరంగా చూస్తే మొత్తం ఢిల్లీలోని 39 పర్యవేక్షణ కేంద్రాల్లో 32 ఎక్యూఐ స్థాయిలు 400కిపైబడి ఉన్నాయి. ఆనంద్‌విహార్,ఐజిఐ ఎయిర్‌పోర్టు, మందిర్‌మార్గ్, పట్‌పార్‌గంజ్ వంటిప్రాంతాల్లో 400కిపైబడింది. 24 గంటల ఎక్యూఐ సూచీని చూస్తే 418గా బుధవారం నమోదయింది. అంతకుముందురోజు 334 పాయింట్లు నమోదుకాగా మరింతగా పెరిగింది. ఇప్పటివరకూ నిబంధనలప్రకారంగ్రాప్2 అమలు చేసామని, ఇకపై తీవ్రత దృష్ట్యా గ్రాప్3అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్‌ను సత్కరిస్తున్న చంద్రబాబు

## సిఎం చంద్రబాబుతో ఆర్ట్ ఆఫ్ లివింగ్
# వ్యవస్థాపకుడు రవిశంకర్ భేటీ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబును ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవిశంకర్‌కి సాదర స్వాగతం పలికిన ముఖ్యమంత్రి ఆయనని సత్కరించారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన భేటీలో శాంతి,సహనం.నైతిక విలువలకు ప్రాధాన్యతను ఇచ్చే రీతిలో కార్యచరణతో కూడిన ప్రణాళిక అవసరమని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచశాంతి కోసం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహకరిస్తోంద న్నారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా అంతా మంచే జరుగుతుందన్నారు.విజయవాడలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్ర మానికి విస్తృత ప్రచారం ఇవ్వాలన్నారు.

**రవిశంకర్‌తో డిప్యూటీ సిఎం పవన్ భేటీ**

నిత్యం శాంతి,సహనంతోను నిర్మలమైన మనస్సుతో ఉండాలంటే అందుకు ఎంతో సాధన అవసరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ శాంతికి, భారతదేశ ఆధ్యాత్మిక విశిష్టత ప్రాచుర్యానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గొప్ప మార్గం చూపించారని, ఆ మార్గంలో మనస్ఫూర్తిగా ముందుకెళ్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆధునిక యోగ ప్రక్రియల్లో సుదర్శన క్రియ ఎంతో విశిష్టమైనదనిన్నారు. అలాంటి యోగ ప్రక్రియను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి శ్రీశ్రీ రవిశంకర్ గారని అన్నారు.గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## నా భార్యను తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారు
### కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 14:** తప్పుడు కేసులతో నా భార్యను ఇబ్బంది పెట్టారని, నేను 40 యేళ్ల క్రితమే మంత్రిని అయ్యానని, 14 ఇంటి స్థలాల కోసం ఎందుకు తప్పు చేస్తానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. టి నరసీపురలో బుధవారం రూ. 470 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇడి, సిబిఐ, ఐటిలను దుర్వినియోగం చేస్తోందన్నారు.

అప్పటి ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టారని ప్రస్తుతం నన్ను, నా భార్యను టార్గెట్ చేశారన్నారు. బిజెపి రాష్ట్రంలో ఇప్పటి వరకు సొంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. ఆపరేషన్ కమల ద్వారా మాత్రమే అధికారంలోకి వచ్చిందని, ఈసారి 50 మంది ఎమ్మెల్యేలకు తలా రూ. 50 కోట్లు ఆఫర్ ఇచ్చారని ఆరోపించారు. యడియూరప్ప, బొమ్మై, అశోక్‌లకు ఇంత సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందని, వారేమైనా ప్రింట్ వేశారా? అంటూ ప్రశ్నించారు.

## నేడు ఢిల్లీకి సిఎం

>> వేశం కానున్నారు. ఇక శనివారం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు సిఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల ప్రచారంలో సిఎం చంద్రబాబు పాల్గొనున్నారు. ఎన్డీయే తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.మహారాష్ట్రలో ఎలాగైనా అధికారాన్ని నిలుపుకోవాలని మహాయుతీ కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. దీంతో బిజెపి, బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్ష పార్టీల అధినేతలు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. సూడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## అత్యున్నత పురస్కారం

>> ఈ అపురూప కానుకవల్ల మేం మా పొరుగుదేశాలకు అండగా నిలిచామని మప్రధానిమోడీ నాయకత్వంలోఆరోగ్యం, విద్య, ఐటి రంగంలో భారత్ మాకు ఎంతో మద్దతుఇస్తోందని, భారత్ మాకు అత్యంత విలువైన భాగస్వామి అని అందుకే ఆ దేశ ప్రధానిని మా దేశంలోని అత్యున్నత పురస్కారంతో సతనకరించాలనినిర్ణయించామని డొమినికా ప్రధానికార్యాలయం వెల్లడించింది.

## అమరావతిలో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'
# ధ్యాన సాధన కేంద్రాలు: రవిశంకర్

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధానిలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ధ్యానసాధన కోసం ఇక్కడ 10 కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ పేర్కొన్నారు. కృష్ణానది పున్నమిఘాట్ వద్ద గత రాత్రి ఏర్పాటుచేసిన మహా సత్సంగం ధ్యాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హాజరైన వారందరితో కృష్ణాతీరాన ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆహ్వానితులు అడిగిన ప్రశ్నలకు రవిశంకర్ స్పందిం చారు. ఆయన మాటల్లోనే జీవితం చాలా చిన్నది. ఈ చిన్న జీవితాన్ని ఆనందంగా ఎలా ఉంచుకోవా లనేది చాలా ముఖ్యం. సంతోషం ,ఆనందం ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయాలి. ఆర్ట్ ఆఫ్ లివింగ్ 43 ఏళ్లకిందట ప్రారంభమైంది.

ప్రస్తుతం 35వేల మంది గురువులు, వాలంటీర్లు న్నారు. చిన్నారులకు మాతృభాష తప్పనిసరిగా నేర్పించాలి. జీవితాల్లో నిరాశ, నిస్పృహ గొడవలు పెరిగి ఆత్మహత్యకు దారితీస్తున్నాయి. ఇవన్నీ తగ్గాలంటే సమాజంలో ఆధ్యాత్మిక శక్తి పెరగాలి. ఏ వ్యక్తిలోనైనా ఒత్తిడి లేకపోతేనే మంచితనం, మానవత్వం బయటపడతాయి. రెండు రోజులు నిద్ర లేకపోతే ఎంత శాంతస్వభావులైనా ఆగ్రహంగా ప్రవర్తిస్తారు. యువత మత్తుబారిన పడుతోంది. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లోని సుదర్శనక్రియ ఇలాంటి వారందరికీ ఉపయోగపడుతుంద. పిల్లల్లో సెల్‌ఫోన్ అలవాటును మాన్పించడానికి ఏకైక మార్గం ఓ రెండు రోజులు ఛార్జింగ్ ఆపేయడమే. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు వికసించేలా చేయాలన్నదే. తన ముందున్న లక్ష్యమన్నారు.

## పద్మావతి డిగ్రీ కళాశాలలో
# విద్యార్థిని ఆత్మహత్య

**తిరుపతి విద్య, నవంబరు14 ప్రభాతవార్త:** ఏ కష్టమొచ్చిందో తెలియదు..చదువులోనూ, క్రీడలలోనూ, క్విజ్ పోటీలలోనూ ప్రతిభ చూపుతూ అధ్యాపకుల దృష్టిలో మంచి గుర్తింపు తెచ్చుకుంటోంది. ప్రతిభగల విద్యార్థిని కళాశాల హాస్టల్లో విగతజీవిగా పడిఉండటం చూసి హాస్టల్ సిబ్బంది,తోటి విద్యార్థులు బోరున విలపిస్తున్నారు. వివరాలలోకి వెళితే అన్నమయ్య జిల్లా గుర్రంకొండకు చెందిన ఓ విద్యార్థిని పద్మావతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బయోకెమిస్ట్రీ రెండవ సంవత్సరం చదువుతోంది. గురువారం ఉదయం అందరితో చలాకీగా గడిపింది.తోటి విద్యార్థులు హాస్టల్ రూమ్ నుంచి తరగతి గదులకు వెళ్లిన సమయంలో ఒంటరిగా హాస్టల్‌లో ఉన్న ఆ విద్యార్థిని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని తనువుచాలించింది. వెంటనే గుర్తించిన హాస్టల్ సిబ్బంది ఆమెను పరీక్షించగా అప్పటికే మరణించినట్లు ధృవీకరించి కళాశాల అధికారులకు సమాచారం అందించారు. కళాశాల విజిలెన్స్ సిబ్బంది యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య కారణాలు తెలియాల్సి ఉంది. తోటి విద్యార్థుల సమాచారం మేరకు తమ సొంత ఊరిలో ఓ యువకుడు బుధవారం చనిపోయాడని తెలిసి కలతచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియాల్సి ఉంది.

**ఆత్మహత్య కారణాలు వెల్లడించాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**

విద్యార్థిని ఆత్మహత్య కారణాలు వెల్లడించాలని విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ఎదుట నిరసనకు దిగారు.. వారు మాట్లాడుతూ రాయలసీమకే తలమానికంగా నిలిచిన పద్మావతి కళాశాలలో ఇలాంటి సంఘటలను జరగడమేమిటని ప్రశ్నించారు.కళాశాలలో విద్యార్థినులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. టిటిడి అధికారులు చొరవ చూపి మెరిట్ విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలను వెలికితీసి తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయాలని డిమాండు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 15-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.6.19, పౌర్ణమి రా.2.58
భరణి రా.9.54
వర్జ్యం:ఉ.9.06-10.31
దు.ఉ.8.36-9.21, 2) మ.12.23-1.08
శుభసమయం:ఉ.6.30-7.15, సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం :** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కర్కాటకం :** సంఘంలో గౌరవం పొందుతారు. ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. స్వల్ప ధనలాభం.

**సింహం:** వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

**కన్య :** రుణాలు కొంతవరకు తీరుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** సంతానంనకు నూతన విద్యావకాశాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్యం వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** సంతానంనకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. వస్తు, వస్త్రాల లాభాలు.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 058005
2nd Prize Rs.7000/- 26720
3rd Prize Rs.3500/-
04888 06348 14291 23912 31169
33724 57820 72625 87674 91737
4th Prize Rs.200/-
1565 4733 5375 6529 6603
6921 7298 9000 9605 9646
5th Prize Rs.100/-
1011 1994 4420 4791 6236
7212 7985 8264 8810 9254
6th Prize Rs.50/-
0152 1771 4080 6081 7514 8704
0170 1807 4098 6281 7525 8765
0249 1918 4373 6337 7598 8887
0315 1961 4428 6490 7680 8991
0334 2059 4546 6565 7727 9081
0467 2071 4593 6616 7794 9096
0474 2841 4652 6708 7875 9114
0816 2883 4678 6939 7904 9142
0882 3073 4694 6958 7924 9320
0984 3449 4765 6959 7926 9396
1390 3504 4823 6977 7995 9544
1405 3630 4877 7019 8134 9547
1581 3700 4990 7112 8348 9606
1598 3805 5438 7135 8359 9972
1607 3943 5632 7175 8548 9983
1686 3995 5790 7251 8589
1713 4041 5928 7274 8686

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 974457
2nd Prize Rs.7000/- 43931
3rd Prize Rs.3500/-
02411 29629 30156 63827 64885
69163 69949 78473 83838 92006
4th Prize Rs.200/-
0040 0395 2860 2916 3434
4659 4689 4899 5433 9725
5th Prize Rs.100/-
1638 2815 3338 3372 4038
4049 4398 5848 5909 6888
6th Prize Rs.50/-
0186 1692 3146 5140 6715 8234
0267 1701 3169 5161 6772 8668
0285 1833 3297 5190 6960 8710
0432 1978 3395 5356 7044 8748
0494 2053 3508 5416 7069 8780
0640 2098 3816 5539 7310 8887
0700 2105 3824 5593 7349 8922
0923 2110 3916 5625 7371 9195
0962 2329 3961 5804 7425 9275
0975 2482 4248 5819 7669 9312
1095 2517 4296 6070 7743 9322
1232 2749 4300 6089 7876 9455
1368 2922 4577 6192 7893 9490
1520 2963 4638 6196 7924 9704
1533 2972 4701 6223 8040 9730
1648 3068 4709 6312 8041
1677 3074 4838 6541 8233

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 119562
2nd Prize Rs.7000/- 23879
3rd Prize Rs.3500/-
06806 16668 27749 32164 58697
62034 62158 71099 92297 93908
4th Prize Rs.200/-
0237 2683 4064 4215 4602
4745 4898 7847 9062 9356
5th Prize Rs.100/-
2280 3341 4927 5013 5550
5589 5723 5937 7246 8149
6th Prize Rs.50/-
0201 2015 3408 5016 6678 8289
0227 2067 3422 5157 6837 8627
0361 2072 3591 5382 7105 8772
0373 2302 3648 5404 7134 8891
0687 2359 3783 5666 7157 8932
0879 2414 3970 5687 7277 9077
0982 2485 4101 5702 7311 9115
1034 2669 4141 5760 7405 9189
1154 2783 4142 5934 7425 9284
1182 2899 4148 6371 7480 9489
1431 2927 4166 6376 7657 9498
1468 3034 4201 6421 7731 9553
1647 3070 4206 6423 7881 9560
1663 3124 4465 6590 7939 9894
1748 3188 4581 6636 7945 9927
1835 3309 4902 6655 8063
1982 3393 4970 6662 8230

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 637322
2nd Prize Rs.7000/- 16601
3rd Prize Rs.3500/-
06508 10317 20200 33620 52070
60580 77776 84267 89680 90998
4th Prize Rs.200/-
2116 2618 4073 4123 5406
7540 7625 9158 9296 9784
5th Prize Rs.100/-
0968 1188 2992 3200 3923
6701 7413 8897 9109 9727
6th Prize Rs.50/-
0007 1174 2667 4777 6967 8520
0147 1221 2850 4828 7037 8556
0269 1418 2948 4835 7222 8574
0283 1498 3244 5018 7439 8682
0323 1586 3288 5133 7576 8690
0361 1821 3635 5398 7715 9051
0438 1921 3806 5553 7724 9061
0465 1952 4104 5594 7759 9209
0480 1978 4153 5665 7826 9272
0541 2107 4233 5724 7863 9462
0684 2136 4348 6037 7925 9502
0690 2268 4512 6268 8009 9686
0710 2288 4539 6357 8057 9733
0735 2384 4633 6386 8153 9758
0783 2484 4676 6438 8212 9839
0885 2541 4681 6723 8237
1003 2543 4682 6909 8492

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 352624
2nd Prize Rs.7000/- 96075
3rd Prize Rs.3500/-
02076 02348 04119 40321 42131
56028 59278 69016 78759 82313
4th Prize Rs.200/-
1467 2082 2584 2866 3685
4219 6846 7881 9346 9769
5th Prize Rs.100/-
0438 1621 1977 2260 2665
3097 6931 8751 9180 9811
6th Prize Rs.50/-
0027 1683 3041 5391 6954 8280
0067 1684 3226 5433 7084 8387
0078 1752 3340 5519 7281 8674
0153 1895 3388 5591 7323 8763
0260 2117 3507 5636 7397 8847
0333 2144 3595 5702 7474 8900
0421 2231 4125 5704 7522 8915
0636 2280 4169 5720 7608 9040
0670 2330 4322 5947 7626 9208
0712 2342 4390 6065 7785 9256
0815 2432 4450 6465 7821 9463
0969 2670 4587 6603 7873 9578
0981 2685 4637 6632 7890 9635
1169 2686 4785 6673 7951 9696
1193 2798 4862 6811 8039 9921
1228 2823 4933 6936 8051
1412 2893 5236 6937 8057

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 574637
2nd Prize Rs.7000/- 40057
3rd Prize Rs.3500/-
00793 03904 19814 23540 44721
55806 71925 76563 89395 94871
4th Prize Rs.200/-
1049 1590 2236 2836 2911
2926 4117 5997 6381 8755
5th Prize Rs.100/-
1449 2436 2788 3008 3698
4729 5109 5688 8213 9844
6th Prize Rs.50/-
0073 1826 3358 5229 6912 8297
0100 1842 3369 5360 6954 8315
0413 1865 3378 5578 7059 8616
0464 1954 3431 5606 7069 8639
0574 2024 3560 5610 7170 8649
0803 2217 3663 5739 7218 8752
0922 2275 3936 5745 7290 8787
0964 2619 3991 5985 7302 9040
1025 2711 4164 6087 7451 9041
1329 2735 4480 6112 7591 9160
1330 2749 4487 6203 7671 9190
1334 2853 4679 6266 7784 9245
1402 2880 4809 6422 7859 9275
1464 2956 5017 6429 7944 9822
1524 2987 5049 6434 8025 9960
1662 2996 5059 6755 8058
1744 3150 5087 6809 8145

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 489841
2nd Prize Rs.7000/- 13061
3rd Prize Rs.3500/-
29473 30008 43353 59932 61666
69039 74467 77085 87173 95445
4th Prize Rs.200/-
0032 0664 2776 3199 3509
4547 4742 7668 8010 8527
5th Prize Rs.100/-
0765 0860 0964 2245 2633
2672 3652 4804 5708 5896
6th Prize Rs.50/-
0029 1210 3290 4579 6555 8239
0156 1318 3313 4948 6624 8241
0361 1395 3377 4964 6965 8284
0370 1396 3400 4973 7135 8478
0446 1582 3807 5055 7255 8515
0481 1832 3829 5118 7563 8550
0620 2176 3889 5284 7572 8559
0643 2197 3954 5337 7636 8800
0660 2215 3992 5395 7803 9052
0678 2362 4022 5465 7875 9071
0772 2456 4056 5641 7917 9120
0892 2617 4136 5792 8050 9461
1025 2629 4336 6237 8054 9539
1040 2693 4401 6242 8080 9550
1045 2960 4452 6303 8130 9705
1163 2981 4487 6352 8203
1209 3140 4502 6487 8227

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 341811
2nd Prize Rs.7000/- 14077
3rd Prize Rs.3500/-
03724 04907 05473 31043 31242
66884 68415 78197 83608 87231
4th Prize Rs.200/-
0812 1910 2272 2320 4560
5086 6887 7163 7356 9288
5th Prize Rs.100/-
1060 2312 2819 3282 4229
4268 5725 7359 8241 9320
6th Prize Rs.50/-
0049 2343 4558 5914 7601 9296
0069 2546 4583 6301 7676 9329
0142 2575 4647 6344 7694 9384
0149 2630 4755 6383 7740 9491
0252 2714 4888 6388 7867 9507
0411 2729 4906 6472 7972 9542
0528 3214 4932 6498 7977 9548
1055 3416 4942 6769 8230 9556
1102 3538 4944 6850 8231 9631
1107 3705 5031 6892 8402 9686
1373 3758 5089 6998 8620 9823
1529 3810 5429 7036 8677 9876
1571 4121 5435 7065 8844 9878
1743 4124 5451 7199 8964 9911
1946 4167 5576 7445 9023 9931
2003 4400 5626 7566 9057
2033 4409 5816 7592 9205

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 859505
2nd Prize Rs.7000/- 52568
3rd Prize Rs.3500/-
16408 21297 21973 34494 39199
63230 82868 89236 93971 96995
4th Prize Rs.200/-
0333 0929 1758 2970 3410
3816 4475 8547 9354 9905
5th Prize Rs.100/-
1902 4107 4571 4823 5988
6157 7972 8698 9752 9953
6th Prize Rs.50/-
0033 1346 2899 4926 6709 8475
0084 1348 2962 5038 6986 8498
0194 1391 2998 5163 7089 8529
0208 1547 3123 5171 7226 8571
0272 1624 3214 5351 7406 8605
0455 1854 3355 5437 7439 8715
0462 1991 3449 5520 7478 8765
0515 2091 3505 5722 7625 8956
0664 2207 4113 5730 7758 9056
0726 2263 4270 5766 7773 9084
0815 2391 4470 5914 7781 9085
0841 2414 4472 6082 7805 9301
0901 2428 4497 6102 7848 9491
1125 2454 4541 6156 7853 9514
1143 2457 4643 6461 7919 9909
1191 2762 4692 6562 8229
1315 2821 4790 6654 8325

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 546515
2nd Prize Rs.7000/- 36292
3rd Prize Rs.3500/-
08128 24037 60533 73647 88261
91070 93268 93400 97575 99058
4th Prize Rs.200/-
0770 1797 5156 5315 5706
7239 9106 9438 9504 9703
5th Prize Rs.100/-
0250 0358 1975 4857 5407
5873 6535 7144 8419 9383
6th Prize Rs.50/-
0017 1636 3284 5026 6912 8598
0135 1649 3378 5312 6984 8629
0180 1690 3404 5316 7063 8793
0249 1696 3465 5325 7163 8918
0289 1730 3509 5394 7288 9116
0332 1973 3527 5467 7325 9161
0349 1991 3606 5704 7613 9381
0368 2020 3725 5772 7637 9436
0419 2194 4240 5814 7706 9448
0602 2282 4343 6014 7716 9539
0650 2468 4533 6096 7784 9611
0921 2826 4616 6181 7841 9625
1043 2845 4652 6260 7881 9713
1076 2922 4871 6370 7996 9919
1262 2992 4900 6573 8000 9982
1416 3105 4919 6867 8061
1549 3121 5013 6897 8483

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 564549
2nd Prize Rs.7000/- 75224
3rd Prize Rs.3500/-
18600 29232 29880 31299 31543
42285 64781 75624 86225 97372
4th Prize Rs.200/-
0263 0471 1061 2537 2657
2754 3745 5320 6300 6581
5th Prize Rs.100/-
0759 1442 1579 2168 2296
3034 4997 7122 7428 8759
6th Prize Rs.50/-
0079 1714 2711 4477 6839 8225
0124 1717 2774 4606 6958 8287
0197 1723 3012 4846 7092 8315
0280 1726 3077 4936 7153 8350
0358 1886 3318 5193 7241 8383
0490 1952 3327 5321 7261 8716
0501 2007 3422 5714 7411 8931
0550 2090 3424 5746 7663 8963
0962 2167 3812 5899 7677 9011
0997 2237 3813 6072 7824 9045
0998 2298 3993 6145 7885 9326
1005 2318 4088 6323 7926 9330
1010 2377 4098 6515 7982 9460
1161 2424 4219 6622 8004 9526
1205 2502 4257 6634 8013 9568
1264 2592 4326 6692 8168
1332 2595 4426 6792 8203

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 241905
2nd Prize Rs.7000/- 52259
3rd Prize Rs.3500/-
17531 28518 39418 41505 52526
63645 74377 74834 85692 96182
4th Prize Rs.200/-
0154 1547 1957 2082 2702
3304 4405 4768 5453 7766
5th Prize Rs.100/-
1344 1367 1498 2498 4297
4399 5165 5953 7198 8339
6th Prize Rs.50/-
0011 1206 3007 4531 6532 8816
0048 1429 3215 4555 6626 8959
0186 1546 3359 4566 6739 9050
0292 1557 3600 4712 6750 9071
0314 1602 3783 4819 6805 9080
0638 1618 3858 5053 6900 9088
0737 1630 3880 5127 6942 9106
0769 1705 3945 5222 7218 9132
0773 1894 3946 5246 7437 9247
0820 1912 3971 5424 7466 9460
0828 2024 4070 5649 7585 9500
0888 2494 4161 5665 7592 9588
0941 2506 4269 5833 7702 9658
0943 2522 4330 5869 7943 9722
1167 2553 4395 6135 8306 9728
1181 2648 4417 6198 8593
1195 2985 4430 6291 8724

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చంపేసింది

## - శాసనమండలి పక్ష నేత యనమల

**సచివాలయం,నవంబర్ 14,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని గత వైకాపా ప్రభుత్వం చంపేసిందని శాసనమండలి పక్షనేత యనమల రామకృష్ణుడు మండలిలో తెలిపారు. గురువారం శాసనమండలి చైర్మన్ కె.మోషన్ రాజు అధ్యక్షతన జరిగిన బడ్జెట్‌పై చర్చా కార్యక్రమంలో యనమల పై విధంగా స్పందించారు. 2019నుంచి 2024వరకు ఏపి చరి త్రలో జరగమని అప్పులు 5సంవత్సరాల్లోచేశారని, రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై లక్ష 92000 అప్పులు ఉన్నాయంటే ఇందుకు కారణం వైకాపా ప్రభుత్వం అని చెప్పారు. రాష్ట్రంలో ఆక్వా వ్యవసాయం పారి శ్రామికరంగం పూర్తిగా మెరుగుపరచలేక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు అధికారం చేపట్టి అప్పులన్నీ తీర్చుకుంటూ రా ష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్ళేందుకు చర్యలు చేపడుతుంటే ప్రతిపక్ష సభ్యులు విమర్శించడం సరికాదన్నారు. రైతు సంక్షేమం ఉద్యోగ కల్పన పారిశ్రామిక రంగాభివృద్ధి ద్వారా రాష్ట్రం రానున్న నాలుగేళ్ళలో అన్ని విధాలుగా దేశంలోనే మొదటిస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అంశాలకుసంబంధించి మా సభ్యులు వరుద కళ్యాణి అడిగిన ప్రశ్నలు సమాధానం చెప్పలేక చర్చను పక్కదారి పట్టించడం సరికాదని బొత్స తెలిపారు. బడ్జెట్లో కేటాయింపులు చేశామని మూడు పథకాలు ఇప్పటికే అమలుచేసినప్పటికీ నిధులు కేటాయింపు పై వైకాపా సభ్యురాలు వరుద కళ్యాణి నిధుల కేటాయించలేదని సభలో చెప్పటం శాసనమండలి నియమాలు తెలుసుకోవాలని సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. అధికార పక్ష మహిళా మంత్రులు వంగలపూడి అనిత గుమ్మడి సంధ్యారాణి సవిత కల్పించుకోవడంతో చైర్మన్ కల్పించుకొని సభ్యులను శాంతింప చేశారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సభా సాంప్రదాయాల గురించి మాట్లాడే మండల ప్రతిపక్షనేత గతంలో మా సభ్యులను అవమానించినప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అదికారం ఉన్నప్పుడు ఇష్టానుసారం వ్యవహరించి ఓటమి చెందిన తర్వాత కనీసం గెలిచిన ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీలోకి రాకుండా చేస్తున్న వైసీపి అధినేత జగన్మోహనరెడ్డి తీరుపై ప్రస్తావించడంతో సభలో నెలకొంది. దీంతో సభ్యలను అదుపు చేసే క్రమంలో శాసనమండలిని వాయిదావేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించి తిరిగి శుక్రవారం శాసనమండలి ప్రారంభమవుతుందని వెళ్ళిపోయారు.



షార్‌లో వరల్డ్ క్వాలిటీ డే ప్రారంభించిన డైరెక్టర్ రాజరాజన్

## అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో ప్రపంచ నాణ్యతా దినోత్సవం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురువారం ప్రపంచ నాణ్యతా దినోత్సవం నిర్వహించారు. అన్ని విభాగాలలో నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను ఉద్దేశించి ఈ వరల్డ్ క్వాలిటీ డేను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎఫ్‌ఎఫ్‌సి డిప్యూటీ డైరెక్టర్ గీతాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని భారత గగన్‌యాన్ కార్యక్రమంలో క్వాలిటీ స్టాండర్డ్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ షార్‌లో క్వాలిటీ ప్రమాణాలు ఎప్పుడూ మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్వాలిటీ ప్రమాణాలు పాటించిన పలువురికి బహుమతులు అందజేశారు.

# రైల్వే కార్మిక సమస్యలపై మజ్దూర్ యూనియన్ నిరంతర పోరాటం

## - మజ్దూర్ యూనియన్‌ను గెలిపించండి
## - జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు



రైల్వేలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే,నవంబరు 14,ప్రభాతవార్త** రైల్వే కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య,దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు కోరారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు నిమిత్తం ప్రస్తుతం జరుగుతున్న రహస్య బ్యాలెట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి విజయకుమార్,కోశాధికారి శ్రీనివాస శర్మ,సహాయ కార్యదర్శులు అశ్వినీ,నారాయణ,రైల్వే రిటైర్డ్ కార్మికుల సంక్షేమ సంఘం డివిజనల్ కార్యదర్శి యస్ మస్తాన్‌వలి,యూనియన్ శ్రేణులతో కలిసి స్థానిక రైల్వే డీజిల్ షెడ్,డివిజనల్ ఆసుపత్రి,డిఆర్‌ఎం కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో స్థానిక బ్రాంచ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికై ఎఐఆర్‌ఎఫ్,మజ్దూర్ యూనియన్‌లు నిరంతరం అలుపెరుగని పోరాటాలను చేస్తూ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరే విధంగా చేసిన ఉద్యమాలు రైల్వే కార్మికోద్యమ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. 1960లో కరువు భత్యం కోసం,1968లో కనీస వేతనాల కోసం,1974లో బోనస్ సాధన కోసం చేసిన ఉద్యమాల ఫలితంగానే నేడు రైల్వే కార్మికులు వీటిని పొందుతున్నారన్నారు. రైల్వే కార్మికులకు తమ ప్రయోజనాలనే కాకుండ రైల్వే ప్రయోజనాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని కావున ఒకే ఒక యూనియన్‌ను గుర్తింపు కలిగించేందుకు ఈ ఎన్నికలు మరోసారి అవకాశం కల్పిస్తున్నాయన్నారు. రైల్వే కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు తాము నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచిల నాయకులు రమణ,సుధాకర్,యల్లప్ప,శివ,రమేష్,పఠాన్,జాఫర్ ఖాన్,జీఎం భాషా,ఎస్‌ఎం భాషా, రమేష్,జీవన్ బాబు,మేఘశ్యాం పాల్గొన్నారు.

# భయం అనేది ఆర్ఆర్ఆర్ బయోడేటాలో లేదు

## - యువ శాసనసభ్యులకు రఘురామకృష్ణరాజు ఆదర్శం
## - డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామ్‌కు అభినందనలు తెలిపిన మంత్రి లోకేష్



**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్ఆర్ఆర్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు త్రిపుల్ ఆర్ సినిమా గురించి, మీ గురించి చెప్పారు. నాకు ఆర్ఆర్ఆర్ అంటే రియల్,రెస్పాన్సిబుల్, రెబలియన్, రియల్ అని ఎందుకు అన్నానంటే మీ మనసులో ఏముంటే అది చెబుతారు బోళా శంకరుడు. తప్పుని తప్పని చెబుతారు. కరెక్ట్ అయితే కరెక్ట్ అని చెబుతారు. గత ప్రభుత్వం చేసేతప్పుల్ని ముందే గ్రహించారు. కేంద్రంలో గత ప్రభుత్వంపై పోరాడి,ఏపి ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిందని,ఇక అప్పులు ఇస్తే రాష్ట్రం ఇబ్బందులు పడుతుందని ఆనాడు పోరాడిన వ్యక్తి మీరు. ఉండి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నేను చూస్తున్నా సొంతి నిధులు,సిఎస్‌ఆర్ నిధులు తీసుకొచ్చి పార్కులు అభివృద్ధి చేయడం,ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులు చేయడం గర్వకారణం,యువ శాసనసభ్యులకు ఆదర్శంగా ఉన్నారు. రెబలియస్ నేచర్,నిర్మోహమాటంగా గత ప్రభుత్వం చేసిన తప్పులు గురించి ఆనాడు చెప్పారు. అర్ధరాత్రి అమరావతి తీసుకొచ్చి మీపై కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. టివిలో స్క్రోలింగ్ వస్తే నేనైతే నమ్మలేదు. ఒక ఎంపిని కస్టోడియల్ టార్చర్ చేస్తారా,చరిత్రలో ఎప్పుడూ ఇది జరగదు,సొంత పార్టీ ఎంపిని ఈ విధంగా టార్చర్ చేస్తారా అని ఆశ్చర్యపోయా, చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు నాకు అండగా నిలబడ్డారు. ఐటీ శాఖ మంత్రిగా పక్క రాష్ట్రాల్లో శాసనసభలను చూశా. అక్కడ పెద్దఎత్తున డిజిటలైజేషన్ చేశారు. మన సభలో కాగితాలు ఇంకా కనిపిస్తున్నాయి. అయ్యన్న పాత్రుడు, మీ ఆధ్వర్యంలో మొత్తం డిజిటలైజేషన్ చేయాలని కోరుతున్నాఅన్నారు. డిబేట్,బిల్లు ప్రవేశపెడితే చర్చ,సవరణలు, ఓటింగ్ జరగాలని బలంగా నమ్మే వ్యక్తిని,దానికి మీ డైరెక్షన్ ఉంటుందని కోరుకుంటున్నాను. మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు అంటే మీ నోరు కట్టేశారనే బాధ ఉంది,అధ్యక్ష అని మిమ్మల్ని పిలిచే అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడుకి, పవనన్నకి, బిజెపి నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి 2019లో 1,942 కోట్లతో పాలన అనుమతులు

## ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ నవంబర్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడరోజున బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ చర్చలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి 2019 జనవరి 29న 1942 కోట్లతో పాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. వేదవతి లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం 4819 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తే వైసిపి కేవలం 9 ఎకరాలు మాత్రమే సేకరించిందని 2019-24 వైసీపీ పాలనలో వేదవతి ప్రాజెక్ట్ కు ఒక్కరూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పనులు నిలిపివేసింది. మేఘా సంస్థ అని ఆయన వివరించారు. భూసేకరణకు 384 కోట్లు , సివిల్ వర్క్స్ కు 1456 కోట్లు ఖర్చవుతుందని గుర్తించామని గుండ్రేవలు సమీపంలో కోట్ల విజయభాస్కర రెడ్డి సుంకేశుల బ్యారేజ్ నిర్మాణానికి 2890 కోట్లతో 2019 ఫిబ్రవరి



లోనే డీపీఆర్ సిద్ధం అయిందని ఆయన వెల్లడించారు. అంతర్రాష్ట్ర ప్రాజెక్ట్ కావడంతో డీపీఆర్ ను తెలంగాణకు వేదవతి గుండ్రేవుల పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి రామానాయుడు. నిన్న జూన్ 2028 నాటికి చింతలపూడి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును పూర్తిచేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ అడిగిన ప్రశ్నకుమంత్రి సమాధానమిచ్చారు. 2014-19 మధ్య నిర్ణయించిన వ్యయంతో 40 శాతం నిధులతో 39 శాతం పనులు జరిగాయని తెలిపారు. అయితే వైసీపీ పాలనలో కేవలం 7 శాతం నిదులతో 5 శాతం మాత్రమే పనులు సాగాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు వేగంగా పూర్తిచేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. మరో సభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల సమాధానమిస్తూ తాడేపల్లిగూడెం ప్రాంతంలోని ఎర్రకాలువకు పెద్ద నష్టం కలిగిందని దీని ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు అని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లయిం పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ 2024-25 సంవత్సరానికి గాను న్యాయవాదులకు గ్రూపు మెడిక్లెయిం, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి గురువారం పేర్కొన్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదిరిందని, న్యాయ వాదులు, వారిపై ఆధారపడిన వారికి 1+3 (స్వీయ,జీవిత భాగస్వామి,ఇద్దరు ఆధారపడిన పిల్లలు)రూ. 2లక్షలు,వ్యక్తిగత ప్రమాద పాలసీ క్రింద న్యాయవాదులకు మాత్రమే రూ.10 లక్షల వరకు భీమా మొత్తానికి గ్రూపు మెడి క్లెయిం పాలసీని అందించడానికి ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. పాలసీలకు చెల్లించాల్సిన ప్రీమియం న్యాయవాదులు,బార్ కౌన్సిల్ ద్వారా చెల్లించబడతాయని ఆయన స్పష్టం చేశారు. చెల్లించాల్సిన ప్రీమియం వివరాలను బార్ కౌన్సిల్ సర్క్యులర్ ద్వారా ఆయా బార్ అసోసియేషన్‌లు తెలియచేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ నెల 15 నుండి వచ్చే నెల 13 వరకు గ్రూప్ మెడిక్లయిమ్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ కోసం చెల్లింపు చేయాలని ఆయన కోరారు. ఈ పాలసీ వచ్చే నెల 16 నుండి ఉనికిలోకి వస్తుందని వచ్చే సంవత్సరం డిసెంబరు 15 వరకు అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వివరాల కోసం డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌జి వెబ్‌సైట్‌ను చూడవచ్చని ఆయన పేర్కొన్నారు.

# వైకాంగ్రెస్ కంటే కాంగ్రెస్ ముందుంది

## - పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,నవంబరు 14,ప్రభోతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విటర్ వేదికగా మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా జగన్ తీరు ఉందంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఏపీ బడ్జెట్ పై జగన్ ప్రెస్ మీట్ ను ఉద్దేశిస్తూ షర్మిల మాట్లాడారు. బడ్జెట్ బాగోలేదని, రాష్ట్ర ప్రజలకు ఉపయోగం కాని బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులం వైకాంగ్రెస్ కంటే ముందుగానే ప్రెస్ మీట్ పెట్టి చెప్పాం. మేము చెప్పిందే జగన్ మళ్లీ చెప్పారు. మీకు మాకు పెద్ద తేడా లేదు.

వైకాంగ్రెస్‌పార్టీకి 38శాతం ఓట్లు వచ్చినా అసెంబ్లీకి వెళ్లన ప్పుడు.. మీకుమాకు తేడా లేదని షర్మిల అన్నారు. 38శాతం ఓటు షేర్ పెట్టుకొని అసెంబ్లీకిపోని వైకాంగ్రెస్ పార్టీ నిజానికి ఒక"ఇన్ సిగ్నిఫికెంట్"పార్టీగా మార్చింది జగన్ మోహన్ రెడ్డి అని, అసెంబ్లీలో అడుగు పెట్టలేని, ప్రజా సమస్యలకోసం సభల్లో పట్టుబట్టలేని, పాలక పక్షాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించలేని అసమర్థ వైసీపీ ఇవ్వాళ రాష్ట్రంలో అసలైన "ఇన్ సిగ్నిఫికెంట్ పార్టీ" అని షర్మిల విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసింది ఇంట్లో కూర్చోడానికి కాదు.

# తూర్పు గోదావరి జిల్లాలో వైఎస్సార్సీకి భారీ షాక్

## - టిడిపిలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్సీ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ
## - పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో భాగస్వామ్యమయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు టిడిపిలో చేరుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ పారి శ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష్ణ,మంత్రి నారా లోకేష సమక్షంలో టిడిపిలో చేరారు. రెండు రోజుల క్రితం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేశారు. రాజీవ్ కృష్ణతో పాటు చాగల్లు జెడ్పిటీసీ విజయదుర్గా శ్రీనివాస్,నిడదవోలు జెడ్పిటీసీ కొయ్యా సుబ్బారావు,కొవ్వూరు జెడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి,ధర్మవరం ఎంపిటీసీ జొన్నకూటి కోమలి,తాళ్ళపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, తాళ్ళపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు,దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ,ధర్మవరం సొసైటీ మాజీ అధ్యక్షులు ముళ్ళపడి కాశీ విశ్వనాథ్,దాపర్తి శివప్రసాద్,మర్ని తారక రాము,వల్లూరి సత్యవరప్రసాద్,నీలం వీరభద్రరావు,ఉప్పులూరి రాజేంద్రకుమార్,ఇమ్మని వీరశంకరం,బండి అశోక్,నల్లా రామకిషోర్,పామెర్ల నగేష్ కుమార్,నామా నరేంద్ర,వేణుకుమార్ దొప్పలపూడి, ఎన్.దిలీప్ కుమార్, బొల్లిన సతీష్,గారపాటి అభిరామ్, 50మంది వరకు వైసీపీ నేతలు టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికి పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ...బూతులకు, అసభ్యకర పోస్టులకు వైసీపీ ఒక మోడల్,ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీ 11స్థానాలకు పడిపోయిందన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్నాం. నేనే రాజు,నేనే మంత్రి అనుకోకూడదన్నారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ,నేతలు స్థానికంగా అందర్ని సమన్వయం చేసుకొని పనిచేయాలి. అందరం కలసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేద్దామని పిలుపు నిచ్చారు. రాజీవ్ కృష్ణ భవిష్యత్ నేను



చూసుకుంటా. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని,ప్రజల మెప్పు పొందాలన్నారు. రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ... అందరి సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం,పార్టీకి అస్తిగా మారతాం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్,తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ,పశ్చిమగోదావరి జెడ్పి మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు,కొత్తపల్లి లాల్,అల్లూరి విక్రమాదిత్య తదితరులు

# సివిల్ సర్వీస్ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత కోచింగ్

## బిసి సంక్షేమ శాఖ సంచాలకులు: మల్లిఖార్జున

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** యుపిపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్,మెయిన్స్ పరీక్షల కొరకు అర్హత గల బిసి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ. మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులకు ప్రత్యేకమైన ఏపి స్టడీ సర్కిల్ బిసి భవన్ గొల్లపూడి విజయవాడ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపికైన 100 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడు తుందన్నారు. అభ్యర్థులను రిజర్వేషన్ ప్రకారం బిసి 66 , ఎస్సి 20 , ఎస్టీ 14 ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ ప్రాంగణంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ కమ్యూనిటీ లకు చెందిన సమర్థవంతమైన అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు.

# శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ శాఖ ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి అర్బన్‌లో 39వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో కేటగిరి 1 అంటే దొమెస్టిక్, కేటగిరి 2 అంటే కమర్షియల్, కేటగిరి 3లో రైసు మిల్లులు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పుణ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తి అర్బన్‌లో అమలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ గత ప్రభుత్వ హాయాంలో రూ.14కోట్లువెచ్చించి నాలుగుమాడావీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసారు. భవిషత్తులో విద్యుత్ పోల్స్ కనబడకూడదనే యోచనతో అప్పటి ఎంఎల్‌ఏ విద్యుత్‌శాఖాధికారులపై వత్తిడి తెచ్చి నిధులు సాదించారు.

మరో రెండు కోట్లతో నాలుగుమాడావీదుల్లో ధార్మికత ఉట్టిపడేటట్లు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మొత్తం 39వేల విద్యుత్ మీటర్ల కనెక్షన్లు ఉన్నాయి. అయితే మున్సిపల్ లెక్కల ప్రకారం సుమారు 21 వేల అసెస్ మెంట్లు ఉండగా విద్యుత్ శాఖ 39వేల విద్యుత్ మీటర్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నారు. అంటే ఒక్కొక్క ఇంటికి రెండు మూడు మీటర్లు ఏర్పాటు చేసి ఉన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పటి వరకు 1329 మీటర్లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు. కాగా శ్రీకాళహస్తి రూరల్,కెవిబిపురం,ఏర్పేడు మండలాల్లో 4వేల మీటర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2700 స్మార్ట్ మీటర్లు బిగించినట్లు అధికారులు చెబుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లను బిగించిన అధికారులు ఇక క్యాటగిరి 1,2లు ఇళ్ళు దుకాణాలకు బిగించటానికి సన్నాహాలు చేస్తున్నారు.


**యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
(CIN : U 12000 JH 1967 GOI 000806)
PO: జదుగుడ మైన్స్, జిల్లా: ఈస్ట్ సింఘ్‌భుమ్, జార్ఖండ్-832 102

**ప్రకటన నం.09/2024**

అణుశక్తి విభాగం యొక్క పాలనా స్వాధీనంలోని పబ్లిక్ సెక్టార్ సంస్థ అయిన UCIL, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తుమ్మలపల్లి గనులకు **33 (ముప్పై మూడు) మైనింగ్ మేట్,** 03 (మూడు) సంవత్సరాల కాలానికి పూర్తి కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకానికి ఉద్దేశిస్తోంది. మరియు 02 (రెండు) సంవత్సరాల పొడిగింపు ఏర్పాటు కంపెనీ యొక్క అవసరం మరియు అభ్యర్థుల విధి నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. అవసరమైన అర్హతా ప్రమాణం ఈ క్రింద పేర్కొనబడిన విధంగా:- **అర్హత & అనుభవం:** ఇంటర్మీడియట్‌తో చెల్లుబాటు కలిగిన పరిమితిలేని మైనింగ్ మేట్, అధీకృత ధృవీకరణ పత్రం లేదా అధీకృత పరిమితులు లేని ఫోర్‌మెన్ ధృవీకరణ పత్రం లేదా అధీకృత సెకండ్ క్లాస్ మేనేజర్ ధృవీకరణ పత్రం లేదా పరిమితులు లేని అధీకృత ఫస్ట్ క్లాస్ మేనేజర్ యొక్క ధృవీకరణ పత్రం, DGMSచే జారీ చేయబడిన మెటాల్లి ఫెరస్ గనులకు సంబంధించి అభ్యర్థికి మెటాల్లి ఫెరస్ గనుల భూగర్భంలో 03 (మూడు) సంవత్సరాల అండర్ గ్రౌండ్ అనుభవం తప్పక కలిగి ఉండాలి. అభ్యర్థులు తెలుగు భాష చదవడం, రాయడం మరియు మాట్లాడే సామర్థ్యం కలిగి ఉండాలి. **నెలవారీ స్థిరమైన జీత భత్యాలు:** రూ.40,866/-, **ఉద్యోగాల సంఖ్య మరియు కేటగిరీ:** 33 (UR-15, EWS-03, OBC(NCL)-08, SC-05, ST-02), **30.11.2024 నాటికి వయోపరిమితి:** UR / EWS - 50 సంవత్సరాలు, OBC (NCL) - 53 సంవత్సరాలు, SC / ST - 55 సంవత్సరాలు, **ఎంపిక పద్ధతి:** రాత పరీక్ష/ట్రేడ్ పరీక్ష/నైపుణ్య పరీక్ష.

పై ప్రకటన యొక్క వివరాలు మా వెబ్‌సైట్ **www.uraniumcorp.in** పై అందుబాటులో ఉన్నాయి.

CBC 48134/12/0039/2425


# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 14,ప్రభాతవార్త** :కేరళలోని శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి పుణ్యక్షేత్ర సందర్శనార్థం వెళ్లే భక్తాదుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కొట్టయాం వెళ్లే నెంబర్ 07137ప్రత్యేక రైలు ఈ నెల 15,22,29వ తేదీల్లో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12.05గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 6.45గంటలకు కొట్టాయాం చేరుకుంటుంది. కొట్టయాం నుంచి సికింద్రబాద్ వెళ్లే నెంబర్ 07138ప్రత్యేక రైలు ఈ నెల 16,23,30వ తేదీల్లో శనివారం రాత్రి 9.45గంటలకు కొట్టయాం నుండి బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 12.50గంటలకు సికింద్రబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈంఝమౌలాలి, చర్లపల్లి,నల్గొండ,మిర్యాలగూడ,నడికూడి,పిడుగురాళ్ల,సత్తెనపల్లి,గుంటూరు,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు,రేణిగుంట,కాట్పాడి,జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూరం,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం స్టేషన్లలో నిలుస్తాయి. నాందేడ్-కొల్లాం-సికింద్రబాద్ ప్రత్యేక రైళ్లు :- నాందేడ్ నుంచి కొల్లాంకు వెళ్లే నెంబర్ 07139ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16న శనివారం ఉదయం 8.20గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి ఆదివారం రాత్రి 10.30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. ఈ నెల 18న సోమవారం తెల్లవారుజామున 2.30గంలకు కొల్లాం నుంచి బయలుదేరే నెంబర్ 07140ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు సికింద్రబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు ముద్ఖేడ్,ధర్మబాద్,బాసర,నిజామబాద్,కామారెడ్డి,అక్కన్నపేట,మేడ్చల్,బొల్లారం,మల్కాజిగిరి,సికింద్రబాద్,బేగంపేట,లింగంపల్లి,వికారాబాద్,తాండూరు,సేరం,యాద్గీర్,క్రిష్ణా,రాయచూరు,మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు,గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,రేణిగుంట,కాట్పాడి,జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,పోదనూరు,పాల్ఘట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల,చెంగనూరు,కన్యాకుళం స్టేషన్లలో నిలుస్తాయి.

కాచిగూడ-కొట్టయాం ప్రత్యేక రైళ్లు :- కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నెంబర్ 07131ప్రత్యేక రైలు ఈ నెల 17,24వ తేదీల్లో ఆదివారం మధ్యాహ్నం 12.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6.30గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07132ప్రత్యేక రైలు ఈ నెల 18,25వ తేదీల్లో సోమవారం రాత్రి 8.50గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 1గంటకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో మల్కాజిగిరి,చర్లపల్లి,నల్గొండ, మిర్యాలగూడ,నడికూడి,పిడుగురాళ్ల,సత్తెనపల్లి,గుంటూరు, తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు, గూడూరు,రేణిగుంట,కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూర్, పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్ స్టేషన్లలో నిలుస్తాయి.

లోభగుణం, మోహత్వం కారణంగా అవగాహనా శక్తి మరుగునపడుతుంది. తెలివితేటలు తప్పుదారి పడతాయి. జ్ఞాపకశక్తి గందరగోళంగా మారుతుంది.

-డిఒ సెన్నెల్

# కులగణనతోనే సమానత్వ సాధన?

**భారత రాజ్యాంగ నిబంధనల సాక్షిగా ఈ దేశ ప్రజలందరిమధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన కోసం కులగణన తోడ్పడుతుందని చెప్పక తప్పదు. రాబోయే కాలంలో భారత దేశంలో జరగబోయే జనాభా గణనలో భాగంగా కులగణన జరిగినప్పుడే అన్ని కులాలకు చెందిన ప్రజలకు రాజ్యాంగ బద్ధమైన ప్రయోజనాలు సమానంగా అందుబాటులోకి వస్తాయనేది పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. దేశంలో కులగణనకు తెలంగాణ రాష్ట్రమే రోల్‌మోడల్‌గా నిలుస్తుందో లేదా గత ప్రభుత్వం లాగా సర్వేద్వారా సేకరించిన సమాచారాన్ని చీకటిలోకి తోసి కేవలం ప్రజలదృష్టిని మరలించాలనే తన రహస్య ఎజెండాను పూర్తిచేసుకోవడంలో భాగంగానే ఈ సర్వే చేయించిందనే అపకీర్తిని మూటగట్టుకుంటుందో కాలమేతేల్చి చెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

దెబ్బై ఎనిమిదేళ్ల స్వతంత్ర భారతంలో,దేశ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా మారిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రజాస్వామ్య వ్యవస్థ పాలనలో పాలుపంచుకుంటున్న మెజారిటీ రాజకీయపార్టీల పుట్టుకకూ, పటిష్టతకూ, పురోగతికీ మూలం కులమే కావడం ఓ చారిత్రక సత్యంగా అంగీకరించక తప్పదు. అధికశాతం రాజకీయ పార్టీలు కులాల కార్డుతోనే పార్టీలను నిర్మిస్తుండడమే కాదు, నిర్దిష్ట కులాలకే సదరు రాజకీయ పార్టీలను నడిపించే అధినాయకత్వాన్ని అప్పగిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో నిర్దిష్ట కులాల మూలాల నుండి ఊపిరిపోసుకుంటున్న రాజకీయ పార్టీలు స్థానికసంస్థల నుండి దేశంలో రాష్ట్రాల అసెంబ్లీలకు, దేశ పార్లమెంట్‌కూ జరిగే ఎన్నికల్లో పోటీకి నిలబెట్టే అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఆయాపార్టీల బి.ఫామ్‌లను జారీచేసే సందర్భాల్లో కులాలే అతి ముఖ్యమైన ప్రాతిపదికలుగా భావిస్తూ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అత్యంత కీలకమైన దశయైన ప్రచార కార్యక్రమాల్లో ఏ కులానికి ఆ కులాన్ని విడదీసి కులాలవారిగా ఆత్మీయ సమ్మేళనాలు, మందు, మద్యం, నగదు, చీరలు, క్రీడా పరికరాలు, ఇతర విలువైన వస్తువుల ఉచిత పంపిణీలు కులాల ప్రాతిపదికనే జరుగుతున్న వైనం గమనార్హం. ఏ కులపు ఓటర్లు ఎంత మంది, వారిని తమవైపు తిప్పుకుని ఓట్లను తమ పార్టీకే వేయించుకోవడమెలా? అందుకవసరమైన వ్యూహాలు, ఎత్తుగడలకు సంబంధించిన నిర్ణయీకరణలో కులాలదే ముఖ్య భూమికగా పనిచేస్తుంది. తదనంతరం వివిధ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు, ఓటములను అధికస్థాయిలో ప్రభావితం చేసేది నిస్సందేహంగా కులాలేనని చెప్పక తప్పదు. మంత్రి వర్గ కూర్పులోనూ కులాలదే ప్రాధాన్యత! ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత మెజారిటీ సాధించిన రాజకీయ పార్టీలకు రాజ్యాంగ బద్ధంగా మంత్రివర్గ ఏర్పాటుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వార పాలనను నెరిపే నేపథ్యంలో మంత్రివర్గ కూర్పులోనూ కులాలదే ప్రాధాన్యతగా కొనసాగుతున్న వైనం లోకవిదితమే. దేశ అధ్యక్ష పదవి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి అర్హులైన అభ్యర్థులను ఎంపికచేసేటప్పుడు కూడా కులాలే ప్రాధాన్యతగా మారిపోతున్నాయి. అంతటితో ఆగకుండా హోంశాఖ, రెవెన్యూశాఖ,ఆర్థిక శాఖ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లాంటి అతి ముఖ్యమైన మంత్రిత్వ శాఖల కేటాయింపుల్లోనూ కులం ముద్ర విస్పష్టంగా కనపడుతూనే వుంటుంది. వీటికితోడు ఆయా కులాలకు సంబంధించిన ఓటు బ్యాంకులను బట్టి కులాల పేరున అభివృద్ధి కార్పొరేషన్లను ఏర్పాటుచేస్తూ వాటి ద్వారా ఆయా కులాలకు చెందిన వ్యక్తుల, కుటుంబాల అభివృద్ధికి అవసరమైన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందిస్తూ కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుండడంతో పాటు, వాటికి అదనంగా వందల కోట్ల రూపాయల నిధులను కేటాయించడంతోపాటు రాష్ట్ర రాజధాని నగరంలో ఆయా కులాలకు కోట్ల రూపాయల విలువ చేసే ఆత్మ గౌరవ భవనాల నిర్మాణానికి పూనుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. అంతటితో ఆగకుండా కులాల ప్రాతిపదికన పాఠశాలలనూ, కళాశాలలనూ చివరికి విశ్వవిద్యాలయాలను సైతం స్థాపిస్తుండడం గమనార్హం. చివరిగా ఎన్నికల్లో గెలవని నేతలకు రాజకీయ పునరావాసాన్ని కల్పించే క్రమంలో రాజ్యాంగ బద్ధమైన నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆయా పార్టీలశాశ్వత ఓటు బ్యాంక్‌గా భావించే కులాలకు అధికశాతం ప్రాధాన్యతను ఇస్తున్న వైనం నిప్పులాంటి నిజమే గదా ! భిన్నత్వంలో ఏకత్వానికి నిలువెత్తు ఉదాహరణగా కొనసాగుతున్న మన దేశంలో విద్యా, వైద్య,ఆరోగ్య,నైపుణ్యాల, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరంగా వివిధ కులాల వర్తమాన పరిస్థితులను తెలుసుకొని వారి అభివృద్ధి, వెనుకబడిన వారే ప్రాతిపదికగా వారి అభివృద్ధికవసరమైన సకల సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా వెనుకబడిన కులాల వారికి సమకూర్చడానికే ఈ సర్వే చేస్తున్నామని ప్రభుత్వం స్పష్టీకరిస్తున్న నేపథ్యంలో మిగతా కులాలకు చెందినవారుసదరు ప్రభుత్వ చర్యలను నిరసించడం లేదు. ఏ రాష్ట్రంలో గాని, దేశంలో గాని కులవైషమ్యాల పేరు శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం గానీ, దేశ సమైక్యతకు భంగం కలిగించే చర్యలకు గానీ పూనుకోవడం లేదు. కులమతాల కతీతంగా ఈ దేశ ప్రజలందరూ సమాన సామాజిక, ఆర్థిక హోదాతో జీవించగలిగే సామాజిక వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత నిస్సందేహంగా, రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాల దేననే సత్యాన్ని డెబ్బైఐదు సంవత్సరాల తర్వాతనైనా దేశంలో రాజకీయ పార్టీలు గుర్తించడం ఆహ్వానించదగిన పరిణామమేనని బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఎందుకంటే రాజకీయ పార్టీలు కులాలే తమ బలాలుగా, బలహీనతలుగా భారతీయ సమాజాన్ని శాసిస్తూనే వున్నాయనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. అంతేకాకుండా అవసరమైన ప్రతిసారీ అన్ని రాజకీయ పార్టీలు సదరు కులం కార్డుతో రాజకీయ వైకుంఠపాళి ఆడుతూ అధికార పరమపద సోపానాన్ని అధిష్టిస్తున్నవైనం బహిరంగ రహస్యమే. నేడు మన దేశంలో కులం లెక్కించకూడని బ్రహ్మ పదార్థమేమీకాదు. నిజానికి కుల భావన ప్రస్తావన లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా అధికార పీఠంపై చేరుకోవడమనే మాట అటుంచి దాని అస్థిత్వాన్ని సైతం కాపాడుకునే అవకాశమే లేదని చెప్పక తప్పదు. కులాలకు, దేవుళ్లకు కాశితాడు గడుతూ కుల సంఘాలకూ,కుల దైవాలకూ భవనాలనునిర్మిస్తూ, కులాల పేరుతో మోర్చాలకు ఊపిరు లూదుతూ,అంతటితో ఆగకుండా ఆయా కులాలకు సంబంధించిన మహిళలతో ప్రత్యేక మోర్చాలకు ప్రాణంపోస్తూ రాజకీయపావులను కదుపుతున్న కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న జాతీయ పార్టీ ఈ దేశంలో ఏ కులానికి సంబంధించిన వారెంతమంది వున్నారో అధికారికంగా లెక్క తేల్చితే భారతీయసమాజం విచ్ఛిన్నతకు లోనయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తుండడం ఆ పార్టీ ద్వంద్వ ధోరణికి తార్కాణమేనని బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం. ఒక వేళ అదే నిజమైతే కులగణనను విజయవంతంగా చేపట్టిన బీహార్ రాష్ట్రం లో అలాంటి విపరిణామాలేవీ ఏర్పడలేదు. బీహార్ కంటే ముందుపదిసంవత్సరాల క్రితమే పురుడు పోసుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబాలతో పాటు కులగణన జరిగినా రాష్ట్రంలో శాంతిభద్రతలకే భంగం జరగలేదు గదా. బహుళ కులాల సమాహారమైన భారత దేశంలో యస్.సి,యస్.టి కులాలకు సంబంధించిన జనాభా గణన రాజ్యాంగ బద్ధంగా జరపడం ద్వార చట్టసభల్లోవారికి రిజర్వేషన్లను అమలు పరుస్తుండడం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో దేశ జనాభాలో అరవై శాతానికి మించిన సంఖ్యతో తన అస్థిత్వాన్ని సుస్థిరం చేసుకున్న వెనుకబడిన తరగతులకు చెందిన కులాల జనాభా గణన ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఎందుకంటే వారి రిజర్వేషన్లు ఇరవై ఏడుశాతం దగ్గరే నిలిపి వేయబడుతున్నాయి. రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన వారికి అవకాశాలులభ్యంకావడంలేదు. దేశ జనాభాలో సగానికిపైగా వున్న కులాలకు చెందిన వ్యక్తులను తోసిరాజంటూ కేవలం రెండూ,మూడూ శాతంగావున్న కులాలకు చెందిన వ్యక్తులే పాలకులుగా మారి రాజ్యాధికారాన్ని చెలాయిస్తున్నవేళ రాజకీయాల్లో సామాజిక సమానతను సాధించడమనే రాజ్యాంగధర్మం ప్రకారం వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలా వున్నాయో తెలుసుకోవడం ద్వారా వెనుకబడిన కులాలు,తరగతుల ప్రజల అభ్యున్నతికి అవసరమైన పథకాలు,ప్రణాళికలను రచించి వాటిని అమలు పరచవచ్చు. తద్వార వివిధ కులాల ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధనకు ఊపిరులూదవచ్చుననేది తన లక్ష్యంగా తెలంగాణా ప్రభుత్వం భావిస్తోంది. భారత రాజ్యాంగ నిబంధనల సాక్షిగా ఈ దేశ ప్రజలందరిమధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన కోసం కులగణన తోడ్పడుతుందని చెప్పక తప్పదు.రాబోయే కాలంలో భారత దేశంలో జరగబోయే జనాభా గణనలో భాగంగా కులగణన జరిగినప్పుడే అన్ని కులాల కు చెందిన ప్రజలకు రాజ్యాంగ బద్ధమైన ప్రయోజనాలు సమానం గా అందుబాటులో కి వస్తాయనేది పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. దేశంలో కులగణనకు తెలంగాణ రాష్ట్రమే రోల్ మోడల్‌గా నిలుస్తుందో లేదా గత ప్రభుత్వం లాగా సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని చీకటిలోకి తోసి కేవలం ప్రజల దృష్టిని మరలించాలనే తన రహస్య ఎజెండాను పూర్తి చేసుకోవడంలో భాగంగానే ఈ సర్వే చేయించిందనే అపకీర్తిని మూటగట్టుకుంటుందో కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●



## ప్రాణాలు తీస్తున్న కాలుష్యం?

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ప్రజారోగ్యానికి సవాల్‌గా మారుతున్నది. ప్రధానంగా నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. వాయుకాలుష్యంతోపాటు నీటికాలుష్యం ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలసవచ్చేవారి సంఖ్య ఎక్కువ కావడంతో మరింతగా జటిలమవుతున్నది.మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క ఎక్కడికక్కడ ప్రణాళికా పద్ధతి లేకుండా కొత్తకొత్త కాలనీలు పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోతున్నది. ముఖ్యంగా వాయుకాలుష్యం చలికాలంలో కొన్నినగరాల్లో తారాస్థాయికి చేరుకుంటున్నది. మొన్న దీపావళి పండుగ తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలు మోగించడం ఆరంభించింది. గురువారం ఢిల్లీ నగరంలో కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరినట్టుతాజాగా హెచ్చరికలు వెలువడ్డాయి. ఇప్పుడేకాదు ప్రతియేడాది చలికాలం రాగానే ఢిల్లీతోపాటు అనేకనగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ఘనపు మీటరు గాలిల్లో ఐదు మైక్రోగ్రాములకు మించి సూక్ష్మధూళి కణాలు ఉండకూడదు. కానీ భారత్‌లో ఎన్నో నగరాల్లో ఎన్నో రెట్లు అధికంగా ఉన్నట్లు ప్రపంచ వాయునాణ్యత నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచంలో మూడో అత్యంత కలుషిత విషంగా భారత్ రికార్డుల్లోకి ఎక్కింది.వాస్తవంగా చూసినా ప్రపంచ వ్యాప్తంగా ఈ కాలుష్యం అదుపు తప్పుతున్నదనే చెప్పొచ్చు. కొర్రలువాస్తున్న ఈ వాయుకాలుష్యం ధాటికిసామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ఇక కలుషితమైన గాలిని పీల్చడం ద్వారా 2021లో ప్రపంచవ్యాప్తంగా ఎనభైఒక్క లక్షల మంది మృత్యువాత పడ్డారు. అందులో నాలుగోవంతు మంది భారతీయులేనని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు ఆ యేడాది ప్రపంచంలోనే అత్యధికంగా ఐదేళ్లలోపు భారతీయ చిన్నారుల్లో లక్షాఅరవై తొమ్మిది వేలమందిని వాయుకాలుష్యం ప్రాణాలు తీసింది.ముఖ్యంగా పౌష్టికాహార లోపంతో అల్లాడుతున్న చిన్నారులను వాయుకాలుష్యం బలితీసుకుంటున్నది. ఊపిరితిత్తుల్లో నుంచి రక్తంలోకి చేరుకున్న సూక్ష్మధూళికణాలు గుండెజబ్బులు, కేన్సర్, మధుమేహం లాంటి జబ్బులు కారణాలవుతున్నాయి. ఢిల్లీ ఒక్కటే కాదు కోల్‌కతా, ముంబాయి,చెన్నై,బెంగళూరు తదితర పట్టణాల్లో వాయునాణ్యత యేడాదియేడాదికి క్షీణిస్తుండడం పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా ఢిల్లీ సమీపంలోని ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఉండే వందలాది నగరాలు వాయుకాలుష్య కేంద్రాలుగా రకరకాల వ్యాధులను విస్తరింపచేస్తున్నాయి. వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఢిల్లీతోసహా మరికొన్ని నగరాల్లో దీపావళి పండుగకు కాల్చేమందులు శాశ్వతంగా నిషేధించే విషయాన్ని పరిశీలించాలని తాజాగా అత్యున్నత న్యాయ స్థానం అభిప్రాయపడింది. భారత్‌లోని కొన్నినగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంటే మరికొన్ని నగరాల్లో నీటితో కలిసిపారిశ్రామిక కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. హైదరాబాద్ నగరంలో నీటి,వాయు కాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. పారిశ్రామిక వ్యర్థాలు, పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటివనరులు ఇప్పుడుపూర్తిస్థాయి కాలుష్యకాసారాలుగా మారి దుర్వాసనలు వెదజల్లుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఇక వాహన కాలుష్యం గూర్చిచెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు.వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎన్ని చట్టాలుచేసినా,మరెన్ని సవరణలుచేసినాఎంతమంది అధికారులను నియమించినా లక్ష్యానికి చేరువకాలేకపోతున్నారు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. మొత్తంమీద వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్,దుమ్ముధూళి పెరిగిపోతున్నది.గతంలో ఒక విదేశీ విశ్వవిద్యాలయంలోని పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132దేశాలకంటే భారత్ అట్టడుగున్నట్లు వెలుగుచూసింది. వాయు కాలుష్యం మంచి కొలస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు మూలం అవుతుందన్న విషయంకూడా అనేకపరిశోధనల్లో వెల్లడయింది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావంచూపుతున్నది. ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనాఉంది. పర్యావరణాన్ని రక్షించేందుకు అమెరికా,చైనా లాంటి దేశాలు ప్రత్యేకకార్యక్రమాలు చేపట్టి నియంత్రించే మార్గంలో అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాన్ని ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి.

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

అశాంతికి మూలం మనిషిలో ముదిరిన స్వార్థం, శాంతికి మూలం ప్రేమ.



జెఫర్‌సన్

# పౌర సమాజం మారితేనే అఘాయిత్యాలకు అడ్డుకట్ట

తరిగోపుల నారాయణస్వామి

దేశవ్యాప్తంగా నేడు ప్రధాన సమస్యలలో, మహిళలపై హింస ప్రధాన సమస్యగా తయారైనది. దేశవ్యాప్తంగా పాలకులకు మహిళలపై హింస నిరోధించుట,ఒక ప్రధానమైన సమస్యగా తయారైనది. ఇదే పాలకులకు అసలు సిసలైన సవాలుగా మారినది. కొన్ని సంఘటనలలో పాలకులు కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ, మహిళలపై హింస మాత్రం తగ్గడంలేదు. ఇందులో మరీ ముఖ్యంగా చిన్నారులపై లైంగికదాడులు జరుగుతుండడం, రాతియుగపు నాటి చీకటిలో ఉన్నామా, అనే ఆవేదన కలుగుతుంది. మహిళలపై హింస తగ్గాలంటే, కేవలం ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు రూపొందించి వాటి అనుగుణంగా కఠినమైన చర్యలు తీసుకున్నంత మాత్రాన తగ్గవు, సమాజంలో పెను మార్పులు వస్తే తప్ప, ఇలాంటి రుగ్మతల నుంచి సమాజం పరిరక్షింపబడదు.ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల వివక్ష లేకుండా, ఆడ మగ అనే భేదాభిప్రాయం లేకుండా, సమ భావంతో పెంచాలి, స్త్రీ పురుష సమానత్వం పాటించుట గృహం నుంచే అలవాడాలి. గృహం తరువాత, విద్యా కేంద్రాలలో సమానత్వం,సోదర భావం, స్త్రీ పురుషులను పరస్పరం గౌరవించుకునే విధానాన్ని పాఠశాల బోధన విధానంలో ప్రముఖంగా ఉండాలి. పాఠశాలలో జెండర్ భావనలో తేడాలు లేకుండా, పాఠశాల నిర్వాహకులు శ్రద్ధ వహించాలి. రాజకీయరంగంలో ఉన్నవారు, మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలి, అప్పుడు పౌర సమాజం మహిళలను గౌరవించుకునే విధానము పెరుగుతుంది. క్రీడలు, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలి. పురుష స్త్రీ భేదాన్ని ఏ కోణంలో కూడా ఏ రంగంలో కూడా లేకపోయినట్లయితే, స్త్రీలను చూసే విధానములో పౌర సమాజంలో మార్పు వస్తుంది. స్త్రీల రక్షణ కొరకు చిన్నప్పటి నుంచి కరాటే,



విలువిద్యలు తదితర స్వయం రక్షణ కొరకు అనేక రక్షణాత్మక చర్యలను వారికి నేర్పించాలి. ప్రభుత్వాలు కూడా కఠినమైనటువంటి బహిరంగ శిక్షలు అమలుపరిచి, మరొకరు అలాంటి ప్రయత్నం చేయాలి అనే ఆలోచన లేకుండా, చర్యలు తీసుకోవాలి. మహిళలపై దాడులు జరిగితే ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేసి, కొద్ది వారాలలోనే కఠినమైన శిక్షలు పడేటట్లు పాలకులు ఆ విధమైన ఏర్పాట్లు చేయాలి. మహిళలపై జరిగే దాడులలో రాజకీయ పార్టీలు, దోషులను ఏమాత్రం సమర్థించకుండా, ప్రభుత్వం తీసుకునే చర్యలను సమర్థించాలి. దోషులు ఏ పార్టీవారైనా, రాజకీయ పార్టీలు ఉపేక్షించ కూడదు. దేశవ్యాప్తంగా వేలాదిమంది మహిళలు అదృశ్యమవడం, దేశ ప్రజాస్వామ్యం మీదబలమైనమాయని మచ్చ అవుతుంది. దేశంలోకావచ్చు లేదా అనేక రాష్ట్రాలలో శాంతి భద్రతల విషయంలో, మహిళలపై జరిగే దాడులు తీవ్ర చర్చనీయాంశమై, ఆయారాష్ట్రాల ప్రగతికి అవరోధంగా మారుతున్నాయి. మహిళలు వారుపనిచేసే చోట, అభద్రతా భావంతో గడుపుతున్నారు. అలాగే పురుషాధిక్య సమాజంలో మహిళా ఉద్యోగులు అనేక అవమానాలు,వారి పని చేసే కార్యాలయాలలో ఎదుర్కొంటున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినట్లు ,ఆడవారు అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగిన రోజే నిజమైన స్వతంత్ర్యం వచ్చినట్లు అని చెప్పారు. కానీ ఆయన చెప్పినట్లు నేడు ఆ పరిస్థితులు లేవు. ఈ పరిస్థితులు మారాలంటే కేవలం పాలకులే కాకుండా, సమాజంలో ఉన్న తల్లిదండ్రులు,గురువులు,విద్యాసంస్థలు, సేవా సంఘాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, తదితర అన్నిరంగాల వారు, స్త్రీలను గౌరవించుట,లింగ సమానత్వమును పాటించుట, సెక్స్ ఎడ్యుకేషన్ పట్ల అవగాహన కల్పించుట, ఆడవారిని చూసేకోణంలో మార్పుతెచ్చుట, తదితర చర్యలవల్లనే మహిళలపై అఘాయిత్యాలు లేకుండాఉండుటకుదోహదపడతాయి. పౌర సమాజం మారకుండా పాలకులు మాత్రమే చర్యలు తీసుకుంటే ,మహిళలపై జరిగే అఘాయిత్యాలు ఆగవు. ●

# ప్రజావాక్కు



### దాడులు అనైతికం

ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు ఎక్కువైనాయి. ఐఎఎస్ ఐపీఎస్ అధికారులను నేతలు బెదిరించడం భయపెట్టడంచూస్తున్నాము. ఆంధ్రలో కూడా కొందరు వైసీపీ నాయకులు ఐపీఎస్ అధికారులను భయపెడుతూ బెదిరిస్తున్నారు.విధినిర్వహణలో ఉన్న ఏ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించినా అది నేరమే. అటువంటిది తెలంగాణాలో వికారాబాద్లో ఏకంగా కలెక్టర్‌పై దాడి చేశారు. ఇది ముమ్మాటికీ ఖండించదగిన చర్య. ఒక ఉన్నత స్థాయి అధికారికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? తెలుగురాష్ట్రాలలో ఉన్నత అధికారులను. నయానో భయానోప్రలోభాలకు గురిచేయడం సర్వ సాధారణం అయిపోయింది. తీరా ప్రభుత్వం అధికారం కోల్పోతే అధికారులపై కేసులు నమోదుచేస్తున్నారు.ఇది ఎంతో శోచనీయం. కావునా ఇకనైనా అధికారులు కూడా ప్రభుత్వాల ప్రలోభాలకు లొంగకూడదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారి మానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరం ఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలాముఖ్యం.తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపు అలవాట్లు,ప్రవర్తన,డబ్బుల వినియోగం,ఆరోగ్యం, స్నేహితులు,ఇంటర్నెట్‌వాడకంవంటి అంశాలను గమనించాలి.

-బి. సురేష్, శ్రీకాకుళం జిల్లా

### చేనేత పార్కుల పథకాన్ని అమలు చేయాలి

చేనేత పార్కులను తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ప్రారంభించాలని ప్రధాని తలపెట్టిన ఈ పథకం విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అంతమాత్రమే కాదు తెలంగాణలోని పోచంపల్లి నుండి గద్వాల్ నారాయణ పేట వరకు అది ఒక చేనేత కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృతమైన అవకాశాలు కలిగిన గనిగా ఆ ప్రాంతం నిలుస్తుంది.

-బి. అవినాష్, జనగామ

### ద్వంద్వ నీతి తగదు!

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పైనా,ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలువురు విమర్శలు చేస్తున్నారు. అయితే గత ప్రభుత్వం ఒక లక్ష ముప్పై ఆరువేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టి పోయిన వైనం ఎవరూ మాట్లాడటంలేదు! గత ప్రభుత్వవిధానాలు,రుణాల సేకరణలో, చెల్లింపులలో పారదర్శకత లేదు. అంతా గోప్యం!ఇప్పుడు వస్తున్న పత్రికా కథనాల్లో, కాగ్ నివేదికల్లో అవినీతి,అక్రమ చెల్లింపులు వెలుగు చూస్తున్నాయి. సొంత పత్రికకే ప్రకటనల రూపంలో నాలుగు వందల కోట్ల రూపాయల పైచిలుకు కట్టబెట్టారు. మరి ఈ విమర్శకులకు ఆ విషయాలు తెలియవు అనుకోవాలి? విమర్శలు నిష్పక్షపాతంగా ఉంటేనే విశ్వసనీయత ఉంటుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### జాగ్రత్త అవసరం

ఇప్పుడు అంతా ఆన్లైనే. నిత్యావసరాల నుండి భోజనం, టిఫిన్ అన్ని ఆన్లైన్‌లో ఆర్డర్ చేసుకొని తెప్పించుకోవడానికి అలవాటు పడిపోయారు ప్రజలు. ఇక్కడే కొందరు సైబర్ నేరగాళ్లు తెలివిగా కస్టమర్స్‌కి ఫోన్ చేసి, లేదా మెయిల్ ద్వారా మీరు కొనుగోలు చేసిన వస్తువులపైనా భారీ డిస్కౌంట్ పొందారనో, బహుమతి గెలుచుకున్నారని, దానికోసం మేము పంపే లింక్ క్లిక్ చెయ్యమని ఎర వేస్తారు. బహుమతులకి, డిస్కౌంట్ కి ఆశపడి ఆ లింకుల పైన క్లిక్ చెయ్యడమో లేదా ఆ లింకులని తెరవడమో చేసారో ఇక అంతే సంగతులు. నిమిషాల్లో మీ అకౌంట్‌లో డబ్బులు ఖాళీ అయిపోతాయి. ఆ తరువాత బాధ పడి ప్రయోజనం ఉండదు. కాబట్టి అందరూ తగు జాగ్రత్తగా ఉంటూ మోసపోకుండా జాగురూకతతో ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### కొత్త బస్సులు వేయాలి

ఆర్టీసీ వారు ప్రతి డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయాలి. కొన్ని డిపోలకు తక్కువ బస్సులు ఉండటం వల్ల అన్ని రూట్‌లకు బస్సులు నడపలేకపోతున్నారు. బస్సులు తక్కువగా ఉండటం వల్ల ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల కొరకు పడిగాపులు కాయాల్సి వస్తుంది. ముఖ్యంగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి చాలా సమయం పడుతుంది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతిడిపోకు నూతన బస్సులు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అంతర్గత సమస్యల విషవలయంలో అమెరికా!

బి.మధుపాళి

టెంపరితనమే శ్వాసగా తీవ్ర ఒడుదొడుగుల మధ్య ఎన్నికల్లో పోరు సాగించిన 78ఏండ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఎన్నికల్లో మరోసారి ఘనవిజయం సాధించి శ్వేత సౌధంలో రెండవసారి అడుగిడుతున్నారు. డెమొక్రాట్లను ఖంగు తినిపించి రిపబ్లికన్ పార్టీకి అఖండ విజయం సాధించి పెట్టి అగ్రరాజ్యాధినేతగా నాలుగేళ్ల తర్వాత ఓడి అవమానాలు మూటగట్టుకున్న చోటనే గెలిచి చరిత్ర సృష్టించారు. డెమొక్రటిక్ అభ్యర్థి భారత సంతతికి చెందిన కమలాహారిస్‌ను వెనక్కినెట్టి 47వ అధ్యక్ష పీఠం దక్కించుకున్నారు. 2016లో హిల్లరీ క్లింటన్‌ను ఓడించిన ట్రంప్ నేడు కూడా మరో నారీమణి కమలా హారిస్‌కు సైతం ఓటమి చవిచూపించగలిగారు. నేడు పలు అంతర్గత సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న అమెరికన్లు డొనాల్డ్ ట్రంప్‌పై కోటిఆశలు పెట్టుకున్నారు. అంతర్జాతీయం స్థాయిలో ఉక్రెయిన్ రష్యా, పాలస్తీనా,ఇజ్రాయిల్ యుద్ధాల కొనసాగింపుల్లో అగ్రరాజ్య పాత్ర ప్రధానమైన సంధివేళ యుద్ధాలను విరమింపజేయడం, ప్రపంచ శాంతికి బాటలు వేయడంతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారాలు చూపడం ట్రంప్ రాజనీతిజ్ఞతకు అగ్నిపరీక్ష కానున్నాయి. అగ్ర రాజ్యలను సైతం సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఇటీవల ప్యూరిసెర్చ్ సెంటర్ చేసిన అధ్యయనంలో బయట పడ్డింది. అన్ని దేశాల ప్రజలు కనీస అవసరాలకు ఆపసోపాలు పడుతున్నారు. ఆకలికేకలు అంతటా వినిపిస్తున్నాయి. మేకపోతు గాంభీర్యత ప్రదర్శించడం అలవాటైన అమెరికా నేడు అంతర్గత సమస్యల విషవలలో చిక్కి ఉక్కిరి బిక్కిరి అవుతున్నది. నేడు ద్రవ్యోల్బణం, ఆరోగ్య సంరక్షణ (హెల్త్‌కేర్) అమెరికా ముందున్న ప్రధానసమస్యలుగా గుర్తించబడుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా డెమొక్రాట్లు, రిపబ్లికన్లు సమస్యల పరిష్కారంలో ఏకం కావడంఅసాధ్యంగా తోస్తున్నది. అమెరికాలోని 62శాతం ప్రజలు ద్రవ్యోల్బణమే ప్రధాన సమస్య అని వాపోతున్నారు. అదేవిధంగా అగ్ర రాజ్యంలోని రెండు ప్రధాన పార్టీలు సమన్వయంతో పని చేయాల్సి ఉందని 60శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడుతున్నారు. అమెరికా ఎదుర్కొంటున్న సమస్యల జాబితా



లో ఖరీదైన ఆరోగ్య సంరక్షణ ఖరీదై పోతున్నదని 57శాతం అమెరికన్లు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం(55 శాతం ప్రజలు), ఫెడరల్ బడ్జెట్ లోటు(53 శాతం), అక్రమ చొరబాట్లు(51 శాతం), గన్ కల్చర్(49 శాతం), హింసాత్మక నేరాలు(48 శాతం), అమానవీయ పోకడలు(46 శాతం), విద్యా ప్రమాణాల్లో నాణ్యత లోపించడం(42 శాతం), వాతావరణ ప్రతికూల మార్పులు(36 శాతం), అంతర్జాతీయ ఉగ్రవాదం/జాతీయ సమగ్రత(31 శాతం), రవాణా వ్యవస్థల్లో లోపాలు (30 శాతం), అంతర్గత ఉగ్రవాదం(29 శాతం), జాతి వివక్ష(29 శాతం), నిరుద్యోగం(25 శాతం) లాంటివి నేడు అమెరికన్ల ముందున్న ముఖ్య సమస్యలుగా గుర్తించబడ్డాయి. వీటికి తోడుగా మానవ హక్కుల హననం, ఎల్‌జిబిటీ వ్యక్తులపై హింస, గృహ హింస,లింగ అసమానతలు,ఆర్థిక సమస్యలు ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం, కుటుంబ భావనలు విచ్ఛిన్నం కావడం, ఆకలి కేకల పేదరికం లాంటివి కూడా అగ్రరాజ్యాన్ని వేధిస్తున్నాయి. యూఎస్ లోటుబడ్జెట్ ప్రభావం దేశాభివృద్ధిపై నేరుగా పడుతున్నది. అమెరికాలోని టిసిఎస్, ఇన్ఫోసిస్ లాంటి బహుళజాతి భారత కంపెనీలు 245 బిలియన్ డాలర్ల విలువలతో 5.4 మిలియన్ల ఉద్యోగాలను కల్పిస్తూ, ట్రంప్ గెలుపుతో హెచ్1బ్ వీసాలు పొందిన వారు మరి కొంత ఉపశమనం పొందాలని కోరుకుంటున్నారు. హెచ్1బి వీసాల విషయంలో ట్రంప్‌కఠినంగా వ్యవహరిస్తే దానిప్రభావం భారతీయ కంపెనీల మీద ప్రత్యక్షంగా పడనుంది.నేడు జరుగుతున్న రెండు యుద్ధాలతో ఆర్థిక తిరోగమనంతోపాటు నిరుద్యోగ సమస్య కూడా పెరిగింది. అమెరికాను తిరిగిఅగ్ర దేశంగా నిలపడంతో పాటు ట్రంప్ ఇచ్చిన 20ఎన్నికలహామీలను కూడా నిలుపుకోవలసి ఉంది. యూఎస్ సరిహద్దులను పటిష్టపరచడం, మాన్యుఫాక్చరింగ్ సూపర్ పవర్‌గా నిలపడం, భావ ప్రకటన స్వేచ్ఛను పునరుద్ధరించడం, యూరోప్/పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొల్పడం, యూఎస్ డాలర్ విలువ పెంచడం, కాలేజీ ప్రాంగణాలను సురక్షిత, దేశభక్తి కేంద్రాలుగా మార్చడం లాంటి పలు సమస్యలకు సత్వరమే పరిష్కారాలు చూపాల్సిన కర్తవ్యం డొనాల్డ్ ట్రంప్‌ప్రభుత్వం మీద ఉన్నదని గమనించి ముందుకుసాగాలని కోరుకుందాం. అన్నింటికీ మించి తక్షణమే యుద్ధాలకు ముగింపు పలకడానికి చొరవ తీసుకోవడం, ప్రపంచ శాంతి స్థాపనకు కంకణ బద్ధులు కావడమనే గురుతర బాధ్యత ట్రంప్‌మీద ఉంది. ●

# నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా తులసీ గబ్బర్డ్

## మరో నియామకాన్ని ప్రకటించిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికయిన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ మరో నియామకాన్ని ప్రకటించారు. డెమొక్రాట్ల పార్టీనుంచి వైదొలిగిన తర్వాత 2022లో గబ్బర్డ్ ఈసారి ఎన్నికల్లో ట్రంప్‌ను సమర్థించారు. గతంలో ఒకసారి శ్వేతసౌధం అధ్యక్షపదవికి కూడా కమలాహ్యారిస్‌తో పోటీ పడ్డారు. ఆమెకున్న తెగువ, సాహసోపేతమైన కార్యాచరణ వంటివి ట్రంప్‌ను ఆకర్షించాయి. అందుకే ఆమెకు అత్యంత కీలకమైన నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌కు డైరెక్టర్ పదవిలో నియమించారు. ఈ పదవిలో ఆమె అమెరికాలోని 18 నిఘా ఏజెన్సీలను పర్యవేక్షిస్తారు. గబ్బర్డ్ అంతకుముందు ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతును వ్యతిరేకించారు. తననియామకంపై ఆమె ట్రంప్‌కు కృతజ్ఞతలు చెపుతూ విధుల్లో చేరేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ డిఎన్ఐ అవ్రిల్ హేయిన్స్ స్థానంలో ఆమె పనిచేస్తారు.

అమెరికన్‌సమోవా అని గబ్బర్డ్ 1981 ఏప్రిల్ 12వ తేదీ లెలోలోవాలో జన్మించారు. రెండేళ్ల ప్రాయంలోనే ఆమె కుటుంబం హవాయిలో స్థిరపడింది. టీనేజర్‌గా ఉన్నపుడే ఆమె హెల్తీ హవాయి కోయెలిషన్ అనే కూటమిని ప్రారంభించారు. లాభాపేక్షలేని పర్యావరణవేత్తగా పనిచేసారు. హవాయి పసిఫిక్ యూనివర్సిటీనుంచి 2009లో బిజినెస్ డిగ్రీ తీసుకున్నారు. ఆమె తండ్రి మైక్ గబ్బర్డ్ రిపబ్లికన్ పార్టీనుంచి డెమొక్రాట్లకు మారి హవాయి రాష్ట్ర సెనేటర్‌గా వచ్చారు. సినిమాటోగ్రాఫర్ అబ్రహాం విలియమ్స్‌ను గబ్బర్డ్ వివాహంచేసుకున్నారు. ఆర్మీనేషనల్ గార్డుగా 20 ఏళ్లుపనిచేసారు. ఇరాక్, కువైట్‌లలో కూడా పనిచేసారు. 2005లో ఆమెకు కంబాట్ మెడికల్ బ్యాడ్జ్ పురస్కారంలభించింది. ఇరాఖీ ఫ్రీడమ్-3లో పనిచేసినందుకుగాను ఈ అవార్డు ఇచ్చారు. హౌస్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కమిటీలో ఆమెకు రెండేళ్ల అనుభవం ఉంది. గబ్బర్డ్ మొదట ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. అయితే ఇరాక్‌కు వెళ్లాల్సి రావడంతో ఆమె వదులుకోవాల్సి వచ్చింది. హవాయినుంచే మళ్లీ ఎన్నికయ్యారు. సభలో మొదటి హిందూ సభ్యురాలిగా వచ్చారు. భగవద్గీతపైనే చేయివేసి ఆమె ప్రమాణంచేసారు. 2020లో తులసీ గబ్బర్డ్ డెమొక్రట్ల తరపున అధ్యక్షపదవికి నామినేట్‌కావాలన్న లక్ష్యంతో వెలుగులోకి వచ్చారు. దేశం విదేశీ మిలిటరీ వివాదాల్లో జోక్యాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత రేసునుంచి వైదొలిగి జోబైడెన్‌ను సమర్థించారు. రెండేళ్ల తర్వాత ఆమె ఆపార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ ఏడాది తొలినాళ్లలోనే గబ్బర్డ్ డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతుపలికారు. ట్రంప్ పాపులారిటీ పెంచేందుకు ఎంతోప్రయత్నం చేసారు.

అక్టోబరులో నార్తకరోలినాలో జరిగిన ర్యాలీలో ఆమె రిపబ్లికన్‌గా స్వీయప్రకటన చేస్తూ డెమొక్రాట్ల పార్టీని గుర్తింపులేని పార్టీఅని విమర్శించారు. ట్రంప్ కమలాహ్యారిస్‌ల ఎన్నికల భేటీలో ట్రంప్‌కు గబ్బర్డ్ తెరవెనుక సాయం చేయడంతో ట్రంప్ రేసులో మరింత ముందుకు రాగలిగారు. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకున్న ట్రంప్ ఏకంగా అత్యంత కీలకమైన నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి డైరెక్టర్‌గా నియమించారు.



## కార్తికపౌర్ణమికి అయోధ్యలో మరో రికార్డు

**అయోధ్య, నవంబరు 14:** ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్యలో మరోరికార్డు నమోదు చేసేందుకు యుపి ప్రభుత్వం సిద్ధం అవుతోంది. కార్తీక పౌర్ణమిసందర్భంగా అయోధ్యలో చరిత్రాత్మక స్థాయిలో కార్తీకదీపోత్సవం నిర్వహించాలని యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. అయోధ్యలోని సరయూ తీరంలో ఇప్పటికే మూడు రికార్డులు నమోదయ్యాయి. గతనెలలో 35 వేలమంది వలంటీర్లు 55 ఘాట్లలో 28 లక్షల దీపాలు వెలిగించారు. కేవలం 72 గంటల్లోనే దీపాలను అలంకరించి అయోధ్యలో సరికొత్త రికార్డు సృష్టించారు. అదేవిధంగా గతనెల 30వ తేదీ సాయంత్రం ఏకకాలంలో 1100 హారతులు పట్టారు. సరయూ ఒడ్డున యుపి పర్యాటకశాఖ ఈ రికార్డునమోదుచేసింది. హారతి సమయంలో అందరూ ఒకేరకమైన దుస్తులు ధరించారు. అలాగే ఈనెల 9వ తేదీ సాయంత్రం కూడా అయోధ్యలో 35 లక్షలమంది భక్తులు ప్రదక్షిణలుచేసి మరో రికార్డుసాధించారు. 24గంటల పాటు ఈప్రదక్షిణలు కొనసాగాయి. ఇపుడు 15వ తేదీ అంటే శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా అత్యధిక సంఖ్యలోభక్తులు అయోధ్యకు తరలివచ్చి సరయూనదిలో పుణ్యస్నానాలు ఆచరించనున్నట్లు స్థానిక అధికారులు చెప్పారు. ఇందుకోసం 12 చోట్ల తాత్కాలిక ఆరోగ్య శిబిరాలు కూడా ఏర్పాటుచేసారు. భద్రతకోసం డ్రోన్‌కెమేరాలతో నిఘా పెట్టారు. సరయూ నదిలోని అన్ని ఘాట్లలో ఈ పుణ్యస్నానాలు ఆచరించేవిధంగా జిల్లాయంత్రాంగం ఏర్పాట్లు చేసింది.



## సిద్ధిఖీపై కాల్పుల తర్వాత ఆసుపత్రివద్దనే తచ్చాడిన కీలక హంతకుడు గౌతమ్

**ముంబయి, నవంబరు 14:** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధికీపై కాల్పులు జరిపి హత్యచేసిన నిందితుల్లో ప్రధాన షూటర్ ఆయన చనిపోయిన వార్తను ధృవీకరించుకునేందుకు ఆసుపత్రివద్దనే అర్ధగంటపాటు తచ్చాడినట్లు విచారణలో అంగీకరించాడు. కాల్పులు తర్వాత లీలావతి ఆసుపత్రి బయట కొంతసేపు వేచి ఉన్నాడని సిద్ధికీ చనిపోయాడని వైద్యులు, పోలీసులు ధృవీకరించిన తర్వాత అక్కడినుంచి వెళ్లిపోయినట్లు తెలిపాడు. కాల్పులు తర్వాత వెంటనే తన చొక్కాను మార్చేసుకుని ఆసుపత్రివద్ద 30 నిమిషాలు వేచి ఉన్నానని, గుంపులోనే ఒకడిగా ఉంటూ సిద్ధికి పరిస్థితి విషమంగా ఉందని తెలిసిందని ఆ తర్వాత చనిపోయాడన్న ప్రకటన వెలువడిన తర్వాతనే అక్కడినుంచి వెళ్లినట్లు చెప్పాడు.

66 ఏళ్ల సిద్ధికీ ముంబయిలోని బాంద్రాలో ఆయన కుమారుడి కార్యాలయంలోనే కాల్పులకు గురయ్యాడు. రెండు బుల్లెట్ గాయాలు కావడంతో వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడే చనిపోయినట్లు తేల్చారు. నిందితుడి వివరాలప్రకారం ప్రాథమికంగా తన అనుచరులు ధర్మరాజ్ కశ్యప్, గుర్మెయిల్‌సింగ్, ఉజ్జయిన్ రైల్వేస్టేషన్‌లో కలవాలని ప్లాన్ వేసుకున్నామని, బిష్ణోయ్‌గ్యాంగ్ సభ్యుడు మమ్మల్ని అక్కడినుంచి వైష్ణోదేవికి తీసుకెళతారని మాకు చెప్పారన్నాడు. అయితే ఈప్లాన్ విఫలం అయిందని, కశ్యప్‌సింగ్ పోలీసులకు చిక్కాడని దీనితో మమ్మల్ని కూడా అరెస్టులుచేసారని నిందితుడు చెప్పాడు. కీలక నిందితుడినలుగురుస్నేహితుల సంభాషణే ముంబయి పోలీసులు గౌతమ్‌ను ట్రాక్‌చేసేందుకు సులువయింది. ముంబయి క్రైమ్‌బ్రాంచ్ యుపి పోలీస్ ఎస్టీఎఫ్ గౌతమ్‌ను అనురాగ్‌కశ్యప్, గ్యాన్‌ప్రకాష్ త్రిపాఠి, ఆకాష్ శ్రీవాస్తవ, అఖిలేంద్ర ప్రతాప్‌సింగ్‌లను నేపాల్‌సరిహద్దుల్లో పట్టుకున్న సంగతి తెలిసిందే. గౌతమ్ నలుగురు మిత్రులు నిందితుడు దేశంనుంచి పరారీ అయ్యేందుకు సహకరించారని పోలీసులు తెలిపారు. మొబైల్‌ఫోన్లలో ఇంటర్నెట్‌కాల్స్‌తో వారు గౌతమ్‌తో టచ్‌లోనే ఉన్నారన్నారు. కాల్పుల తర్వాత గౌతమ్ కుర్లాకు వెళ్లాడు. లోకల్‌ట్రైన్‌లో థాణెకు వెళ్లి అక్కడినుంచి పూణెకు వెళ్లాడు. అక్కడ తన మొబైల్‌ఫోన్‌ను పారేసి పూణెలో ఏడురోజులపాటు నివసించాడు. యుపిలోని ఝూన్సీ, లక్నోప్రాంతాల్లోకూడా తిరిగాడు.

## శ్రీలంక అధ్యక్షుడికి సవాల్‌గా మారిన ఎన్నికలు

### మెజార్టీ సాధన దిశగా అధ్యక్షుడు దిసనాయకే వ్యూహాలు



**కొలంబో, నవంబరు 14:** దేశం యొక్క కొత్త, మార్క్సిస్ట్ వైఖరిఉన్న అధ్యక్షుడికి తన పార్టీ అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి, ఆర్థిక పునరుద్ధరణ హామీలను అనుసరించడానికి కీలకమైన పార్లమెంటరీ ఎన్నికల్లో శ్రీలంక ప్రజలు గురువారం ఓటు వేశారు. సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ ముగిసింది. 17 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఓటు వేశారు. ఓటింగ్ శాతంపై వివరాలు వెంటనే అందుబాటులో లేకున్నా పోలింగ్‌లో పట్టుసాధిస్తామని ప్రస్తుత అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే చెపుతున్నారు. ఎన్పీపీ పార్టీ తరపున పోటీచేసి ఆయన తక్కువ మెజార్టీతోనే అధ్యక్షపదవిని చేపట్టారు. ఇపుడు పార్లమెంటు ఎన్నికల్లో పూర్తి మెజార్టీని సాధించాలని చూస్తున్నారు.

ద్వీప దేశాన్ని పరిపాలిస్తున్న సాంప్రదాయ రాజకీయ పార్టీల తిరస్కరణకు గుర్తుగా సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయక విజయం సాధించారు. అయితే మెజార్టీ సాధించడంలో దిసనాయక విఫలమయ్యారు. 225 మంది సభ్యుల పార్లమెంటుపై నియంత్రణ సాధించాలంటే కనీసం 113 సీట్లు సాధించాలి. 225 స్థానాలకుగాను 8821 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 1.70 కోట్లకుపైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో స్థాపించిన ఎన్‌పీపీ శ్రీలంక రాజకీయ రంగానికి కొత్తగా వచ్చినది దాని అభ్యర్థులు చాలా మంది సంప్రదాయ పార్టీల నుండి బాగా స్థిరపడిన రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా రాజకీయాల్లో కొత్త ముఖాలు. ఎన్నికైన పార్లమెంటు సభ్యుల కోసం 196 స్థానాలకు 8,821 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధ్యక్ష ఎన్నికలలో రెండవ స్థానంలో నిలిచిన సాజిత్ ప్రేమదాస యునైటెడ్ పీపుల్స్ పవర్ పార్టీ ఎన్పీపీ యొక్క ప్రధాన పోటీ. తన పార్టీ అభ్యర్థుల ప్రచారంలో తమ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించాలంటూ దిస్సనాయకే ప్రచారం కూడా చేసుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో దిస్సనాయకే వాగ్దానం చేసిన సంస్కరణలను అమలు చేయడానికి సంకీర్ణంపై ఆధారపడవలసిన అవసరం లేదు. ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడే అవకాశం ఉంది. 2022లో తన విదేశీ రుణాన్ని ఎగవేసిన తర్వాత దివాలా తీసిన తర్వాత ద్వీప దేశం ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి కష్టపడుతున్న తరుణంలో శ్రీలంక ప్రజలకు ఈ ఎన్నికలు కీలకంగా నిలిచాయి. మొత్తం 13, 314 పోలింగ్‌కేంద్రాల్లో ఉదయం ఏడునుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్‌పూర్తయిన తర్వాత శుక్రవారం లెక్కింపులో ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## వాట్సప్‌ను నిషేధించాలి

### కోర్టులో పిటిషన్ దాఖలు!

**న్యూఢిల్లీ, నవంబరు14:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. వాట్సప్‌పై నిషేధం విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అక్కడి హైకోర్టును ఆశ్రయించాడు. ఐటి నిబంధనలు 2021 పాటించడంలేదని ఆరోపించాడు. యూజర్ వైపు మార్పులుచేసే ఆస్కారం ఉందని, సందేశం మూలాలు కనుక్కోవడంకూడా సాధ్యంకాదని పేర్కొన్నాడు. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరప్‌లో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తోన్న వాట్సప్, భారత్‌లో మాత్రం ఇక్కడి చట్టాలను పాటించేందుకు నిరాకరిస్తోందని చెప్పాడు. అయితే ఇది తొందరపాటు చర్యగా పేర్కొన్న కేరళ హైకోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన పిటిషనర్ పౌరుల ప్రాథమిక హక్కులను వాట్సప్ ఉల్లంఘిస్తోందని, జాతీయ ప్రయోజనాలకు ముప్పుగా మారిందని ఆరోపించాడు.

సాంకేతికతను మార్చుకోకుండా, ప్రభుత్వానికి సహకరించకుంటే దేశంలో దీని కార్యకలాపాలను నిషేధించాలని సూచించాడు. ఇటువంటి అనేక వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను కేంద్రం నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిని పరిశీలించిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆ పిల్‌ను కొట్టివేసింది.

## నటి కస్తూరికి మద్రాస్ హైకోర్టు బెయిల్ తిరస్కృతి



**చెన్నై, నవంబరు 14:** చలనచిత్ర నటి కస్తూరికి మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. తెలుగుజాతిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్‌కోసం మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌పై జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణచేసింది. ఆమె దాఖలుచేసిన బెయిల్‌పిటిషన్‌ను కొట్టివేసింది. ఈనెల 3న చెన్నైలోజరిగిన కార్యక్రమంలోపాల్గొన్న నటి కస్తూరి మాట్లాడుతూ తమిళరాజులకు సేవచేసుకునేందుకు వచ్చినవారే తెలుగువారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. 300 ఏళ్లకిందట ఒకరాజువద్ద అంతఃపుర మహిళలకు సేవచేసేందుకు వచ్చిన తెలుగువారు. ప్రస్తుతం మాది తమిళజాతి అంటుంటే మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదనిచెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులపై మండిపడ్డారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువమంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెపుతుండటంవల్లనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని కస్తూరి విమర్శించారు. ఈ వ్యాఖ్యలు వివాదం కావడంతో కస్తూరి బహిరంగ క్షమాపణలు చెప్పారు. తాను తెలుగువారిపై ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదన్నారు.

కాగా కస్తూరి వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి. ఆమెపై పోలీసులకు ఫిర్యాదుచేసాయి. చెన్నై ఎగ్మోర్ తెలుగుసంఘం చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలు సెక్షన్లకింద కేసునమోదుచేసారు. కేసులో విచారించేందుకు సమన్లు ఇచ్చేందుకు పోలీసులు ఆమె ఇంటికి వెళ్లారు. ఫోన్ చేయడంతో స్విచ్ఛాఫ్ ఉండటంతో పరారీలో ఉన్నట్లు పోలీసులుగుర్తించారు. అరెస్టు నుంచి తప్పించుకోడానికి మద్రాస్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై విచారణజరపిని కోర్టు తిరస్కరించింది. కస్తూరి గతంలోకూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసి వార్తల్లో నిలిచారు. తఆమె తాను నటించిన సినిమాలక్నా ఏదో ఒక అంశంపై వ్యాఖ్యలుచేసి వివాదాస్పదం అవుతున్నారు.

## రాజ్యాంగం నుంచి 'సెక్యులర్' పదం తొలగించాలి

### బంగ్లాదేశ్ అటార్నీ జనరల్ వాదన

**ఢాకా, నవంబరు 14:** బంగ్లాదేశ్ రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగించాలని అటార్నీ జనరల్ ఎండి అసదుజ్జమాన్ ఆ దేశ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. దేశంలో 90 శాతం మంది ప్రజలు ఒకే మతానికి చెందినవారు కావడంతో ఇది అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 15వ సవరణపై ఆ దేశ సుప్రీంకోర్టులో జస్టిస్ ఫర్హా మహబూబ్, దేబ్‌శీష్ రాయ్‌చౌధరీ బెంచ్ ఎదుట ఆయన వాదనలు వినిపించారు. 'గతంలో రాజ్యాంగం భగవంతుడిపై విశ్వాసం ఉంచేది. అలాగే ఉండాలని కోరుకుంటున్నాను. ఆర్టికల్ 2ఎ అన్ని మతాలకు సమాన హక్కుల గురించి చెబుతుంది. ఆర్టికల్ 9 బెంగాలీ జాతీయత గురించి మాట్లాడుతుంది. ఇది పరస్పర విరుద్ధం. రాజ్యాంగ సవరణలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించాలి. అంతేకానీ, నియంతృత్వాన్ని కాదు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయకుండా ఉన్న ఆర్టికల్ 7ఎ, 7బి అభ్యంతరకరం. ఇవి సంస్కరణలను అడ్డుకోవడంతోపాటు.. రాజకీయ శక్తి ఏకీకరణకు దారితీస్తోంది' అని వాదించారు. అంతేకాదు.. బంగ్లాదేశ్ విమోచన యోధుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్‌ను జాతిపితగా పిలవడం దేశాన్ని విభజిస్తోందని ఎండి అసదుజ్జమాన్ ఆరోపించారు. ఇది వాక్ స్వేచ్ఛను హరిస్తోందన్నారు. ఆయన సేవలు చాలా అమూల్యమైనవి అయినా.. ఆయన్ను గౌరవించాలని బలవంతం చేయడంతో వ్యతిరేకత వస్తోందన్నారు. రాజ్యాంగంలో 15వ సవరణను రద్దుచేయాలని కోరారు. మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాను పూర్తిగా అణచివేయాలని అక్కడి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇప్పటికే ఆమెపై పలు కేసులు బనాయించింది. భారత్‌లో తలదాచుకుంటున్న ఆమెను స్వదేశానికి రప్పించేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరనున్నట్లు ఇటీవలే తెలిపింది. ఈ యేడాది జూలై-ఆగస్టు నెలల్లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం దారుణంగా అణచివేయడంతో 753 మంది విద్యార్థులు చనిపోయారని పేర్కొంది. వేలాదిమంది గాయపడ్డారని వెల్లడించింది. తాజాగా ఆమె తండ్రి ముజిబుర్ రెహ్మాన్ కీర్తిని కూడా మెల్లగా తగ్గించేందుకు యత్నిస్తోంది.

## బోయింగ్‌లో 17వేల మంది ఇంటికి!

### పదిశాతం ఉద్యోగులకు పింక్‌స్లిప్‌లు జారీ

**న్యూయార్క్, నవంబరు14:** ఉద్యోగుల్లో కోతవిధించేందుకు అంతర్జాతీయ విమానతయారీసంస్థ బోయింగ్‌కూడా సిద్ధం అయింది. ముందు రోజు నుంచే బోయింగ్‌కంపెనీ ఉద్యోగులకు పింక్‌స్లిప్‌లు పంపిస్తోంది. ప్రణాళికా బద్ధంగా ఉద్యోగులపై వేటు వేయకపత్పదని కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం మొత్తం సిబ్బందిలో పదిశాతం మందిని ఇంటికి పంపించే ప్రక్రియ చేపట్టింది. అంటే సుమారు 17 వేలమంది ఉద్యోగులపై వేటువేసినట్లు తెలుస్తోంది. ఇటీవలికాలంలో ఈ బహుళజాతి సంస్థలో విభిన్న అంశాలపరంగా సంక్షోభాలు ఎదురయ్యాయి. దీనివల్ల ఉత్పత్తిని కూడా తగ్గించింది. జనవరిలో ఎదురయిన సమస్యల కారణంగాను, ఒకసారి మూసివేసేపరిస్థితులు కల్పించిన సమ్మె వంటివి కొన్ని వారాల పాటు ఉత్పత్తిని దెబ్బతీసాయి. కొన్నేళ్లుగా ఎదురవుతున్న ఈ సంక్షోభంనుంచి బయటపడాలంటే ఇక ఉద్యోగులను కుదించాల్సిందేనని కంపెనీ చెపుతోంది. బోయింగ్ వంటి కంపెనీలు కూడా ఈపరిస్థితులు అవలంభించాల్సి వస్తోంది. ఒకప్పుడు మానేసినఉద్యోగులనుకూడా పనుల్లోకి రావాలని కోరిన కంపెనీలు ఇపుడు తప్పనిసరి లేఆఫ్‌లుఇస్తున్నాయి. కొవిడ్‌కాలంలోని లేఆఫ్‌లు మళ్లీ వస్తున్నాయని తెలుస్తోంది. అమెరికాలోని సియాటెల్‌లో నిరుద్యోగతి రేటు నాలుగుశాతంగా ఉంది. ఏరోస్పేస్ వర్కర్లకు డిమాండ్ ఉంది అయినా కూడా బోయింగ్ వంటి కంపెనీలు లేఆఫ్‌కువెళ్లక తప్పడంలేదు. 50కిపైగా స్పేస్ కంపెనీల్లో 1350 వరకూ ఆఫర్లు ఉన్నాయి.

## ప్రార్థనా మందిరాల వద్ద ఆందోళనలు చేపట్టొద్దు: కెనడా

**ఒట్టావా, నవంబరు 14:** ప్రార్థనా మందిరాల వద్ద 100 మీటర్ల మేరకు ఎటువంటి ఆందోళనలను చేపట్టకూడదని కెనడాలోని బ్రాంప్టన్ నగరపాలక కౌన్సిల్ నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు నగర మేయర్ పాట్రిక్ బ్రౌన్ నేతృత్వంలోని సిటీ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇటీవల కాలంలో జాతులపై పెరుగుతున్న దాడుల విషయంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్తచట్టం ప్రకారం ప్రార్థనా మందిరాలకు 100 మీటర్ల పరిధి వరకు సేఫ్టీజోన్‌గా మారుతుంది. దీనిని ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాలు విధించనున్నారు. మరో నగరం మిస్ససాగులోని సిటీ కౌన్సిల్ కూడా ఇలాంటి తీర్మానమే చేసింది. దీనిని సిటీ కౌన్సిలర్ దీపికా దామెర్ల ప్రతిపాదించగా 10 మంది సభ్యులు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం ప్రార్థనా మందిరాల వద్ద ఆందోళన చేపట్టడంపై నిషేధం విధించినట్లయింది. ఈ విషయాన్ని దీపికా ఎక్స్‌లో పోస్టు చేశారు. దీపికా గతంలో ఆ ప్రావిన్స్ కేబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు. శాంతియుతంగా చేసే ఆందోళనలైనా కవ్వింపులకు కారణమవుతాయి అని ఆ తీర్మానంలో వెల్లడించింది. ఈ నెల మొదట్లో కొందరు ఖలిస్థానీ దుండగులు బ్రాంప్టన్‌లోని హిందూ సభా మందిర్‌పై దాడి చేశారు. అక్కడి భక్తులను గాయపరిచేందుకు యత్నించారు. ఈ ఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాల్టోన్‌లో గురుగోబింద్ సభ వద్ద ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలు ఆలయాల్లో కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## 131 క్లాస్‌రూమ్‌లు, 7 ల్యాబ్‌లు..

### ఎక్కడో కాదు ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలో..

**న్యూఢిల్లీ, నవంబరు 14:** దేశ రాజధాని నగడం ఢిల్లీలో ఆప్ సర్కార్ విద్యా రంగానికి ఎంతటి ప్రాధాన్యమిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికే అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకోవడంతో పాటు దేశంలోనూ పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో ఢిల్లీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అతి పెద్ద పాఠశాలను నిర్మించారు. సరికొత్త హంగులతో సుందర్ నగరిలో ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వ పాఠశాలను ఢిల్లీ సిఎం అతిశీ గురువారం ప్రారంభించారు. బాలల దినోత్సవం రోజున ఈ అద్భుతమైన ప్రపంచస్థాయి పాఠశాలను విద్యార్థులకు అంకితం చేయడంపై సిఎం అతిశీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె పాఠశాల ఫొటోలను పోస్టు చేశారు. భూ మాఫియా నుంచి స్వాధీనం చేసుకున్న స్థలంలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మార్గదర్శకత్వంలో రద్దీ ప్రదేశంలో నిర్మించిన ఈ నూతన పాఠశాల 7 వేల మందికిపైగా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు.

## ఎస్డీఎంను చెంపదెబ్బకొట్టిన అభ్యర్థి అరెస్టు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** రాజస్థాన్‌లోని డియోలి ఉనియారా అసెంబ్లీస్థానంలోస్వతంత్ర అభ్యర్థిగా రంగంలోఉన్న నరేష్‌మీనా పోలింగ్ అధికారిని చెంపదెబ్బలు కొట్టిన సంఘటనపై కేసునమోదు చేసిన అధికారులు గురువారం నాటకీయ పరిణామాలమధ్య ఆయన్ను అరెస్టుచేసారు. భారీ సంఖ్యలో ఉన్న పోలీస్ టీమ్ ఆయన్ను చుట్టుముట్టి మరీ అరెస్టుచేసింది. ఈటీమ్‌లో సీనియర్ అధికారులు, పూర్తిసాయుధులైన పోలీసులు నియమితులయ్యారు. ఆయన్ను చుట్టుముట్టిన కొన్ని నిమిషాలకే మీనాను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో మీనా గట్టిగా అరుస్తూ నేను లొంగను, మద్దతుదారులందరూ వచ్చి పోలీసులను చుట్టుముట్టండి, ట్రాఫిక్ జామ్‌చేయండి అంటూ పెద్దపెట్టున కేకలు వేసారు.


డజన్లకొద్దీ పోలీసులు లాఠీలు, షీల్డులు హెల్మెట్లు, వెస్టులు ధరించి అక్కడకు వచ్చారు. క్విక్‌రెస్పాన్స్ టీమ్ బృందం కూడా అక్కడకు చేరుకున్నారు ఈలోపు సీనియర్ అధికారులు వెంటనే లొంగిపోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని పదేపదే హెచ్చరించారు. టాంక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపొమ్మని హెచ్చరించామని, ఆయన వినకపోవడంతో చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. మీనాను అరెస్టుచేయడంతో ఆయన మద్దతుదారులు హింసాత్మక నిరసనప్రదర్శనలకు దిగారు. హైవేను స్తంభింపచేసారు. సామ్రవతా గ్రామంలో భారీ ఎత్తున నిరసనకారులు చేరుకోవడంతో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇక్కడే ఎస్డీఎం అమిత్‌చౌదరి కాలర్ పట్టుకుని చెంపదెబ్బలు కొట్టిన సంఘటన వైరల్ అయిన సంగతి తెలిసిందే. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని లక్ష్యం నిర్దేశించుకున్నానని, మొత్తం యంత్రాంగం బిజెపి అభ్యర్థి విజయం కోసం పనిచేస్తోందని అన్నారు.

ప్రజలను బలవంతంగా ఓట్లు వేయిస్తున్నారన్నారు. ఎవరు బలవంతంచేస్తున్నారని తాను ప్రశ్నిస్తే ఎస్డీఎం పేరుచెప్పారన్నారు. అందువల్లనే ఆయన్ను బయటికి లాక్కొచ్చి కొట్టానన్నారు. కొందరు వ్యక్తులు పంచాయత్ ఎన్నికలను బహిష్కరించారని, ఎస్డీఎం తహసీల్ అధికారులు వారిని బుజ్జగించేందుకు వెళ్లారని, సంప్రదింపుల్లో స్వతంత్ర అభ్యర్థి ఆయన్ను కొట్టారని ఎస్పి సంగ్వాన్ వెల్లడించారు.

గతరాత్రి ఆయన్ను అరెస్టుచేసేందుకుయత్నించామని, అయితే రాళ్లురువ్వి విధ్వంసాలను సృష్టించడంతో పోలీసులు సంయమనం పాటించారని అజ్మీర్‌రేంజ్ ఐజి ఓంప్రకాష్ తెలిపారు. ఇప్పటి వరకూ ఈ ఘటనకు సంబంధించి 60 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు.

ఎనిమిది కార్లు, పోలీస్ వాహనాలు రెండు డజన్ల మోటారుసైకిళ్లను దగ్ధంచేసారని ఆయన తెలిపారు. దీనివల్లనే అదనపు బలగాలను మోహరింపచేసామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారని, పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నారని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారని అనేక ఇతర సెక్షన్లకింద వీరిపై కేసులు నమోదుచేసామన్నారు. కఠిన చర్యలు తప్పవని ఐజి ఓంప్రకాష్ హెచ్చరించారు.

## హేమంత్ సోరెన్ సర్కార్‌కు ఓటమి తప్పదు: అమిత్‌షా



**దుమ్రీ (జార్ఖండ్), నవంబరు 14:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్‌సోరెన్ సర్కార్‌కు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే సిఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. జార్ఖండ్‌లో మలి విడత ఎన్నికల ప్రచారం సందర్భంగా దుమ్రీలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే జార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ, కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు.

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. జార్ఖండ్‌లో చొరబాట్లను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే యువతకు నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2 లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆలయంలో సంస్కరణలు

## భక్తుల మనోభావాలకనుగుణంగా పాలన

## ఆలయ ఆదాయాల పెంపునకు ప్రణాళికలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నూతన సంస్కరణలతో పారదర్శక పాలనతో పాటు ఆలయ ఆదాయాలను పెంచుకుంటూ భక్తుల మనోభావాల కనుగుణంగా పరిపాలన సాగించాలన్నదే లక్ష్యం అని శ్రీకాళహస్తీశ్వరాలయ నూతన ఇఒ టి.బాపిరెడ్డి అన్నారు. గురువారం ఆయన వార్త ప్రతినిధితో ప్రత్యేకంగా మాటామంతి సాగించారు. ఈ సందర్భంగా వారం రోజుల్లో చేపట్టిన సంస్కరణలు అలాగే రోజుకు రూ.70వేలు ఆదాయం పెరిగిందని వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం అభివృద్ధితోపాటు సంస్కరణలతో ముందుకుసాగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఇఒ టి బాపిరెడ్డి వివరించారు.ఆయన మాటల్లో చూద్దాం:

**ప్రభాతవార్త: ఆలయంలో ఆచరించే సంస్కరణలేవి?**

**ఇఒ :** తాను ఇఒగా బాధ్యతలు చేపట్టి కేవలం వారం అయ్యిందని ఇప్పటి వరకు గతంలో అమలు చేసిన సంస్కరణలను వివరించారు.మొదటి సంస్కరణ విఐపిలుకూడా టిక్కెట్లు తీసుకునే సంప్రదాయాన్ని అమలు చేస్తున్నామన్నాము. ఇందుకు సంబంధించి పిఆర్ఓ కార్యాలయంలోనే కంప్యూటర్ బిల్లింగ్ ఏర్పాటు చేసాం. ఎవరు విఐపినో ఎవరు కాదో తెలియని స్థితి చోటు చేసుకుంది. కాబట్టి ఇక మీదట ప్రోటోకాల్ విఐపిలకు గుర్తింపు ప్రాధాన్యత ఉంటుంది.కానీ ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేసియే ప్రవేశించాలన్నారు.దీని వల్ల ఇప్పటికే రోజుకు రూ.70వేలు పెరిగిందన్నారు.

**ప్రభాతవార్త : అతిధి గృహాల వద్ద పలు సమస్యలున్నాయి? చర్యలేమిటి?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి

### ప్రభాతవార్తతో ఇఒ ప్రత్యేక మాటా మంతి



ఇఒ టి.బాపిరెడ్డి

తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఒక్కొక్కటి పరిశీలించాను. ఏ అతిధి గృహంలో కూడా వేడి నీళ్ళకు గీజర్లు లేదు. వెంటనే ఏర్పాటుకు ఆదేశించాను. ప్రతి అతిధి గృహం గదిలో తప్పని సరిగా వేడినీళ్లు అందించేందుకు గీజర్లు ఏర్పాటు చేయటానికి ఆదేశించాను. ఇక ప్రసన్న వరదరాజస్వామి అతిధి గృహంలో నేటీకి సాధారణ లెట్రిన్ బేసిన్‌లు ఉన్నాయి. వాటిని మార్చమన్నాను.అంతేకాక ప్రతి అతిధి గృహం వద్ద భద్రతను పర్యవేక్షించుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించాము.

**ప్రభాతవార్త: దర్శ నాలకు స్థానికుల సమస్యపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మించినప్పటి నుంచి స్థానికులు స్వామి అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు.ఆలయాభివృద్ధికి సహకరిస్తున్నారు.కొందరు ప్రతి రోజూ స్వామి అమ్మవార్ల దర్శనాలకు వస్తుంటారు.అలాంటి వారి మనోభావాలను దెబ్బతీయరాదు. ఇఒలు వస్తుంటారు! పోతుంటారు! కానీ ఆది నుంచి ఆలయాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న వారిని విస్మరించ రాదు.కాబట్టి వారికి ఉదయం 7.30గంటల వరకు అవకాశం కల్పిస్తున్నాము.

**ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందా అరికట్టలేకపోతున్నారు? మీరేం చర్యలు తీసుకుంటారు?**

**ఇఒ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల్ని టూరిస్టుబస్టాండు, కార్‌పార్కింగ్ వద్ద మభ్య పెడుతున్నారు. కొందరుదళారులు, ఆలయంలో పని చేసే కొందరితో సంబంధా లున్నాయి. అలాంటి వారికి చెక్‌పెడుతున్నాను. కార్‌పార్కింగ్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాను.వారికి చెక్‌పెడుతున్నాను. సంస్కరణలు ఒక్కరోజులో చేపట్టలేము కదా? దశల వారిగా అమలు చేస్తాను.

**ప్రభాతవార్త : అసౌకర్యాలపై మీ స్పందన ఏమిటి?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్యభక్తులు ఎన్నో సమస్యలు ఎ దుర్కొంటున్నారు. తాను స్నానఘట్టాలను పరిశీలించాను. ఇక్కడ కొళాయిలున్నాయి. కానీ చల్లనీళ్ళు ఉండటంతో అక్కడ వేడినీళ్ళ కోసం గీజర్లు ఏర్పాటుకు ఆదేశించాము.ఆలయంలో దళారుల దందాకు చెక్‌పెడితే భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం వీలౌతుంది. రాబోవు రోజుల్లో ఆలయానికి వచ్చే భక్తులు మళ్ళీ మళ్ళీ వచ్చేలా నిర్ణయాలు ప్రణాళికలు రూపొంది స్తున్నాను. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు కేతుదోష నివారణ పూజలు,అభిషేకాలకు సంబంధించి పలు సంస్కరణలు చేపట్టనున్నాను. అంతేకాక వచ్చిన ప్రతి భక్తునికి నిత్యాన్న ప్రసాదంలో అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.



మంత్రి సవితను సత్కరిస్తున్న ఆర్యవైశ్యకార్పోరేషన్ చైర్మన్ పారేపల్లి(డూండి) రాకేష్

## ఆర్యవైశ్యుల అభివృద్ధే మా ధ్యేయం

### బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్యవైశ్యుల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్లూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్, డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పారేపల్లి (డూండి)రాకేశ్ నియమితులయ్యారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు కుమారుడైన రాకేష్ సుదీర్ఘకాలం నుంచి టీడీపీ కార్యకర్త,ఆ పార్టీ వాణిజ్య విభాగం అధ్యకుడుగా వ్యవహరించారు.గురువారం రాకేష్ తాడేపల్లిలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యక్రమాలనూ విజయవంతం చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన డూండి రాకేశ్ మంత్రి సవిత అభినందించారు. రాష్ట్రంలో ఆర్య వైశ్యుల అభివృద్ధదికి ఆది నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. 201419 మధ్య ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30కోట్ల మేర నిధులు వెచ్చించారన్నారు. ప్రస్తుత బడ్జెట్ లోనూ రూ.168 కోట్లు కేటాయించారన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలకు క్షేత్ర స్థాయిలోకితీసుకెళ్లాని డూండి రాకేశ్ కు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్సీ అమలు చేయాలంటూ హైకోర్టు ఉద్యోగులు సిఎం చంద్రబాబుకు లేఖ

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీహైకోర్టు ఎంప్లాయూస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారంలేఖ రాశారు. గత ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేసినా... నివేదిక ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, కొత్త పీఆర్సీని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో తమకు మంజూరు చేయాలని తాము కోరుతున్నామని అన్నారు.మెడికల్ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచేలా చూడాలని కోరారు. హైకోర్టు విభజన సమయంలో, తక్కువ వ్యవధిలో, తెలంగాణ నుంచి ఉద్యోగులందరూ కుటుంబాలను విడిచిపెట్టి ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చారని తెలిపారు. వారికి తగిన వసతి కల్పించడంలో చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. హైకోర్టు ఉద్యోగులకు నామమాత్రపు చెల్లింపు ప్రాతిపదికన ఇంటి స్థలాలను కేటాయించడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజువారీ జీవన వ్యయంలో భారీ పెరుగుదల దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న డీఏలను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ సిఎం పవన్‌తో తమిళనాడు తెలుగు ప్రతినిధుల భేటీ



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు

**విజయవాడ.నవంబరు14.ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం ఉదయం భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమిళనాడులో చెన్నై, కోయంబటూరు, కాంచి, మధురై, చెంగల్పట్, మధురై, తిరువళ్ళూరు, తిరుత్తణి ప్రాంతాల్లో తెలుగువారు అధికంగా ఉన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. చెన్నైలో తెలుగు భవనం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జయలలిత గారు ఈ భవనం నిర్మాణానికి అంగీకారం తెలిపారని కాలక్రమంలో ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భవనం నిర్మాణంపై చర్చించాల్సని విజ్ఞప్తి చేశారు. తమ ఫౌండేషన్ తరఫున చేస్తున్న సామాజిక సేవలను, తెలుగు భాష, సంస్కృతుల కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఉప ముఖ్యమంత్రివర్యులు అభినందించారు. ఈ భేటీలో ఫౌండేషన్ ప్రతినిధులు దేవరకొండ రాజు, ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, ఎ.ఎం.మనోజ్, శ్రీమతి ప్రియా శ్రీధర్, బి.రఘునాథ్ పాల్గొన్నారు.

## మండలిలో వైఎస్సార్సీ నేతల తీరుపై మంత్రి లోకేష్ ఆగ్రహం

**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** గత వైసిపి పాలనలో చంద్రబాబు ప్రతిరోజు అసెంబ్లీకి వచ్చారని,నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్‌కాట్ చేశారని విద్య ఐటి శాఖలమంత్రి లోకేష్ పేర్కొన్నారు. శాసనమండలిలోవైసీపీ దుష్ప్రచారం పై ఆగ్రహం వ్యక్తంచేశారు.మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు చంద్రబాబునాయుడు పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడు తున్నారు. చంద్రబాబు హౌస్‌కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తు పెట్టుకోండి మీరు గౌరవ సభ అయిన తర్వాత వస్తాఅన్నారు.నా తల్లిని అవమానించారు.ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులుకూడా అదేవిధంగా పెడుతున్నారు.మీరున్నారా హౌస్‌లో షర్మిల గారిని అవమానిస్తారు.విజయలక్ష్మిగారిని అవమానిస్తారు.నాతల్లిని అవమానిస్తారు.నేను కూడా మాట్లాడవచ్చు కానీ ఏనాడు మేం మాట్లాడలేదు.నా తల్లిని అవమానించారు. గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్‌కాట్‌చేసి బయటకు వెళ్ళారు.మాఎమ్మెల్యేలు ఉన్నారు.వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా...జగన్‌రెడ్డి కకాకుండా 10మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.వారు రాలేదు.మాతల్లిని అవమానిస్తే కూర్చోమంటారా. మాట్లాడవద్దా మేము.మేం మనుషులం కాదా? తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడు తున్నారు.అయితే ఎవరి అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోను తాము సమర్ధించడం లేదని బొత్స అన్నారు.మంత్రి స్పందిస్తూ సమర్థించడం లేదని బొత మాట్లాడుతున్నారు.ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టిక్కెట్లు ఇచ్చారు కదా..అది సమర్ధించడం కాదా? వైసీపీ మండలి పక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్రప్రజలు ఆనాడు చూశారు.అన్ని రికార్డెడ్‌గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్ధిస్తున్నారో నాకు అర్థం

## తిరుమల ఘాట్‌లో బండరాళ్ల భయం

### - జోరు వానొస్తే కొండల్లోంచి జారిపడే ప్రమాదం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎడతెరపి లేకుండా వరుసగా రెండుమూడురోజులు జోరువానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందనే భయం అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భారీ వర్షాలకు కొండల్లోంచి జారిపడిన భారీ బండరాళ్ళ వల్ల ఎవరికీ ప్రాణనష్టంగానీ, ప్రమాదం గానీ తలెత్తకపోయినా ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, భక్తులకు భయం వీడటం లేదు. ఎప్పుడు... ఎక్కడ..... ఎలా కొండలపైనుండి జారిపడుతాయనేది అంచనా వేయలేకపోతున్నారు. పైగా ఇప్పుడు వర్షాకాలం ఆరంభమవడం...ఆపైన బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వరుసగా భారీ వానలు కురుస్తున్నాయి. గత అక్టోబర్‌నెల 13,14,15తేదీల్లో వరుసగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండో ఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడిన విషయం విదితమే. ముందుగానే అప్రమత్తంగా వ్యవహరించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇంజనీరింగ్ అధికారులు. అటవీఅధికారులు ఎప్పటికప్పుడు జారిపడిన మట్టి, బండరాళ్ళను తొలగించారు. ఇలాంటి సందర్భాలు భారీగా నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఎదుర్కోకతప్పడంలేదు. ఇప్పుడు మళ్ళీ అల్పపీడనం ప్రభావంతో రెండురోజులుగా జోరువానలు కురుస్తున్నాయి. ఈ వానలకు కొండల్లోంచి ఎప్పుడు బండరాళ్ళు జారిపడతాయనేది అందరిలోనూ నెలకొన్న సందిగ్ధత,భయం. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్ధకాలంక్రిందటే



ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు. ఇందుకు ప్రత్యామ్నాయం సూచించినా కొంతవరకే పనులు చేపట్టారు. గత ఏడాది కూడా రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్ వేయడం చేశారు. అయినా కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్ధిష్టంగా గుర్తించలేకపోతున్నారు. రెండోఘాట్‌లో అలిపిరి వినాయకస్వామి గుడి దాటిన తరువాత లింకురోడ్డు మధ్య వరకు కొండచరియలు విరిగి పడే ప్రాంతాలను సూచాయప్రాయంగా గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు అందుకు తగ్గట్లు దాదాపు 15కిపైగా అటవీప్రాంతంలో పనులు మొదలుపెట్టారు. ఇవి ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

**-భక్తుల భద్రతపై దృష్టి పెట్టాలి:** శేషాచలంకొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి నాలుగుదశాబ్ధాల క్రిందట రోడ్డుమార్గం నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం ,ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నిర్మించారు. ఇందులో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వరుసగా రెండు,మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో ఎప్పుడు,ఎక్కడ ఎలా కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. అంతేగాక పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి.వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతోబాటు జెఎన్‌టియు ,కేరళ ఇంజనీరింగ్ బృందం పలు దఫాలుగా ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు ,బండరాళ్ళను తొలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలతో 2022 జనవరి,ఫిబ్రవరి నెలల్లోనే రెండోఘాట్‌లో చాలావరకు మరమ్మతులు చేసి ,రాతికట్టడాలతో గోడలను నిర్మించారు. వాటికి అడ్డుగా బలమైన ఇనుపకంచెలను ఏర్పాటుచేశారు. శాశ్వత

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో కేజ్రీవాల్ ఆధ్యాత్మిక అనుభూతి

### - దేశప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్ష



**తిరుమల,నవంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** "ఆప్"కన్వీనర్, ఢిల్లీ మాజీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దంపతులు గురువారం ఉదయం కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. సాంప్రదాయ పదుస్తుల్లో నుదుటిన తిరునామం ధరించి.... ఆలయంలోనికి ప్రవేశిం చిన ఆయన ఆద్యంతం భక్తిభావంతోనే గడిపి ,గోవిందుని దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. బాలలదినోత్సవం రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఢిల్లీప్రజలకు అంతా మంచి జరగాలని, స్వామివారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలేశుని దర్శనం బాగా జరిగిందని, టిటిడి అధికారులు ఏర్పాట్లు బావున్నాయని కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డీకాసుల స్వామికి వజ్రవైఢూర్యాల స్వర్ణవైజయంతి మాల

### - రూ.2కోట్ల విలువైన ఆభరణాలు విరాళం



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏకంగా వజ్రవైడూర్యాలు పొదిగిన స్వర్ణవైజయంతి మాలను భక్తురాలు విరాళంగా అందజేశారు. టిటిడి ధర్మకర్తలమండలి మాజీ ఛైర్మన్, దివంగత డికె ఆదికేశవులు నాయుడు మనవరాలు తేజస్వీ ఈ వైజయంతిమాలను గురువారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఈ మాలను స్వామివారి ఉత్సవమూర్తులకు టిటిడి అధికారులు అలంకరించనున్నారు. స్వామివారిపై భక్తివిశ్వాసాలతో ఈ వైజయంతిమాలను విరాళమిచ్చినట్లు దాత తెలిపారు. ఇదిలా ఉండగా నేడు (శుక్రవారం )ఉదయం తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి కూడా ఈ స్వర్ణ వైజయంతిమాలను మరొకటి విరాళంగా అందించనున్నారు.

## శృంగేరి పీఠాధిపతిని కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్థస్వామిని గురువారం సాయంత్రం తిరుమలలోని మఠంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు కలిశారు. టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమ లకు వచ్చిన మర్యాదపూర్వకంగా విదుశేఖర భారతి తీర్థస్వామికి ఆలయ మర్యాదలతో కలిసి ఆశీర్వచనం అందుకున్నారు. సనాతన ధర్మవ్యాప్తి విస్తృతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై స్వామితో ఛైర్మన్ చర్చించారు.

## శ్రీవారి సేవలో శృంగేరిపీఠం ఉత్తరాధికారి విదుశేఖరభారతి



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి విదుశేఖరబ ారతి స్వామి శిష్యులతో కలిసి దర్శించు కున్నారు. స్వామివారిఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కొండపై జోరువాన

**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం రాత్రి నుండి తిరుమలలో జోరు వర్షం కురిసింది. గురువారం ఉదయం కూడా మోస్తరు వానతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. గత రెండురోజులుగా బలమైన వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు.

## 18న కార్తిక దీపోత్సవం - టిటిడి పరిపాలనభవనం ప్రాంగణం ముస్తాబు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో సోమవారం రోజు టిటిడి పలుచోట్ల కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తొలిసోమవారం 18వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించి భక్తిభావాన్ని చాటనున్నారు. ఇందుకోసం పరిపాలన భవనం ప్రాంగణం వెనుకవైపు మహిళలు కూర్చుని దీపాలు వెలిగించేలా దీపపు దిమ్మెలు, నేతి వత్తులు ఏర్పాటుచేస్తున్నారు. మైదానం మొత్తం తివాచీలు,ఒక్కో దీపపు దిమ్మెవద్ద తులసిమొక్కను ఉంచుతారు. కార్యక్రమం అనంతరం తులసిమొక్కను మహిళలకు అందిస్తారు. వేదికను శోభాయమానంగా పుష్పాలతో, విద్యుత్‌దీపాలతో, వేదిక ఇరువైపులా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సెట్టింగ్‌లు ఏర్పాటుచేస్తున్నారు. పచ్చని అరటిచెట్లు, మామిడితోరణాలు, విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు.


## దుర్గమ్మను దర్శించుకున్న సినీనటుడు సాయిధరమ్‌తేజ్

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు గురువారం నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల



శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఇక బిల్వార్చన సేవను ఈనెల 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు.

# సేవాదళ్ మొదటి అధ్యక్షుడిగా దేశస్వాతంత్ర్యం కోసం నెహ్రూ పోరాటం



## ఫార్మా క్లస్టర్ల విస్తరణను వ్యతిరేకించడం కెటిఆర్ బుద్ధి తక్కువతనం

## ప్రభుత్వం కూల్చే కుట్రలే కానీ, ప్రతిపక్షపాత్ర నిర్వహించని బిఆర్ఎస్

## గాంధీభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** స్వతంత్ర సమరయోధుడు, తొలి భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1923లో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేస్తూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావడానికి ప్రజలను సమీకరించి సత్యా గ్రహం చేయడంతోపాటు దేశాభివృద్ధికి దశాదిశా చూపిన నాయకుడని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో గురువారం భారత రత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలో పంచవర్ష ప్రణాళిక ఏర్పాటుచేసి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు నెహ్రూ అని అన్నారు. ఈ దేశంలో బాక్రానంగల్ నుండి నాగార్జునసాగర్ వరకు అనేక ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, జవహర్‌లాల్‌నెహ్రూకే దక్కుతుం దన్నారు.

పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ ఆదర్శాలను, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ల డానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు, నాయకులు తమ సర్వశక్తులు ధారపోయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు.

కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చని డిప్యూటీ సిఎం అన్నారు. అధికారం కోల్పోయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చ గొడుతున్నారని భట్టివిక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి ప్రభుత్వ వైఫల్యం అంటూ కెటిఆర్ వ్యాఖ్యలు చేస్తుంటాడు, ప్రభుత్వ వైఫల్యం ఏమిటో కేటీఆర్ చెప్పాలి? అని భట్టి నిలదీశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా? ఇంటెగ్రేటెడ్ స్కూళ్లు పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా? ప్రజలకు మంచిచేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ఆయన ప్రశ్నించారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం కెటిఆర్ బుద్ధి తక్కువ తనమని ఆయన అన్నారు. మేం కక్ష రాజకీయాలకు వ్యతిరేకమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన పాత్ర పోషించిందా? ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టింది అని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాలు సమర్థవంతంగా లబ్ధిదారుడికి చేరడానికి వాటి సంఖ్య పెరగాడానికే కుల గణన చేస్తున్నాంఅని డిప్యూటి సిఎం తెలిపారు.

కులగణన చేశామని మాట ఇచ్చాం ఇచ్చిన మాటను చేసి చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కులగణన ఎంతగానో ఉపయోగ పడుతుంది.. దేశానికి తెలంగాణ రోల్‌మోడల్ కాబోతుంది.. అన్ని అంశా లను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశాం, కులగణన విప్లవాత్మక నిర్ణయం చేశామని తెలిపారు.

గాంధీభవన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, మాజీ ఎంపి వి.హనుమంతరావు తదితరులు కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి దుష్ప్రచారం నమ్మవద్దు

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త:** సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేపై బీఆర్ఎస్, బీజేపి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ప్రవాసీ కుటుంబాలను కోరారు. గాంధీ భవన్ లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. సర్వేతో ప్రవాసులకు మరిన్ని సంక్షేమ పథకాలు రూపకల్పన చేస్తామని తెలిపారు. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైలకు మరిన్ని సంక్షేమ పథకాలు రూప కల్పన చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని డా. వినోద్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి తడితరులు పాల్గొన్నారు.


# నెహ్రూకు సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 14:** భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం నాడు జూబ్లీహిల్స్ నివా సంలో వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పిం చారు. నెహ్రూ చిత్ర పటానికి మధు యాష్కీగౌడ్, రోహిన్‌రెడ్డి కూడా నివాళులు అర్పించారు.

# నేటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి అడ్మిషన్లకు ఫైనల్‌ఫేజ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీ ఈటీ)- 2024లో భాగంగా ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేటి(శుక్రవారం) నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 18 వరకు కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకున్న వారికి 19, 20తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వనున్నారు.



# మూసీ నదిని పునరుజ్జీవింప జేయాల్సిందే.. ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 14, ప్రభాతవార్త:** సజీవమైన నది మూసీ నదిని పునరుజ్జీవింప చేయాల్సిందేనని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, మూసీ ప్రక్షాళన పేరిట ఇళ్లను కూల్చరాదని పలువురు మేధావులు, సామాజిక వేత్తలు, సిపిఐ నాయకులు కోరారు. మూసీ పునరుజ్జీవన ప్రక్రియతో ప్రభావితం కానున్న బాధితులతో ముందుగా ప్రభుత్వం చర్చించాలని, బాధితుల బాధలను, సమస్యలను పూర్తిగా మానవీయ కోణంలో పరిష్కారించాలని వారు కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'హైడ్రా కార్యకలాపాలు- మూసీనది ప్రక్షాళన-పేద, మధ్య తరగతి బాధితులకు ప్రత్యామ్నాయం' అనే అంశంపై జరిగిన సదస్సులో వారు ప్రసంగించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మూసి నది పునర్‌జీవానికి సిపిఐ కట్టుబడి ఉందని, ఇదే సమయంలో బాధితులకు సరైన న్యాయం జరగాలనని కోరారు. ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలందరికి ఇక్కడ జీవించే హక్కు ఉందని, స్వచ్ఛమైన గాలి, నీరు, విద్యుత్, విద్య, వైద్యంతో కూడిన సౌకర్యాలతో ఉండాలన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రసంగించారు.

# రాజీవ్‌గాంధీ రిజర్వేషన్ వ్యతిరేకి అంటూ ముద్రవేయడం తగదు

## మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ రిజర్వేషన్ వ్యతిరేకి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముద్ర వేయడం తగదని మాజీ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంత రావు అన్నారు. గాంధీభవన్‌లో విహెచ్ గురువారం విలేఖరులతో మాట్లాడుతూచని పోయిన రాజీవ్ గాంధీ ఇప్పుడు వస్తడాచనిపోయిన రాజీవ్ గాంధీ పై ఇప్పుడు బీజేపీ రాజకీయం ఏంటి?చని పోయిన రాజీవ్ గాంధీ ఇప్పుడు వచ్చి చెప్తడా? ఆయన పై ఇలా దుష్ప్రచారం చేయడం సరికాదని ఆయన అన్నారను. సామాజిక న్యాయం కోసం కృషిచేస్తున్న రాహుల్ గాంధీ కూడా రిజర్వేషన్ కు వ్యతిరేకం అని మోడీ అంటున్నాడని ఆయన అన్నారు. అసలు మోడీ ఓబీసీ నాయకుడి గా రిజర్వేషన్ల కు అనుకూలమా? వ్యతిరేకమా చెప్పాలిప్రధాన మంత్రి స్థాయికి దిగజారి మోడీ మాట్లాడుతుండు అని విహెచ్ విమర్శించారు. మీ బీజేపీ కుల గణనకు, రిజర్వేషన్లకు అనుకూలమా? వ్యతిరేకమా బీజేపీ నాయకులు మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. కులగణన సరిగా జరగట్లేదని నాదెండ్ల భాస్కర్‌రావు అంటున్నారని, ఆయన అగ్రకులాల నాయకుడు అందుకే అలా మాట్లాతు న్నారన్నారు.

# రోడ్ల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తాం

## మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జహీరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితదితరులు

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాడైన రోడ్లతోపాటు కొత్తగా నిర్మించబోయే రోడ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి అన్ని రోడ్లను బిటి రోడ్లుగా మారు స్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మహా రాష్ట్రలో ఎన్నికల ప్రచా రంలో పాల్గొనేం దుకు వెళుతూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో సెట్విన్ కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ ఎస్ గిరి ధర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి నాలుగు లైన్‌ల బిటి రోడ్డును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయిం చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో 10 యేళ్లలో రోడ్లను అభివృద్ధి చేసిన పాపానపోలేదని బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథకు వేలాది కోట్లు ఖర్చుచేసి కమీషన్లు దండు కున్నారని ఆరోపించారు. అప్పట్లో చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికి ప్రతి నెల వేలాది కోట్లు చెల్లిస్తున్నామని దుయ్యబట్టారు. 10 యేళ్ల కాలంలో వందేళ్ల విధ్వంసం బిఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముందుగా అత్యవసరమైన రోడ్లను మొదటిదశలో పూర్తి చేస్తామన్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలో చిరాగ్‌పల్లి నుంచి మన్నాపూర్ వరకు 15 కోట్లతో, ఎల్గోయి నుంచి జహీరాబాద్‌కు 30 కోట్లతో, అసద్‌గంజ్ నుంచి జాతీయరహదారి వరకు 25 కోట్లతో బిటి రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. రెండో దశలో జహీరాబాద్ యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌ను 25 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# కెసిఆర్, కెటిఆర్‌కు రాజభోగాల ఆకలి తీరలేదు

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పదేళ్ళపాటు అధికారంలో ఉన్న కెసిఆర్ కెటిఆర్ లకు రాజభోగాల ఆకలి ఇంకా తీరలేదని అందుకే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనినీ వక్రీకరించి బిఆర్ఎస్ సోషల్ మీడియా చూపిస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఏదైనా ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయాదలచుకుంటే ఏనాడైనా గ్రామసభలు నిర్వ హించారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులపై కూడా దాడులు చేయించారని ఇప్పుడు అదే రైతులను రెచ్చగొట్టి కలెక్టర్ అధికారులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్,హరీష్ రావు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పాలన బాగుందని అందరూ అంటున్నారని ఆయన కితాబు ఇచ్చుకున్నారు. ప్రజలకు రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి నష్టం చేయడం లేదు. మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద,రేవంత్‌రెడ్డి మీద బిఆర్ఎస్ నేతలు బురద చల్లుతున్నారు. ప్రభుత్వం మీద అబద్ధాలను నిరంతరం ప్రచారం చేస్తున్నారు.. మీరు మీ పాలనలో పోలీస్‌లతో కొట్టించి మల్లన్న సాగర్ కోసం భూములను గుంజుకోలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కంపెనీలు రాకుండా బిఆర్ఎస్ వాళ్ళు అడ్డు పడుతున్నారని ఆవేదన చెందారు. మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పులు చూస్తే మాకు నిద్ర పట్టడం లేదు మొత్తం సంపాదన వడ్డీలకు సరిపోతున్నదని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. కేటీఆర్ నాజూకు లీడర్ కావడంతో రేవంత్ రెడ్డి చేస్తున్న పొలిటికల్ అటాకింగ్‌కు తట్టుకోలేక పోతున్నారు, కేటీఆర్ డిప్రెషన్‌లో ఉన్నారు అందుకే ఆయన ఏం చేస్తున్నాడో ఏం మాట్లాడుతున్నాడో తెలియడంలేదు.

# ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య

## అమ్మానాన్న.. నాకు బతకాలని లేదని సూసైడ్‌నోట్

**హైదరాబాద్ (నిజాంపేట), నవంబరు 14, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మానాన్న నేను చేసింది తప్పు కానీ తప్పులేదు. నాన్న అమ్మని చెల్లిని చెల్లిని జాగ్రత్తగా చూసుకోవాలి. నాకు బ్రతకాలనిలేదు. నాతో కావట్లేదని నేను ఇక భరించలేను నాతో మీకు ఎలాంటి సమస్య లేకుండా చనిపోతున్నానని రాసిని సూసైడ్‌నోట్ పోలీసులు గుర్తించారు. శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లాకు చెందిన రాజు, రాధిక దంపతుల కుమారుడు



జశ్వంత్‌గౌడ్ (ఫైల్)

జశ్వంత్‌గౌడ్(14) శ్రీచైతన్య కళాశాల నిజాంపేట్ ఇంటర్ బైపిసి ఫస్టియర్ చదువుతున్నాడు. గురువారం తెల్ల వారు జామున బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న కళాశాల సిబ్బంది, అధ్యాపకుల సమాచారం మేరకు బాచుపల్లి పోలీ సులు అక్కడికి చేరుకొని దగ్గరలోని హోలిస్టిక్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిం చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సమా చారం అందుకున్న విద్యార్థి సంఘాలు, కళాశాల ముందు ఆందోళన నిర్వహించారు. బాచుపల్లి సిఐ ఉపేందర్ రావు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# జైలులో ఉన్నవారిని విడిపిస్తాం

## కెటిఆర్‌ను అరెస్టు చేయడానికి ప్రయత్నం : మాజీమంత్రి సబిత

**పరిగి, నవంబరు 14, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి కేసులో పరిగి సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితులను గురు వారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కలిశారు.

అనంతరం నింది తుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అందర్నీ విడిపించి, బెయిల్ వచ్చేలా బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని హామీ ఇచ్చారు.. రిమాండ్ లో ఉన్న నిందితులు ,కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా బిఆర్ఎస్ పార్టీ నేతలపై కేసులు పెట్టారన్నారు. కెటీఆర్‌ను అరెస్టు చేసే విధంగా కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అక్రమంగా కేసులో ఇరికించారని అన్నారు.

# రైతులకు అండగా సహకార సంఘాలు

## దేశానికి ఇటు రైతు, అటు సైనికుడు కీలకం

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

## శామీర్‌పేటలో మొదలైన 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు



శామీర్‌పేటలో అఖిల భారత సహకార వారోత్స వాలు ప్రారంభించి మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, పాల్గొన్న రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట,(మేడ్చల్‌జిల్లా ప్రతినిధి), నవంబరు 14, ప్రభాతవార్త:** సహకార శక్తి మహా గొప్పదని, సహ కార సంఘాలు రైతులకు అండగా ఉంటాయని, దేశానికి ఇటు రైతు (జైకిసాన్), అటు సైనికుడు (జై జవాన్) కీలకమని, ప్రపంచంలో భారత్ ఐదవ ఆర్థిక దేశంగా నిలిచి మూడవ ఆర్థిక దేశంగ రాణించటానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను రాష్ట్ర స్థాయిలో జ్యోతి వెలిగించి ఎంపి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ముందుగా అఖిల భారత సహకార వారోత్స వాలను పురస్కరించుకుని జెండాను ఆయన ఆవిష్కరించారు. ఆ తరు వాత వివిధ సహకార సంఘాల సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. వారోత్స వాలను పురస్కరించుకుని సహకార గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగ సహకార వారో త్సవాలను ప్రా రంభించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలో ఆర్థికం కోసం సహకార సంఘాలు ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. పూర్వం సహకార సంఘాలు రైతులకు బాసటగా నిలిచాయని, నాటి నుంచి కూడ గ్రామాలలో రైతులకు సహకార సంఘాలు దోహదపడు తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అనేక మార్పులు వచ్చినట్లు, భారత్ 11వ ఆర్థిక దేశంగా ఉండి ప్రస్తుతం 5వ ఆర్థిక దేశంగా రాణించి 3వ దేశంగ రాణించటానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి, హార్టికల్చర్ సాగుకు రైతులు సహకార సంఘాల ద్వారా రుణ సదుపాయం పొంది దేశానికి అన్నదాతలుగా రైతులు నిలుస్తున్నారని అన్నారు. రైతులకు పెట్టుబడి కీలకమని సహకార సంఘాలు దోహదకారిగ నిలుస్తాయని, సహకార సంఘాల బలోపేతం కావటానికి సంకల్పంతోనే సాధ్యమని, శామీర్‌పేట వ్యవసాయదారులు సేవా సహకార సంఘం పురోభివృద్ధిలో చైర్మన్, పాలకవర్గం కృషి ప్రశంసనీయమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. సహకార సంఘం మరింత పురోభి వృద్ధికి, విస్తరణకు చైర్మన్ మధుకర్‌రెడ్డి కోరిన విధంగ కేంద్ర హోం,సహకార శాఖల మంత్రి అమిత్‌షా ద్వారా సహకార సంఘాన్ని మరింత అభివృద్ధికి, విస్తరణకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎంపి ఈటల చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సహకార వ్యవస్థ పటిష్టం కావాలంటే వ్యవసాయ రుణాలతోపాటు వ్యాపార రంగంలోనూ రుణాలు ఇస్తూ ఆదాయాన్ని పెంచుకోవటానికి ప్రయత్నించాలన్నారు.



# మరో వందేళ్లు మనగలిగేలా వేములవాడ దేవాలయం అభివృద్ధి

## 16 కిలోల బంగారం, రూ.6 కోట్ల నిధులతో తాపడం పనులు

## మాస్టర్ ప్లాన్, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** మరో వందేళ్ల పాటు మనగలిగేలా వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర అటవీ. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. త్వరలో 16 కిలోల బంగారం, రూ.6 కోట్ల నిధులతో విమాన గోపురానికి బంగారు తాపడం పనులు చేపడతామని తెలిపారు. గురువారం తెలంగాణ సచివాలయంలో వేములవాడ దేవాలయ మాస్టర్ ప్లాన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలసి వేములవాడ దేవాలయం మాస్టర్‌ప్లాన్, అభి వృద్ధి కార్యకలాపాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో దేవాలయాల అభి వృద్ధికి ఇచ్చే ప్రాధాన్యత ఆగమశాస్త్ర ప్రకారం పూజా కార్యక్రమాలు కైంకర్యాలు చేపట్టేందుకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. దేవాలయ మాస్టర్‌ప్లాన్‌ను కన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి పీపీటి ద్వారా మంత్రులు, అధికారులకు వివరించారు. ప్రధాన దేవాలయం పార్కింగ్, ధర్మగుండం, వేదపాఠశాల, భక్తుల క్యూలైన్లు, బిల్వవనం, పారిశుధ్య నిర్వహణకు సౌకర్యాలు, కోనేరు, వసతిగృహాలు, అన్నదాన సత్రం మొదలైన అంశాలను మంత్రి సురేఖకు సోదాహరణంగా వివరించారు. సీఎం రేవంత్ రెడ్డిని సంప్రదించి వేములవాడ దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను ముందుకు తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. విమాన గోపురం 3200 చదరపు అడుగులు ఉన్నట్లు ఈవో వినోద్ మంత్రికి తెలిపారు. బంగారు గోపురం తాపడం పనులకు 16 కిలోల బంగారం అవసరం కాగా, దేవాలయం వద్ద 59 కిలోల బంగారం ఉన్నట్లు ఈవో వివరించారు. బంగారు తాపడం పనులకు రూ.6 కోట్లు ఖర్చవుతుందని తెలపగా, త్వరలో ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పనులను ప్రారంభిస్తామని చెప్పారు.



కౌండిన్య మహర్షి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో డా. వట్టికూటి రామారావుగౌడ్

# కౌండిన్య మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఒయులో ఘనంగా జయంతి వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 14, ప్రభాతవార్త:** గౌడకుల మూలపురుషుడు కౌండిన్య మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డా. వట్టికూటి రామారావుగౌడ్ ఆద్వర్యంలో గురువారం ఒయులో గౌడ కుల మూలపురుషుడు కౌండిన్య మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీనివాస్‌గౌడ్ మహర్షి చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కౌండిన్య మహర్షి భారీ విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రకృతితో పాటు మానవ, వృక్ష, జంతు, జాతులను సంరింక్షించిన గొప్ప మహాను భావుడు కౌండిన్య మహర్షి అని కొనియాడారు. ఏపీలో ఆయన పేరుమీద ఆశ్రమం, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు న్నాయన్నారు. దేశవ్యాప్తంగా కౌండిన్య వారసులు పర్యావరణ రక్షణకై, ప్రజారక్షణకై నిరంతరం పోరాడాలని కోరారు.ఆయన జీవిత చరిత్రపు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డా. వట్టికూటి రామారావుడౌడ్ రచించిన గౌడ కులదైవాల చరిత్ర పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జైగౌడ్ ఉద్యమ నాయకులు సత్యంగౌడ్, గుండ్రాతి నారాయణ గౌడ్, బండి సాయన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టురట్టు

## ఆరుగురు నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 14, ప్రభాతవార్త:** పలురకాల డాక్యుమెంట్‌లను సృష్టించడం, సంతకాల ఫోర్జరీ, ఆధార్‌కార్డుల అన ధికార మార్పిడి తదితర నేరాల విషయాన్ని నగర పోలీసులు గుట్టరట్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికిందరాబాద్ కవాడిగూడలో నివశించే యెల్లం రాజ్‌కుమార్, అతని సిబ్బంది విజయలక్ష్మి, పల్లవి తదితరులతో పదేళ్ల నుంచి ప్యాట్నీలో ఆర్ఎస్ ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని నడుపు తున్నాడు. ముందుగా ముద్రించిన జనన ధృవీకరణ పత్రాలఫారమ్‌లను ఉపయోగించి ఆధార్ కార్డులో చిరునామాల మార్పు చేస్తాడు. మరో నిందితుడు మహబూబ్ సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్ వర్కర్. అతను ఆర్ఎస్ ఆన్‌లైన్ సేవల కోసం అనధికారికంగా తన సేవలను ఉపయోగించి డబ్బులు సంపాదించేవాడు. ఈ ముఠాలో విజయలక్ష్మి, పల్లవిలు ఆన్‌లైన్ సెంట ర్‌లో పనిచేస్తూ నకిలీ పత్రాలు తయారుచేయడంలోనూ, నకిలీ సంతకాలు పెట్టడంలోనూ నిందితుడికి సహకరించేవారు. మరో ముఠా సభ్యుడు బండి శంకర్ పాస్‌పోర్ట్ ఏజంట్‌గా పనిచేసేవాడు. మరో నిందితుడు గిరిరాజ్ అనిల్‌కుమార్ జీహెచ్ఎంసీ సికిందబాద్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉన్నాడు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు,మహంకాళి పోలీసులతో కలసి నకిలీ ముఠా గుట్టురట్టు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.


# డిసెంబరు 2, 3 తేదీల్లో కాంగ్రెస్ బహిరంగసభ

## రాహుల్, మలికార్జునఖర్గేలకు ఆహ్వానం

**హైదరాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందర్భంగా ప్రజలకు గత సంవత్సరకాలంగా కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు, అభివృద్ధిని వివరించి వారిని చైతన్యపరచడానికి డిసెంబరు 2, 3 తేదీల్లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడానికి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ సన్నాహాలు చేస్తున్నది. గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొలువుదీరింది. కార్తీకపౌర్ణమి రోజు నుంచే తొలియాడాది సంబరాలు జరుపుకొనేందుకు టిపిసిసి సన్నాహాలు చేపట్టనున్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి సంవత్సరం విజయోత్సవాలు జరుపాలని దీనికి రాహుల్‌గాంధీని, మల్లికార్జున ఖర్గేను కూడా ఆహ్వానించాలన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్ రిలీజ్

హీరో వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి మచ్ సెలబ్రేటెడ్ కాంబినేషన్‌లో సంక్రాంతికి వస్తున్నాం 2025లో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. హైలీ సక్సెస్‌ఫుల్ కోలబరేషన్‌లో వస్తున్న ఈ చిత్రం ఫ్రెష్ నెరేటివ్‌తో అద్భుతంగా ఉంటుందని హామీ ఇస్తోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. 18 ఏళ్ల తర్వాత విక్టరీ వెంకటేష్, రమణ గోగుల కాంబో మళ్లీ వస్తోంది. బ్లాక్‌బస్టర్ లక్ష్మి కోసం వెంకటేష్‌తో కలిసి పనిచేసిన రమణ గోగుల సంక్రాంతికి వస్తున్నాం ఫస్ట్ సింగిల్‌కి తన వాయిస్‌ని అందించారు. ఇది వీడియో ద్వారా రివిల్ చేశారు. రెగ్యులర్ ప్లేబ్యాక్ సింగర్‌గా



కాకుండా పెక్యులర్ వాయిస్‌తో పాట పాడాలని సూచించిన దర్శకుడు అనిల్ రావిపూడి, చాలా పరిశీలన తర్వాత, వారు భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన, భాస్కరభట్ల రాసిన గోదారి గట్టుమీద ట్రాక్‌కి తన వాయిస్ అందించడానికి వెటరన్‌రమణ గోగులని ఎంపికచేశారు. ఈ పాటను త్వరలో విడుదల చేయనున్నారు. రమణ గోగుల ప్రత్యేకమైన వాయిస్‌తో ఇది మూవీకి ఎక్స్‌ట్రా మ్యాజిక్‌ను యాడ్ చేయడం ఖాయం. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి.

# 'తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా' ప్రారంభం

నివాస్, అమిత శ్రీ జంటగా నటిస్తున్న సినిమా 'తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా'. ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో 30ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘు బాబు, భరద్వాజ్, ఖయ్యూం నటిస్తున్నారు. తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా చిత్రాన్ని చెన్నా క్రియేషన్స్ బ్యానర్‌పై శరత్ చెన్నా నిర్మిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు వెంకటేష్ వీరవరపు రూపొందిస్తున్నారు. ఈ సినిమా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నటుడు రఘుబాబు క్లాప్ నివ్వగా, సంగీత దర్శకులు ఆర్ పి పట్నాయక్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భగా నటుడు పృథ్వీ మాట్లాడుతూ మంచి కథ, కథనాలతో తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా మీ ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో ఒక ఇంట్రెస్టింగ్ రోల్ చేశాను. ఈ పాత్రకు ఎవరు సరిపోతారో వాళ్లనే పర్ఫెక్ట్‌గా కాస్టింగ్ చేశారు. నిర్మాత శరత్ చెన్నా గారు బాగా చదువుకున్న వ్యక్తి. ఎంతో ప్యాషన్‌తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. అలాగే దర్శకుడు వెంకటేష్ ఈ మూవీని అనేక ఇంట్రెస్టింగ్ ట్విస్టులతో ఎంటర్ టైనింగ్‌గా రూపొందిస్తున్నాడు. కొత్త హీరో నివాస్, హీరోయిన్ అమిత శ్రీకి నా బెస్ట్ విశెస్ తెలియజేస్తున్నాఅన్నారు. దర్శకుడు వెంకటేశ్ వీరవరపు మాట్లాడుతూ తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్ టైనర్‌గా ఉంటుంది. 30 ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘు బాబుకీ రోల్స్ చేస్తున్నారు. ఈ నెల 18వతేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్తున్నాం. మాకు ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్న మా ప్రొడ్యూసర్ శరత్‌కి, పృథ్వీకి, మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్‌కి థ్యాంక్స్. మేమంతా అజయ్ పట్నాయక్ టీమ్ అని చెప్పుకోవడానికి సంతోషిస్తున్నాం. అన్నారు. హీరోయిన్ అమిత శ్రీ మాట్లాడుతూ తెలియదు,గుర్తులేదు, మర్చిపోయా సినిమాతో హీరోయిన్‌గా మీ ముందుకు వస్తుండటం సంతోషంగాఉంది. నాయికగా ఇది నాఫస్ట్ మూవీ. తొలి చిత్రంతోనే మంచి అవకాశం కల్పించిన నిర్మాత శరత్ కి, దర్శకుడు వెంకటేష్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. హీరో నివాస్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన గెస్టులు రఘుబాబు, పృథ్వీగారు, ఆర్పీ పట్నాయక్‌కి థ్యాంక్స్. మంచి వినోదాత్మక చిత్రమిది. మీ అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది. ఈ



సినిమాతో హీరోగా పరిచయం కావడం ఆనందంగా ఉంది అన్నారు. నటుడు భరద్వాజ్ మాట్లాడుతూ తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా స్లాప్ స్టిక్ కామెడీతో ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు మా దర్శకుడు వెంకటేష్. మూవీ కోసం మేమంతా టీమ్ వర్క్ చేస్తున్నాం. తప్పకుండా సినిమా మీ ఆదరణ పొందుతుంది. 30 ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘు బాబుతో కలిసి నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. అన్నారు. నిర్మాత శరత్ బాబు మాట్లాడుతూ తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా సినిమా పేరులో గుర్తులేదు ఉందిగానీ సినిమా మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది.

# 29న 'ఉక్కు సత్యాగ్రహం'



విశాఖ ఉక్కు తెలుగు వారిహక్కు నినాదంతో దర్శక,నిర్మాత, హీరో, జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, ఉక్కు సత్యాగ్రహం. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఇప్పుడు ఈ సినిమాని ఈ నెల 29న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శక, నిర్మాత, కథానాయకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా, ప్రజా యుద్ధనౌక, విప్లవ కవిగద్దర్ అన్న నటించిన ఆఖరి చిత్రంగా ఉక్కు సత్యాగ్రహం అనే సినిమాను నిర్మించాను. ఈసినిమాలో విశాఖపట్నంస్టీల్ ప్లాంట్‌లోని అన్ని కార్మికసంఘాలు, సంఘ నాయకులు, భూ నిర్వాసితులు నటించారు. కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సినిమాను నిర్మించామని సెన్సార్ లేట్‌అవ్వడం వల్ల మరియు గద్దర్ మరణం వలన ఈ సినిమా ఇన్ని రోజులు వాయిదాపడింది. కానీ ఇప్పుడు ఈ సినిమా సెన్సార్ పూర్తిచేసుకుని 300కుపైగాథియేటర్లలో ఈనెల 29న బ్రహ్మాండంగా విడుదలచేస్తున్నాం. ఈకాలంలో విప్లవానికి సంబంధించిన సినిమాలు తీయడం చాలా కష్టం. సెన్సార్ ఆపేస్తారు సినిమాని విడుదలకుండా ప్రయత్నాలు చేస్తారు.

# 23 నుంచి 'ది రానా దగ్గుబాటి షో'

భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో తన మొదటి టాక్ షో ది రానా దగ్గుబాటి షో నవంబర్ 23 నుండి ప్రారంభమవుతుందని ప్రకటించింది. రానా దగ్గుబాటి స్వయంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ హోస్ట్ చేస్తున్న ఈ ఎనిమిది ఎపిసోడ్ సిరీస్‌లో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొంటారు. దుల్కర్ సల్మాన్, నాగచైతన్య, నానీ, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అనేక మంది ప్రత్యేక అతిథులు ఇందులో ఉంటారు. సన్నిహిత సంభాషణలు, సరదా చలోక్తులతో సాగే ఈ సిరీస్ ద్వారా వారు తెలియని కోణాలను రానా ఆవిష్కరిస్తారు. భారతదేశం సహ ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి ది రానా దగ్గుబాటి షో ప్రైమ్ వీడియోలో ప్రత్యేకంగా విడుదల కానుంది. ప్రతీ శనివారం కొత్త ఎపిసోడ్ ఆస్వాదించవచ్చు. ఫిల్టర్ చేయని సంభాషణలు, సెలబ్రిటీల గురించి తెలియని కోణాలతో సెలబ్రటీ టాక్ షోకు కొత్తదనాన్ని తీసుకురానుంది ది రానా దగ్గుబాటి షో. తనతో పాటు తన అతిథుల్లోని సరదా కోణాన్ని బహిర్గతం చేయనున్న రానా, వెండితెరకు ఆవల వారి ఫన్ యాక్టివిటీస్, వారి పాషనేట్ హాబీస్, వారి వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫ్యాన్స్‌కు తెలియని, ఈ ప్రపంచం వినని విషయాలు ఈ షో ద్వారా తెలియజేయనున్నారు. ఎక్స్ ట్రార్డినరీగా ఉండే ది రానా దగ్గుబాటి షోలో మైమరపింపజేసే సంభాషణలు, ఆకట్టుకునే యాక్టివిటీస్‌తో రానానే కాదు ఈ షోకు వచ్చే ఆయన అతిథులు కూడా పూర్తిగా లీనమైపోతారు. పరిశ్రమలో కొందరు ప్రముఖ వ్యక్తుల గురించిన ఎవరికీ తెలియని విషయాలు ప్రేక్షకులు, అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తాయి. అతిథులు తమ సంకోచాలు విడిచిపెట్టి అభిమానులతో పూర్తిగా కనెక్ట్‌అయ్యే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ షోలో రానా సృష్టిస్తారు అని తెలిపారు ప్రైమ్ వీడియో ఇండియా ఒరిజినల్స్ హెడ్ నిఖిల్ మధోక్ అన్నారు. సెలబ్రిటీల వ్యక్తిత్వానికి సంబంధించిన ఒక ప్రత్యేక కోణాన్ని ది రానా దగ్గుబాటి షో చూపుతుంది. ఇలాంటి కార్యక్రమం ద్వారా విశిష్ఠ అతిథులు, వారి అభిమానుల మధ్య అంతరాన్ని పూడ్చేందుకు అతిథి సత్కారాల్లో ట్యాలెంటెడ్ రానా దగ్గుబాటిని మించి ఇంకా ఎవరు ఉంటారు. సక్సెస్ ఫుల్ దూతను ఆధారంగా చేసుకొని తెలుగు ప్రేక్షకులకు అద్భుతమైన కంటెంట్ అందించేందుకు ప్రైమ్ వీడియో కట్టుబడి ఉంది. ఈ షో ద్వారా కొత్త జొనర్ కంటెంట్‌తో ఆకట్టుకునే, కట్టిపడేసే వినోదాన్ని అందిస్తున్నందుకు మాకు చాలా ఉత్సాహంగా ఉంది అన్నారు. ఈ షో హోస్ట్, క్రియేటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, నచ్చిన సెలబ్రిటీల గురించి తెలుసుకునేందుకు చాలా కాలంగా టాక్ షోస్ అలరిస్తున్నాయి. కాని, మేము ఆ స్క్రిప్ట్ తిరగరాస్తున్నాం. ఆ స్టార్స్ నిజజీవితానికి సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు మా షో ఒక బ్యాక్‌స్టే పాస్‌లాంటింది. వీరిలో చాలా మంది నా స్నేహితులు, కలీగ్స్ ఉన్నారు. హాయిగా ఉండండి, ఎటువంటి ఫిల్టర్స్ వుండవు, ఊహించని విషయాలు ఎన్నో బయటపడతాయి. మీరు మెచ్చిన ఐకాన్స్ టీ తాగుతూ, వారు చెప్పే విషయాలు మిమ్మల్ని అలరిస్తాయి. నాకు చాలా ఉత్సాహంగా ఉంది.






# 'నయన్' స్పెషల్ ఫోటోషూట్

విఘ్నేష్ శివన్.. సరోగసీ కిడ్స్‌తో నయన్ ఎంతో ఆనందంగా కాలాన్ని గడుపుతోంది. నయన్ ఏం చేసినా అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తుం టుంది. అవన్నీ వైరల్‌గా మారుతూనే ఉన్నాయి. తాజాగా నయన్ ఓ స్పెషల్ ఫోటోషూట్‌ని ఇంటర్నెట్‌లో షేర్ చేసింది. ఈ ఫోటో గ్రాఫ్స్‌లో నయనతార ఎంతో నేచురల్‌గా అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఎంపిక చేసుకున్న దుస్తులు, ఎక్స్‌ప్రెషన్స్, ఫోటోగ్రఫీ థీమ్ ప్రతిదీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా నయనతార అందాల్ని ఎలివేట్ చేసేలా క్లిక్ చేసిన స్పెషల్ స్నాప్ సినీసెలబ్స్‌లో ఆసక్తిని కలిగిస్తుంది. గోవాలో బన్నీ ఎవరికోసం మందుకొన్నారు. అక్కడ రివీల్ నయన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. కుముద ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. మన్నాగట్టి, డియర్ స్టూడెంట్స్ (మలయాళం), తని ఒరువన్ 2, మూకుతి అమ్మన్ 2 వంటి చిత్రాలలో నటిస్తోంది. జయం రవి సరసన నటించాల్సిన తని ఒరువన్ 2 చాలా ఆలస్యమైన సంగతి తెలిసిందే.



# ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ 'వికటకవి'

డిఫరెంట్ కంటెంట్‌తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ జీ5. ఈ మాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ వికటకవి నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌ను తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. బ్లాక్ బస్టర్ వెబ్‌సిరీస్ సర్వం శక్తిమయంను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే కావటం విశేషం. ఈ పీరియాడిక్ సిరీస్ గురించి దర్శకుడు ప్రదీప్ మద్దాలి ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు.

**వికటకవి ప్రయాణం ఎలా మొదలైంది?** ప్రశాంత్ వర్మగారితో అ!, కల్కి సినిమాలకు వర్క్ చేసిన రైటర్ తేజ దేశ్‌రాజ్ రాసుకున్న కథ. తను నాకు మంచి స్నేహితుడు. జీ5 వారికి కథను వినిపించి సిరీస్‌ను చేయటానికి ఒప్పించి అన్నీ సిద్ధం చేసుకున్నారాయన. సిరీస్‌ను రూపొందించటానికి జీ5 టీమ్ హీరోలను, దర్శకులను కొంతమందితో చర్చలు జరుపుతున్నారు. ఆ సమయంలో తేజ, నేను ఓసారి కలుసుకున్నప్పుడు వికటకవి సిరీస్ గురించి చెప్పి.. నువ్వు డైరెక్ట్ చేస్తావా! అని అడిగారు. నేను కథ విన్నాను. నాకు చాలా చాలెంజింగ్‌గా అనిపించింది. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ రామ్ తాళ్లూరిగారు, జీ5 టీమ్ ఓ బడ్జెట్ చెప్పి అందులోనే కంప్లీట్ చేయగలవా? అన్నారు. నేను అంగీకరించాను. అక్కడి నుంచి వికటకవితో నా ప్రయాణం ప్రారంభమైంది.




**పీరియాడిక్ జోనర్‌లో సిరీస్‌ను చేయటం ఎలాంటి ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చింది?** వికటకవి తరహా పీరియాడిక్ సిరీస్ చేయటం డైరెక్టర్‌గా నాకు మంచి ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చింది. నాతో పాటు నా టీమ్‌కి కూడా వర్క్ పరంగా డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చిన కంటెంట్ ఇది. ఎందుకంటే కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. కథంతా 1940, 1970 కాలాల్లో జరుగుతుంది.

**పీరియాడిక్ కాన్సెప్ట్‌తో సిరీస్‌ను తెరకెక్కించటం అనేది దర్శకుడి గా మీకు ఎలా చాలెంజింగ్ అనిపించింది?** పీరియాడిక్ కాన్సెప్ట్‌తో సిరీస్ లేదా సినిమాను తెరకెక్కించటం అనేది ప్రతీ టెక్నీషియన్‌కి ఎంతో ఛాలెంజింగ్ విషయం. ప్రతీ చిన్న విషయాన్ని చాలా జాగ్రత్తగా గమనించాలి. కంటెంట్‌ను ఎలా తెరకెక్కించాలనుకుంటున్నా మో దాన్ని తెరపైకి తీసుకురావటం అనేది పెద్ద ఛాలెం జింగ్ విషయం.

**మేకింగ్‌లో సినిమాటోగ్రాఫర్ వర్కింగ్ స్టైల్ గురించి చెప్పండి?** వికటకవి సిరీస్‌కు షోయబ్ అనే సినిమాటోగ్రాఫర్ వర్క్ చేశారు. తను ఓ ప్రాజెక్ట్ చేశాడు. మూడు వందలకు పైగా పంజాబీ సాంగ్స్‌కి వర్క్ చేశారు. తనని ఈ ప్రాజెక్ట్‌కి తీసుకొద్దామని అనుకు న్నప్పుడు చాలా మంది షాక్ అయ్యారు.

**వికటకవి సిరీస్ కోసం ఎన్ని సెట్స్ వేశా రు?** సిరీస్‌లో చూపించిన ప్యాలెస్ సెట్.. అలాగే అవసరమైన చోట మాత్రమే విఎఫ్ఎక్స్ వర్క్ ఉపయోగించాం. రామోజీ ఫిల్మ్ సిటీ, అల్యూ మినియం ఫ్యాక్టరీ వంటి చోట్ల లోకేషన్స్‌లోనే చిత్రీకరించాం. అయితే ఉన్న లోకేషన్స్‌ను కథకు తగ్గట్టు మార్చుకున్నాం.

# 'టర్నింగ్ పాయింట్' ఫస్ట్‌లుక్

వైవిధ్యమైన కథలతో ఆకట్టుకునే కథానాయకుడు త్రిగుణ్ (అదిత్ అరుణ్) హీరోగా, హెబ్బాపటేల్, ఇషాచావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా స్వాతి సినిమాస్ పతాకంపై సురేష్‌దత్తి నిర్మిస్తున్న చిత్రం టర్నింగ్ పాయింట్. ఈ చిత్రానికి కుహన్ నాయుడు దర్శకుడు. గురువారం ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సెన్సేషనల్ మాస్ స్టార్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, దర్శకుడు విజయ్ కనకమేడల విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌కు సస్పెన్స్‌తో పాటు మాస్ అంశాలను జోడించి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను బెల్లంకొండ సాయి శ్రీనివాస్, విజయ్ విడుదల చేయడం ఎంతో సంతోషంగా వుంది. వాళ్లు అందించిన సప్పోర్ట్ మరువలేనిది. త్వరలోనే చిత్రం టీజర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. తప్పకుండా టర్నింగ్ పాయింట్ చిత్రం మా టీమ్ అందరికి కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని ఆశిస్తున్నాను. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రంలో అలరించే అంశాలు చాలా వున్నాయి అన్నారు. దర్శకుడు కుహన్ నాయుడు మాట్లాడుతూ మాస్ సన్సేషనల్ స్టార్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో పాటు విజయ్ కనకమేడల మా చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా వుంది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. చిత్రంలోని ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా అలరించే విధంగా వుంటాయి. మర్డర్ మిస్టరీకి సంబంధించిన సస్పెన్స్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంగేజ్ చేస్తాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. త్వరలోనే టీజర్‌ను కూడా విడుదల చేస్తాం అన్నారు. త్రిగుణ్ (అదిత్ అరుణ్), హెబ్బా పటేల్, ఇషా చావ్లా, వర్షిణి, రాశి, చమ్మక్ చంద్ర, రంగస్థలం మహేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఫైట్స్: రామకృష్ణ, మల్లేష్, ఎడిటర్: నాగిరెడ్డి, సంగీతం: ఆర్.ఆర్.ధ్రువన్, కెమెరా: గరుడ వేగ అంజి, లైన్ ప్రొడ్యూసర్: కుమార్ కోట, కోప్రొడ్యూసర్స్: నందిపాటి ఉదయభాను, ఎం.ఫణి భూషణ్ కుమార్, జీఆర్ మీనాక్షి, ప్రొడక్షన్ డిజైనర్: అలిజాల పాండు, ప్రొడక్షన్ మేనేజర్: రవి ఓలేటి, నిర్మాత: సురేష్ దత్తి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కుహన్ నాయుడు.



# 'మట్కా'లో డిఫరెంట్ క్యారెక్టర్ చేశా..

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్‌ఎవైటెడ్ మూవీ మట్కా. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీలిగి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న మట్కా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**దీపావళికి లక్కీ భాస్కర్‌తో సూపర్ హిట్ కొట్టారు మళ్లీ ఇప్పుడు మట్కా వస్తున్నారు? ఎలా అనిపిస్తోంది?** చాలా ఆనందంగా ఉంది. ఇది ప్రతి యాక్టర్ డ్రీమ్. లక్కీ భాస్కర్ మంచి విజయం సాధించింది. ఇప్పుడు మట్కా వస్తుంది. ఇదే నెలలో మెకానిక్ రాకీ సినిమా కూడా రిలీజ్ కు రెడీగా ఉంది. ఒకే నెలలో మూడు సినిమాలు రావడం యాక్టర్‌గా నాకు చాలా సంతోషాన్ని కలిగించే విషయం. ఇది నాకు స్పెషల్ మూమెంట్. మట్కా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నాను.

**మట్కాలో మీ క్యారెక్టర్ గురించి చెప్పండి?** మట్కాలో సుజాత క్యారెక్టర్‌లో కనిపిస్తాను. సుజాత వాసు లవ్ ఇంట్రెస్ట్. నా పాత్ర మూడు డిఫరెంట్ ఫేజుల్లో ఉంటుంది. వాసు క్యారెక్టర్‌తో పాటు ట్రావెల్ అయ్యే క్యారెక్టర్. ఒక లైఫ్ జర్నీ ఉంటుంది. సుజాత వెరీ పాజిటివ్ క్యారెక్టర్. వాసు లైఫ్‌లో కూడా చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది. సుజాత క్యారెక్టర్‌లో ఒక ఇన్నోసెన్స్ ఉంటుంది.

**ఇది ఒక లైఫ్ జర్నీ కదా.. మేకోవర్ ఛాలెంజింగ్ గా అనిపించిందా?** చాలా ఎక్సైటింగ్ ట్రాన్స్ఫర్మేషన్ వుంది. ఇందులో ఒక వింటేజ్ లుక్ ఉంటుంది. టీనేజ్‌లో ఒకలా కనిపిస్తుంది. లైఫ్‌లో దశలు మారుతున్న కొద్దీ ఆ లుక్‌లో మారుతూ ఉంటుంది. డైరెక్టర్ లుక్కు విషయంలో చాలా పర్టికులర్. ఆయన చాలా పర్టికులర్‌గా స్కెచెస్ వేసి ఈ క్యారెక్టర్ లుక్‌ని డిజైన్ చేశారు. మేకప్, హెయిర్ స్టైల్, కాస్ట్యూమ్స్ అన్ని విషయాల్లో చాలా కేర్ తీసుకున్నారు. రియల్లీ ఇది చాలా వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**సుజాత క్యారెక్టర్ ప్లే చేయడం మీకు ఛాలెంజింగ్ గా అనిపించిందా?** డెఫినెట్‌గా ఈ క్యారెక్టర్ చేయడంలో ఒక ఛాలెంజెస్ వున్నాయి. ఇది ఒక పీరియడ్ డ్రామా. మోడ్రన్ టైమ్స్ తో పోల్చుకుంటే పీరియడ్ టైంలో బాడీ లాంగ్వేజ్ డిఫరెంట్‌గా ఉంటుంది. అది అచీవ్ చేయడానికి కచ్చితంగా హోంవర్క్ చేయాలి. అది నేను చేశాను. అది చాలా ఎక్సైటింగ్ అనిపించింది.

**హీరోతో మీ వర్కింగ్ ఎక్స్పీరియన్స్ గురించి?** వరుణ్ తేజ్‌తో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. వరుణ్‌వండర్ఫుల్ హ్యూమన్ బీయింగ్. సెట్‌లో చాలా హెల్ప్‌ఫుల్‌గా వుంటారు. ఆయనకి సినిమా గురించి చాలా నాలెడ్జ్ ఉంది. వాసు క్యారెక్టర్‌లో అద్భుతంగా నటించారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. మా కాంబినేషన్లో ఒక సాంగ్ ఉంది. అది లవ్ సాంగ్. ఒక లైఫ్ స్టోరీ ఇలా ఉంటుంది. ఆ సాంగ్‌ని డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఈ సినిమా కోసం అందరూ 100 ఎఫర్ట్ పెట్టారు. తప్పకుండా సినిమా గొప్ప విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.

**మట్కా ప్రొడ్యూసర్స్ గురించి?** నిర్మాతలు చాలా ప్యాషన్ తో ఈ సినిమా నిర్మించారు. వారి నిర్మాణంలో పనిచేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.



# ప్రతిష్టాత్మక ఐబిఆర్‌ఒ అధ్యక్షురాలిగా రికార్డు



బ్రెయిన్ అనేది రహస్యాల గని. భావోద్వేగాల ఫ్యాక్టరీ ' సైన్స్ ఆఫ్ ది బ్రెయిన్ గురించి ఎన్నో దశాబ్దాలుగా కృషి చేసింది బిలాంటి ప్రసిద్ధ అంతర్జాతీయ సంస్థకు తొలిసారిగా భారతీయ శాస్త్రవేత్త అధ్యక్షురాలుగా ఎంపికైంది.

ఇంటర్నేషనల్ బ్రె ర్గనైజేషన్ (ఐబీఆర్‌ఒ) అధ్యక్షురాలిగా ప్రముఖ శాస్త్రవేత్త శుభ టోలే నియమితురాలైంది. అభివృద్ధి చెందుతున్న అత్యున్నత స్థానం ఎంపికైన తొలి శాస్త్రవేత్తగా ప్రత్యేకత....

ప్రపంచవ్యాప్తంగా 57 దేశాలకు చెందిన 69 సైంటిఫిక్ సొసైటీలు, ఫెడరేషన్లకు ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ (ఐబీఆరోవో) ప్రముఖంగా ఉంది. 1961లో ఏర్పాటైన ఐబీఆర్‌ఒ నినాదం. ప్రొవైడింగ్ ఈక్వల్ యాక్సెస్ టు గ్లోబల్ న్యూ గతంలో ఐబీఆర్‌ఒ అధ్యక్షులుగా యూరోపియన్, ఉత్తర అమెరికా నుంచి ఎంపికయ్యాడు. భౌగోళికంగా, జనబాహు ఐబీఆర్‌ని స్థాపించి అతిపెద్ద విజయం సాధించే అవకాశం శుభ టోకు వచ్చింది. 'అభివృద్ధి కొనసాగుతున్న దేశాలలో పనిచేయడానికి ఎన్నో పరిమితులు. ప్రయోగాలు, నిధులు జాప్యం నుంచి దేశాలకు సంబంధించి అంతర్జాతీయ సదస్సులు, వీసా అపాయింట్‌మెంట్‌మెంట్లకు హాజరు కావడానికి ఇబ్బందులు చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుంది' అంటుంది .

శుభ ప్రస్తుత ముంబైలోని ప్రముఖ సైంటిఫిక్ రీసెర్చ్ సంస్థటాటా ఇన్ డిగ్రీ ఆఫ్ పండమెంటల్ రీసెర్చ్‌లో గ్రాడ్యుడీన్‌గా పనిచేస్తోంది. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 'ఉమెన్ ఇన్ సైన్స్' కమిటీకి అధ్యక్షుడిగా పనిచేసింది. విద్యా కుటుంబంలో ముంబైలో జన్మించింది శుభ. తల్లి అరుణ టోలే ఆక్యుపేషనల్ థెరపిస్ట్, తండ్రి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ వ్యాఖ్యాత సంస్థకు డైరెక్టర్‌గా పనిచేశాడు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో లైఫ్ సైన్సెస్, బయోకెమిస్ట్రీ చదివి అమెరికాలోని కాలిఫోర్నియా ఇన్‌డెక్స్ ఆఫ్ టెక్నాలజీలో మాస్టర్స్, డాక్టోరల్ డిగ్రీ చేసింది. చికాగో యూనివర్శిటీలో డాక్టోరల్ రీసెర్చ్ చేసింది. వెల్కమ్ ట్రస్ట్ సీనియర్ ఇంటర్నేషనల్ ఫిలోపిప్, భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుంచి స్వర్ణజయంతి నేడు తీసుకుంది. భారత ప్రభుత్వ టయోటెక్నాలజీ విభాగం నుంచి జాతీయ మహిళా బయోసైంటిస్ట్ అవార్డు, సొసైటీ ఫర్ న్యూడె యూఎస్ నుంచి రీసెర్చ్ అవార్డ్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ న్యూరోసైన్సెస్ అవార్డ్ అందుకుంది.

**కథక్ డ్యాన్సర్ కూడా:** శుభ తోలే శాస్త్రవేత్త కాదు కడక్ శాస్త్రీయ నృత్యకారిణి కూడా. లాస్ ఏంజిల్స్ పీహెచ్‌ఎ చేస్తున్న కాలంలో గురు అంటిగావ్కర్ దగ్గర కథక్ నేర్చుకుంది. కడక్ చేస్తుంటే ఒత్తిడి దూరం అవుతుంది. మనసు ఆహ్లాదంగా ఉంటుంది. నేను, నా కొడుకు కథక్ ప్రాక్టీస్ చేస్తుంటాం. నా భర్త, ఇద్దరు పిల్లలు ఆటలాప్రాక్టీస్ చేస్తారు అంటుంది శుభ..శుభ భర్త సందీప్ కూడా శాస్త్రవేత్త, ఇద్దరూ శాస్త్రవేత్తలే కాబట్టి ఇంట్లో సైన్స్‌కు సంబంధించిన విషయాలే మాట్లాడుకుంటారని ఆపోహ మాత్రమే. పెయింటింగ్ నుంచి మ్యూజిక్ వరకు ఎన్నో కళల గురించి మాట్లాడుకుంటారు. సైన్స్ అనేది ఒక సృజనారా వృత్తి అంటుంది శుభ.

# విశేష ఫలితాలనిచ్చే కార్తీక పూర్ణిమ



భారతీయ హైందవ సనాతన సంప్రదాయం ప్రకారం సంవత్సరంలో ఉన్నటువంటి పన్నెండు మాసాలకు పన్నెండు ప్రత్యేకతలు చెప్పబడినాయి. అన్నింటిలోకి అతి శ్రేష్ఠమయినది కార్తీకమాసం. కార్తీక మాసం శివకేశవులకు అబేధమయినది. పరమశివుణ్ణి, శ్రీమహావిష్ణువుని యిద్దరినీ పూజించవచ్చును. శ్రీ మహావిష్ణువును 'కార్తీక దామెదరుడి'గా పిలుస్తారు. కార్తీకస్నానాలు అనేవి కార్తీక మాసంలో చాలా ముఖ్యమయినవి. నదీ స్నానాలు మంచిది. వీలయినంతవరకు కార్తీక మాసంలో నదీస్నానాలు చేయడానికే ప్రయత్నించాలి. కార్తీకమాసంలో నదీస్నానాలతోపాటు దానాలు, జపం, ఉపవాసాలు మంచివి. చాలా మంది పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం ప్రదోషవేళలో దేవుడికి పూజలు చేసి నక్షత్ర దర్శనం అయిన తరువాతనే భోజనాలు చేసారు. వీటినే 'కార్తీక నక్తాలు' అనే పేరుతో పిలస్తారు. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. 'త్రిపురి పూర్ణిమ' తిపురి పూర్ణిమ' దేవ దీపావళి అని కూడా అంటారు. ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీకమాసం ప్రారంభమవుతుంది. ఇక ఆరోజు నుండి కార్తీకమాసం ముగిసేవరకూ ప్రతిరోజూ సాయంవేళ దీపాలు వెలిగించి ప్రారంభం చేస్తారు. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులు చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు, అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు తెలిపాయి. . ఈ నెల అంతా కార్తీక మహా పూరాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాల్లో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణు మూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యనారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవుని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా



కొలనులో వదులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు.కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి. కార్తీక పౌర్ణమి జైనులకు, పంజాబీలకు కూడా విశిష్ట పర్వదినం. గురునానక్ జయంతి కూడా ఈరోజే. ఈ విశేష పర్వదినాన గంగా మహోత్సవం కూడా నిర్వహిస్తారు. కార్తీక మాసంలో పదిహేనవ రోజున పౌర్ణమి వస్తుంది. అందువల్ల కార్తీక పౌర్ణమి అంటారు ఆ రోజున దీపావళి రోజున కేదారేశ్వర నోములు నోచుకోని వారు కార్తీక పౌర్ణమి రోజున నోముకుంటారు.కార్తిక పౌర్ణమి రోజునాడు మహిళలందరూ ఆలయాలకు వెళి వత్తులు వెలిగిస్తారు. పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రంలో చంద్రుడు ఉంటాడు.కార్తీకమాసంలో వచ్చేటటువంటి పౌర్ణమి అంటారు. ఆలయాల్లో పూజారులకు దీపాలను దానంగా యిస్తారు. దీనినే 'కార్తీక దీపదానం' అని అంటారు. పౌర్ణమిరోజున సూర్యాస్తమయం అవుతూ చీకటి పడుతున్న వేళ పాలను తులసి దగ్గర ఒక వెండి గిన్నెలో పోసి లలితసనామ స్తోత్రాలను చదువుతే శుభాలు కలుగుతాయని శాస్త్రం చెబుతోంది. శుద్ధ పౌర్ణమి నాటి రాత్రి శివాలయముల లో, ఎండు గడ్డితో చేసిన తోరణమును, రెండు కఱ్ఱ స్తంభముల మధ్య కట్టి, దానికి అగ్నిని ముట్టించి, ఆ తోరణము జ్వాలగా వెలుగుతుంటే, ఆ జ్వాల క్రింది నుంచి శివ, పార్వతుల పల్లకీని మూడు సార్లు మోసుకొని వెడతారు. జ్వాల వలె వెలిగే ఈ తోరణాన్ని "జ్వాలా తోరణం" జరుపుకుంటారు.

- పర్వతాల శ్రీనివాస్

# పది నిమిషాల్లో మెరుపు !

ఈ పండగ సీజన్‌లో మనసంతా ఉత్సాహం ఉరకలెత్తుతుంది. రంగు రంగుల దుస్తులతో అందాల దీపాల నడుమ మనమూ మెరిసిపోవాలిగా? అందుకోసం ముఖాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చుకోవాలి కదా. ఇలా పండగ మెరుపు తేవడానికి పది నిమిషాలు చాలు అదెలాగో చూద్దాం.



✦ ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరిచిన తర్వాత మేకప్ వేసే అత్యంత ముందు చేసే ఐస్ వాటర్ డిప్ ముఖ్యమైంది. ఐస్వాటర్ నింపిన వెడల్పు గిన్నెలో ముఖాన్ని క్షణం పాటు ముంచి తీసేయాలి. ఇలా రెండుమూడుసార్లు చేయడంతో ముఖచర్మ గ్రంథాలు మూసుకుంటాయి. దీనివల్ల నూనె ఉత్పత్తి ముఖం త్వరగా జిడ్డుబారదు. ఆ తర్వాత వేసే మేకప్పు ఎక్కువసేపు తాజాగానూ ఉండేలా చేస్తుంది.

✦ మెత్తని వస్త్రంతో ముఖాన్ని మృదువుగా తుడిచి, ఆపై టోనర్‌లో ముంచిన కాటన్ ప్యాడ్‌తో ముఖమంతా అద్దాలి. దీనితో టోనర్ చర్మంలోకి ఇంకి తేమను అందిస్తుంది. అదనపు నూనెను తొలగిస్తుంది.

✦ ముఖానికి మెరుపునిచ్చే సీరమ్ను పిల్లర్ ద్వారా చుక్కలుగా వేసి ముఖమంతా అద్దాలి. ఇది ముఖంపై ఉన్న పిగ్మెంటేషన్ మచ్చలు, కంటికింద వలయాలను మరుగునపడేలా చేస్తుంది. చర్మాన్ని మృదువుగానూ మారుస్తుంది. మేకప్ ఎక్కువగా ఉన్నా కూడా ప్యాచెస్‌గా కనిపించకుండానూ చేయగలదు.

✦. ఆయిల్ ఫ్రీ హైడ్రాల్యూమినస్ మాయిశ్చరైజర్ను అప్లై చేస్తే చర్మం పొడగకుండా తేమగా మారుతుంది. ఆతర్వాత మేకప్ కోసం ప్రైమర్, ఫౌండేషన్ అంటూ.. లైట్ వెయిట్, ఆర్గానిక్ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవాలి. చెమట పట్టినా మేకప్ చెరగకుండా ఇవి కాపాడతాయి. చర్మానికి ఎటువంటి హానీ కలగకుండా సంరక్షిస్తాయి. మేకప్ ముగిసిన తర్వాత చివరగా బుగ్గలు, ముక్కు, గడ్డం చివర లైట్ గా హైలైటర్‌ను అద్దడంతో ముఖమంతా మెరుపులుతుంది. బోల్డ్ ఐలైనర్, గ్లాసీ లిప్స్ తో ఇక మీరే ప్రత్యేకమవుతారు.

తొందరగా నిద్రపోయి తొందరగా మేల్కోవాలి... చాలామంది చెప్పే విజయ సూత్రాల్లో ఇది ఓ ఇల్లు, ఆఫీసు పనులతో రకరకాల సమయాల్లో నిద్రించే అమ్మాయిల శాతమూ ఎక్కువే కదా! అలాంటి వారికి విజయం దక్కనట్లేనా? అంటే కాదని అంటున్నాయి తాజా అధ్యయనాలు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో నిద్రవేళలు, మెదడు పనితీరుపై వాటి అధ్యయనాలు జరిగాయి. పరిశోధన కోసం 26వేలమందిని ఎంపిక చేస్తారు.

# ఆలస్యంగా నిద్రపోతే ..



అందులో వాళ్ల రీజనింగ్, ప్రతి స్పందించడం, జ్ఞాపకశక్తి, తెలివితేటలను పరీక్షించారట. నిద్రనుంచి మేల్కొనే అలవాటు వారికంటే ఆలస్యంగా నిద్రించే వారే చురుగ్గా ఉన్నారనీ, వాళ్ల ఐక్యూ కూడా ఎక్కువగా ప్రస్తావించారు. మామూలుగా వేకువ జామున లేచిన వారు పని చేయగల సామర్థం నీ అనుకుంటాం. కానీ, ఈ పరిశోధనలను బట్టి చురుకుదనం అనేది మనం నిద్రలేచే సమయాన్ని బట్టి ఉంటుంది, ఆ నిద్ర ఎంత నాణ్యంగా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నది నిపుణుల అభిప్రాయం. గాఢ నిద్ర వల్ల జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్పాదకతలు పెరుగుతాయి. తొందరగా నిద్రలేవాలనే ఉద్దేశంతో చాలామంది చాలా నిద్ర పోతున్నారట. దీనివల్ల.... నిద్రలేమి సమస్యలు వచ్చి, అవి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయట. ప్రతిఒక్కరికీ జీవగడియారాలు వేరుగా ఉంటాయి. వాటిని బట్టి, కొంతమంది తొందరగా నిద్రలేస్తే, మరికొందరు ఆలస్యంగా నిద్రలేవొచ్చు. కాబట్టి, ఫలానా వేళలే సరైనవి అన్న నియమం పెట్టుకునే కంటే నాణ్యమైన నిద్ర ఉందా లేదా అన్నదే కీలకమని అభిప్రాయం. కాబట్టి, వీటిని దృష్టిలో ఉంచుకుని జీవన విధానాలను పాటిస్తే విజయం తథ్యం!

**సంసార మన్నాక చిన్న చిన్న గొడవలు, భేదాబి ప్రాయాలు సహజమే!**

అయితే దంపతుల్లో ఎమి ఒకరు రాజీపడి సద్దుమణిగేలా చేస్తేనే కాపురం సజావుగా ముందుకు సాగుతుంది. కానీ ఇలా అర్థం చేసుకునే తత్వమున్న దంపతులు ఈ కాలంలో చాలా అరుదుగానే కనిపిస్తున్నారంటున్నారు నిపుణులు. ఈ ఆధిపత్య ధోరణి, ఒకరినొకరు సరిగా అర్థంచేసుకోలేకపోవడం..

# డబ్బు విషయంలో గొడవలా?

వంటివెన్నో కారణాలు కావచ్చు! అయితే ఇలాంటివన్నీ అనుబంధాన్ని తెగే దాకా లాగుతున్నాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి, ఇలా జరగకూడదంటే ఈ కాలపు దంపతులు కొన్ని విషయాలు దృష్టిలో ఉంచుకోవాలని చెబుతున్నారు రిలేషన్ షిప్ నిపుణులు.


**ఓ మెట్టు దిగండి!** వివాహ బంధమంటే ఎన్నో బరువు బాధ్యతలతో కూడు కున్నది. పెళ్లి కాక ముందు వరకు ఎలా ఉన్నా.. పెళ్లయ్యాక మాత్రం దంపతులిద్దరూ ఒకరికొకరు కొన్ని విషయాల్లో సర్దుకు పోవడం తప్పనిసరి అయితే ఈ కాలపు దంపతుల్లో ఇది కొరవడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఒకరి మాటలుఅభిప్రాయాలతో మరొకరు ఏకీభవించక పోవడం, పరిణతితో ఆలో చించక పోవడం.. వంటివే మధ్య గొడవలకు కారణ మవుతున్నాయి. అయితే వీటిని ఇలాగే వది లేస్తే అను బంధా నికే ముప్పు వాటిల్లచ్చు. కాబట్టి ఇలాంటి కలతల్ని దూరం చేసుకోవాలంటే ఇద్దరూ కూర్చొని మాట్లాడు కుంటేనే



సాధ్యమవు తుంది. ఒకవేళ భార్యాభర్త లిద్దరిలో ఒకరు కాస్త మొండిగా ఉన్నా.. మరొకరు ఓ మెట్టు దిగితే తప్పు లేదు. ఫలితంగా గొడవలూ సద్దుమణుగు తాయి.. ఎదుటివారు. మీ ఓపికను అర్థం చేసుకొని వారి ప్రవర్తనను క్రమంగా మార్చుకునే అవకాశాలు ఉంటాయి.ఈతరం దంపతుల్లో భేదాభిప్రాయాలు రావడానికి డబ్బు కూడా ముఖ్య కారణమే అంటున్నారు. నిపుణులు. ఇద్దరూ రెండు చేతులా సంపాదిం చడం, ఆర్థికంగా ఒకరిపై ఒకరు ఆధారపడకపోవడ పొదుపు మదుపు విషయాల్లో ఎవరి నిర్ణయాలు వాళ్ళు తీసుకోవడం వల్ల.. ఇద్దరి మధ్య దూరం అగాథంలా పెరిగిపోతోంది. ఒకానొక దశలో ఇది బయటపడింది, తెగతెంపుల దాకా వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే భార్యాభర్తలిద్దరూ ఎవరెంత సంపాదించినా, ఎంత ఖర్చు పెట్టినా, ఎంత పొదుపు చేసినా.. దాపరికం లేకుండా అన్ని విషయాలు పంచుకోవడం విశేషం అంటున్నారు నిపుణులు. అలాగే పెట్టుబడులు, రుణాల చెల్లింపు, ఆస్తుల కొనుగోలు.. మొద లైన అంశాల్లో ఇద్దరూ ఒకే మాట మీద ఉన్నారు. ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవడం వల్ల అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశం ఉంటుంది. ఈ కలుపుగోలుతనమే అలుమగలిద్దరినీ శాశ్వతంగా కలిపి ఉంచుతుంది.

# గురునానక్

**గురు నానక్ జయంతి** మొదటి సిక్కు గురువు గురు నానక్ జన్మ దినమును పండుగగా జరుపుకునే రోజు.ఈ పండుగను గురు నానక్ ప్రకాష్ ఉత్సవ్, గురు నానక్ దేవ్ జీ గుర్పురబ్ అని కూడా పిలుస్తారు. అత్యంత ఉన్నతమైన గురువులలో ఒకరైన గురు నానక్ దేవ్ సిక్కు మతం స్థాపకులు సిక్కుమతంలో చాలా పవిత్రమైన పండుగలలో గురు నానక్ జయంతి ముఖ్యమైనది సిక్కు మతంలో ఎక్కువగా జరుపుకునే ఉత్సవాలు 10 మంది గురువుల వార్షికోత్స వాలకు సంబం ధించి



నవే. ఈ గురువులు సిక్కుల నమ్మకాలను రూపొందించడానికి ముఖ్య కారకులు. గుర్పురాబ్ అని పిలువబడే వారి పుట్టినరోజులు ప్రార్థనలతో కూడిన వేడుకలు. సిక్కు మతం స్థాపకుడైన గురు నానక్ 1469 లో కార్తీక పౌర్ణమి రోజున జన్మించారు. ప్రతి సంవత్సరం ఇదే రోజును ప్రపంచమంతటా ప్రార్థనలతో ఈ పర్వదినమును వేడుకగా జరుపు కుంటారు. ఇది భారతదేశంలో గెజిటెడ్ సెలవుదినం. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లో గురు నానక్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా జరుపుకుంటారు. అలాగే కెనడా, బ్రిటన్, పాకిస్తాన్ లో సిక్కు వారు ఎక్కువగా నివసించే ప్రదేశాలలో కూడా ఈ పండుగ జరుపు కుంటారు. గుర్పురబ్ రోజు వేడుకలు తెల్లవారుజామున నాలుగింటికి ప్రారంభమవుతాయి. ఈ సమయాన్ని అమృత్ వెలా అని పిలుస్తారు. ఆసాకి వార్ (ఉదయం శ్లోకాలు) పాడటంతో జయంతి వేడుకలు మొదలవు తుంది.

# జంక్‌ఫుడ్స్‌తో అనారోగ్యం



చాలా మందికి కడుపు నిండా ఆహారం తీసుకున్నా జంక్ ఫుడ్స్ పైకి మనసు లాగుతుంది. అలవాటు దీర్ఘకాలంలో వివిధ రకాల అనారోగ్యాలకు. అందుకే ఇలాంటి కోరికల్ని అదుపులో పెట్టుకోవాలంటే కొన్ని విష యాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు నిపుణులు.

**ఉబకాయం తప్పదు!**సాధారణంగా గర్భం ధరించిన మహిళలకు ఈ తరహా ఆహారపు కోరికలు ఎక్కువగా ఉంటాయి. అలాగే మూడ్ స్వింగ్స్, పని ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం కూడ దీనికి కారణం. ఇలాంటి సమయాల్లో జంక్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొవ్వులు, క్యాలరీలు పెరుగుతాయి. ఇవి దీర్ఘకాలంలో ఊబకాయానికి దారితీస్తాయి. తల్లీబిడ్డలిద్దరికీ తీసుకోవడం మంచిది కాదు కాబట్టి ఈ ఆహారపు కోరికల్ని అదుపులో ఉంచుకోవడం మంచిది నిపుణులు.

**నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి...** నీళ్ల తగిన మోతాదులో తీసుకోవడం వల్ల ఆహార కోరికలు నియంత్రణలో ఉంటాయంటున్నారు నిపుణులు. అదేవిధంగా శరీర తేమను కోల్పోకుండా కూడా జాగ్రత్తపడచ్చు. ఎక్కువ గ్యాప్ ఇవ్వద్దు! బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ల మధ్య ఎక్కువ గ్యాప్ ఇవ్వొద్దు. తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తినడం వల్ల చిరుతిండ్ల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే మధ్యమధ్యలో బాదం, వాల్నాట్స్, జీడిపప్పులు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలి.

**బాగా నమిలి మింగండి.** ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల ఆహార కోరికలు తగ్గిపోతాయని పోషకాహార నిపుణులు. పరిశీలిస్తున్నారు. చాలామంది వివిధ పనుల్లో పడి భోజనం చేయడం మర్చిపోతుంటారు. ఇక ఆకలేసినప్పుడు అక్కడ ఉన్న పదార్థాలతో ఆకలిని తీర్చుకొంటారు. అయితే ఇది ఏ మాట మంచిది లామంది వివిధ పనుల్లో పడి భోజనం చేయడం మర్చిపోతుంటారు. ఇక ఆకలేసినప్పుడు అక్కడ ఉన్న పదార్థాలతో ఆకలిని తీర్చుకుంటారు. అయితే ఇది ఏ మాత్రం మంచి అలవాటు కాదంటున్నారు నిపుణులు, కాబట్టి సరైన సమయంలోనే ఆహారం తీసుకోవడం వల్ల జంక్‌ఫుడ్స్‌కి దూరంగా ఉండొచ్చు.

కార్బోహైడ్రేట్లతో పోల్చితే ప్రొటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ప్రొటీన్లు పుష్కలంగా లభించే కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, నట్స్, నాలుగేళ్లు తీసుకుంటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుందీ. ఇతర ఆహార పదార్థాల పైకి మనసు మళ్లదు. వీటితో పాటు నిండా నిద్ర, ఒత్తిడిని కంటికి దూరం చేసే యోగా, ధ్యానం, ఇతర వ్యాయామాలు చేయడం.. వల్ల కూడా ఆహారపు కోరికలను అదుపు చేసుకోవచ్చు. ఫలితంగా జంక్ఫుడ్స్ పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడవచ్చు.

# దైనందిన జీవితంలో వెన్న

**వివిధ రకాల ఆహారపదార్థాలకు రుచిని అందించడానికి మనం వెన్నను ఉపయోగిస్తాం. అయితే ఇదే కాదు... దైనందిన జీవితంలో వెన్న వల్ల ఇతరత్రా ఉపయోగలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు.**

✱ చాలా సందర్భాలలో తలుపు వేస్తున్నప్పుడు తీస్తున్నప్పుడు కిర్ర్.. మనే శబ్దం వస్తూ ఉంటుంది. దీన్ని పోగొట్టడానికి కొద్దిగా బటర్ని మడత బందులకు రాస్తే.. ఇక శబ్దం రాకుండా ఉంటుంది.

✱ ప్లాస్టిక్ వస్తువులపై అయిన మరకలు వదలగొట్టాలంటే కష్టమే. ఇలాంటి సందర్భాల్లో బటర్ని ఉపయోగిస్తే వాటిని చాలా సులభంగా పోగొట్టచ్చు. దీనికోసం మరక ఏర్పడిన చోట కొద్దిగా వెన్న రాసి 2040 నిమిషాల పాటు అలాగే ఉంచేయాలి. ఆ తర్వాత వస్త్రంతో తుడిచేస్తే మరక వదిలిపోతుంది. ✱ చేతులకు అంటుకున్న జిగురు (గ్లూ)ని వదలగొట్టడం అంత సులభమేమీ కాదు. కొన్ని సందర్భాల్లో అయితే శుభ్రంగా చర్మం కూడా ఊడిపోతుంది. ఇలాంటప్పుడు చేతులను శుభ్రం చేసుకొనే ముందు బటర్ రాసుకోవడం ద్వారా గ్లూని సులభంగా వదిలించుకోవచ్చు.



✱ ఆ చేపలు శుభ్రం చేసిన తర్వాత వాటిని ఉంచిన పాత్రల నుంచి వచ్చే నీచు వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటప్పుడు వాసన వచ్చే పాత్రలను కొద్దిగా వెన్నతో తోమాలి. ఆ తర్వాత సబ్బు ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే పాత్రల నుంచి నీచు వాసన రాకుండా ఉంటుంది.

✱ రోజూ రాత్రి నిద్రపోయే ముందు గోళ్లకు కొద్దిగా బటర్ రాసుకుంటే అవి ఆరోగ్యంగా పెరుగుతాయి. ✱ .అందం విషయంలోనూ చాలా వెన్న మేలు చేస్తుంది. ముఖ్యంగా ఇది పొడిబారిన చర్మాన్ని తిరిగి తేమగా మారుస్తుంది. కొద్దిగా బటర్ని చర్మానికి రాసుకొని.. కాసేపయ్యాక గాఢత తక్కువగా ఉంటే సబ్బుతో రుద్ది శుభ్రం చేసుకోవాలి. ✱ కొన్ని సందర్భాల్లో వేలికి ఉన్న ఉంగరాలు బిగుతుగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు ఆయా వేళ్లకు కొద్దిగా వెన్న రాసి తీస్తే ఉంగరాలు సులభంగా వచ్చేస్తాయి. ✱. సగం కోసిన ఉల్లిపాయలు పాడవకుండా ఉండాలంటే దానిపై కొద్దిగా వెన్న రాయాలి. ఇలా చేస్తే ఉల్లిపాయ వాడిపోదు.. ఘాటు కోల్పోదు. 9.ఆ శాస్త్రవేత్త చెక్క వస్తువులపై ఏర్పడిన నీటి మరకలు తొలగించడానికి రాత్రి సమయంలో కొద్దిగా వెన్న రాసి మరుసటి రోజు ఉదయం శుభ్రం చేస్తే సరిపోతుంది.



# వెస్టిండీస్‌తో భారత్ మహిళా సిరీస్ ఖరారు

**తదుపరి ఐర్లాండ్‌తో షెడ్యూల్ ప్రకటించిన బిసిసిఐ**

**ఢిల్లీ:** భారత్ మహిళా క్రికెట్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెలలో భారత్ మహిళా జట్టు వెస్టిండీస్‌తో 3 వన్డేలు, 3 టీ20లు ఆడనుంది. దాంతో పాటు జనవరిలో స్వదేశంలో ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ మూడు సిరీస్‌ల కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు షెడ్యూల్ ప్రకటించింది. డిసెంబరు 15 నుండి వెస్టిండీస్ మహిళల జట్టు భారత్‌లో పర్యటించనుంది. ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో వెస్టిండీస్‌తో టీమిండియా వరుసగా మూడు టీ20లు ఆడనుంది. రెండు జట్ల మధ్య డిసెంబరు 15, 17, 19వ తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత వడోదరలో డిసెంబరు 22, 24, 27వ తేదీల్లో మూడు వన్డేలు ఆడనున్నాయి. అనంతరం వచ్చే ఏడాది జనవరి 10, 12, 15వ తేదీల్లో రాజ్‌కోట్‌లో ఐర్లాండ్‌తో భారత్ మహిళా జట్టు మూడు వన్డేల సిరీస్ ఆడుతుంది. ఇక వచ్చే ఏడాది భారత్ వేదికగా మహిళల వన్డే ప్రపంచ కప్ జరగనుండగా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్‌లు జరనున్నాయి.



# 3 గేములు డ్రా చేసుకున్న అర్జున్

**ఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ తొలి రోజు ఆడిన మూడు గేములను డ్రా చేసుకున్నాడు. కోల్‌కతాలో జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్–నిహాల్ సరీన్ తొలి గేమ్ 44 ఎత్తుల్లోను, అర్జున్–విదిత రెండో గేమ్ 35 ఎత్తుల్లోను, అర్జున్–నారాయణన్ మూడో గేమ్ 67 ఎత్తుల్లో డ్రాగా ముగిశాయి. ఇక మహిళల విభాగంలో భారత్ స్టార్స్ కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, దివ్య కూడా తమ తొలి మూడు గేములను డ్రా చేసుకున్నారు.

# టి20లో చిత్తుగా ఓడిన పాకిస్థాన్

## 29 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ఢిల్లీ:** టీ20 సిరీస్‌లో పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. బ్రిస్బేన్ వేదికగా పర్యాటక జట్టును చిత్తుగా ఓడించి 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. గాబా స్టేడియంలో ఆసీస్–పాక్‌కు మధ్య గురువారం టీ20 సిరీస్ తొలి మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌ను 7 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్లు మాథ్యూ షార్ట్ 7 పరుగులు, జేక్ ఫ్రేజర్ మెగర్క 9 పరుగులు చేసి సింగిల్ డిజిట్ స్కోర్లక పెవిలియన్ చేరారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ 19 బంతుల్లో 43 పరుగులతో సీన్ మారింది. ధనాధన్ ఇన్నింగ్స్‌తో





మాక్సీ చెలరేగగా, నాలుగో నంబరు బ్యాటర్ టిమ్ డేవిడ్ మాత్రం 10 పరుగులు చేసి విఫమయ్యాడు. ఈ క్రమంలో మాక్సీకి తోడైన మార్కస్ స్టొయినిస్ 7 బంతుల్లో 21 పరుగులు చేసిన నాటౌట్‌గా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మాక్సీ, స్టొయినిస్ విధ్వంసకర బ్యాటింగ్ కారణంగా ఆస్ట్రేలియా నిర్ణీత 7 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 93 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో అబ్బాస్ అఫ్రిది 2 వికెట్లు తీయగా, షాహిన్ అఫ్రిది, నసీం షా ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అయితే లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచే పాకిస్థాన్ తడబాటుకు గురైంది. ఆస్ట్రేలియా పేసర్లు నిప్పులు చెరగడంతో 64 పరుగులకే చేతులెత్తేసింది. ఓపెనర్ సాహిబ్ జాదా ఫర్హాన్ 8 పరుగుల వద్ద ఔట్ చేసిన స్పెన్సర్ జాన్సన్ వికెట్ల వేట మొదలుపెట్టగా, జేవియర్ బార్ట్‌లెట్ మహ్మద్ రిజ్వాన్ ఒక్క పరుగు చేయకుండానే డకౌట్ చేశాడు. అనంతరం ఉస్మాన్ ఖాన్ 4 పరుగుల వద్ద అతడినీ పెవిలియన్‌కు పంపాడు. తర్వాత నాథన్ ఎల్లిస్ బాబర్ ఆజాం 3 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ వికెట్టు కూల్చాడు. ఈ క్రమంలో మరోసారి రంగంలోకి దిగిన బార్ట్‌లెట్ మహ్మద్ రిజ్వాన్‌ను డకౌట్ చేశాడు. అనంతరం ఉస్మాన్ ఖాన్ 4 పరుగులను కూడా అతడు పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ 7 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 64 పరులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా చేతిలో 29 పరుగులు తేడాతో ఓడిపోయింది.




# ఆ నలుగురే టార్గెట్

## ఆర్టీఎం ద్వారా అన్‌క్యాప్డ్‌పై దృష్టి

### రూ.45 కోట్లతో వేలానికి సన్ రైజర్స్ రెడీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మెగా వేలానికి సమయం దగ్గర పడుతుండటంతో, కావ్య నేతృత్వంలోని సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ తమ టీమ్‌ను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. వేలంలో టాలెంటెడ్ ప్లేయర్లను కొనుగోలు చేయడమే లక్ష్యంతో ఉంది. ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంఛైజీకి రూ.120 కోట్ల పర్స్ ఎమౌంట్‌కు అనుమతి ఉంది. ఇప్పటికే హైదరాబాద్ 5 గురిని రిటైన్ చేసుకోగా, ఇక ఇప్పుడు రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కార్డుతో అన్ క్యాప్డ్ క్రికెటర్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. దీంతో నలుగురు యువ ప్లేయర్లపై సన్ రైజర్స్ గురి పెట్టింది. రిటైన్ చేసుకున్న ప్లేయర్లకు సన్ రైజర్స్ రూ.75 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. హైన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీస్ కుమార్‌రెడ్డిని అట్టిపెట్టుకోగా, ఇక హైదరాబాద్ పర్సులో రూ.45 కోట్లు మిగిలి ఉన్నాయి. ఈ సొమ్ముతో ఆర్‌టిఎం కార్డు ద్వారా నలుగురు ప్లేయర్లపై సన్ రైజర్స్ దృష్టిసారించింది.

చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌లో ఆడిన అనుభవం కలిగిన 22 ఏళ్ల ఆకాష్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకోనున్నట్లు సమాచారం. గత సీజనులో ఒక్క మ్యాచ్‌లో కూడా అడకపోయినా, రంజీ ట్రోఫీ–2024–25లో బరోడా తరపున 4 ఇన్నింగ్స్‌ల్లో 5 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఆర్‌టిఎంతో అతడిని దక్కించుకుంటే దీర్ఘకాలికంగా జట్టుకు ఉపయోగపడతాడని భావిస్తోంది. అలాగే 23 ఏళ్ల పవర్ హిట్టర్ 2020లో అరంగేట్రం చేసినప్పటి నుండి సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ఉన్నాడు. గత సీజన్‌లో మొత్తం 16 మ్యాచ్‌లు ఆడిన అబ్దుల్ సమద్ 168.51 స్ట్రైక్ రేట్‌తో 182 పరుగులు చేశాడు. కీలక సమయాల్లో రన్స్ ఎన్నో సార్లు జట్టును ఆదుకున్న సమద్‌ను ఆర్‌టిఎం కార్డు ద్వారా లాక్ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటి వరకూ 50 మ్యాచ్‌లు ఆడిన సమద్ 146.1 స్ట్రైక్ రేట్‌తో 577 పరుగులు చేశాడు. అలాగే బహుముఖ ఆల్ రౌండర్ సన్వీర్ సింగ్ 2023లో టీమ్‌లో చేరినప్పటి నుండి 6 గేములు ఆడిన అతనికి కొన్ని మ్యాచ్‌లో మాత్రమే ఆడే అవకాశం వచ్చింది. పవర్ హిట్టర్, మీడియం పేసర్‌గా మంచి ప్రొఫైల్ ఉండటంతో లోయర్ ఆర్డర్‌లో హిట్టర్ పాత్ర పోషించడంతో పాటు, బంతితో కూడా సత్తా చాటగలడు. అతడు 6 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 25 పరుగులు చేశాడు.

ఈ 28 ఏళ్ల సన్వీర్ 30 మ్యాచ్‌ల్లో ఒక అర్థ సెంచరీతో సహా, 318 పరుగులు చేసి 5 వికెట్లు పడగొట్టాడు. మరో వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఉపేంద్ర సింగ్ యాదవ్‌ను జట్టులోకి తీసుకోవడం ద్వారా హెన్రిచ్ క్లాసెన్‌కు బ్యాకప్‌గా సెట్ చేయవచ్చని ఆలోచిస్తోంది. ఐపీఎల్‌లో అతడు అరంగేట్రం చేయనప్పటకీ, టీ20లో అతని ట్రాక్ రికార్డు ఆశాజనకంగా ఉంది. 28 ఏళ్ల ఈ యువకుడు 37 టీ20ల్లో 135.28 స్ట్రైక్ రేట్‌తో ఒక సెంచరీ, 4 అర్థ సెంచరీలతో మొత్తం 947 పరుగులు చేశాడు. అతని అనుభవం, మంచి స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేయగల సామర్థ్యం బ్యాటింగ్ లైనప్‌కు మరింత బలాన్ని తీసుకువస్తుందని సన్ రైజర్స్ భావిస్తోంది.

# వన్డే సిరీస్‌లో శ్రీలంక బోణీ

## న్యూజిలాండ్‌కు ఘోర అవమానం

**ఢిల్లీ:** స్వంతగడ్డ మీద న్యూజిలండ్‌తో వన్డే సిరీస్‌ను శ్రీలంక విజయంతో ప్రారంభించింది. డంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల తేడాతో పర్యాటక న్యూజిలాండ్ జట్టును ఓడించింది. తొలి వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లలో పాతుమ్ నిసాంక 12 పరుగులతో నిరాశపరచినా, అవిష్క ఫెర్నాండో 115 బంతుల్లో 100 పరుగులతో అద్భుత శతకంతో మెరిశాడు. అతడికి తోడుగా వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్ మెండీస్ 126 బంతుల్లో 143 పరులతో భారీ సెంచరీ చేసి విధ్వంసం సృష్టించారు. ఇక చరిత్ అసలంక సైతం కెప్టెన్ ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 40 పరుగులతో అలరించాడు.





ఈ ముగ్గురి అద్భుత బ్యాటింగ్ కారణంగా శ్రీలంక 49.2 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 324 పరుగుల స్కోరు చేసింది. వర్షం అడ్డంకిగా మారడంతో అంపైర్లు ఈ మ్యాచ్‌ను కాసేపు నిలిపివేశారు. అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన న్యూజిలాండ్ లక్ష్యాన్ని 27 ఓవర్లలో 221 పరుగులుగా నిర్ధేశించారు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీ 27 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి కేవలం 175 పరుగులే చేసింది. ఓపెనర్లు విల్ యంగ్ 48 పరుగులు, టిమ రాబిన్సన్ 35 పరుగులు, మిడిలార్డర్ మిచెల్ బ్రాస్‌వెల్ 34 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించగా, మిగిలిన వాళ్లంతా దారుణంగా విఫలమయ్యారు. కాగా ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు హెన్రీ నికోల్స్ 6 పరుగులు, మార్క్ చాప్‌మన్ 2 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 9 పరుగులతో నిరాశపరగా, మిచ్ హే 10 పరుగులు, కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 9 పరుగులు, నాథన్ స్మిత్ 9 పరుగులు, జాకోబ్ డఫీ 4 పరుగులతో నాటౌట్‌గా మిగలగా, ఇష్ సోధి ఒక్క పరుగు కూడా చేయకుండా లంక బౌలర్ల ధాటికి చేతులెత్తేశారు. దీంతో 45 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి పాలైంది.

# టాప్ గేర్‌లో టూ వీలర్ సేల్స్

**ముంబై, నవంబరు 14:** సొసైటీ ఆఫ్ ఇండియన్ ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో మొత్తం ద్విచక్ర వాహనాల అమ్మకాలు 2023 అక్టోబర్‌లో 18.96 లక్షల యూనిట్లతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబర్‌లో 14.2శాతం పెరిగి 21.64లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. కార్లు, ఎస్‌యూవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు కూడా అక్టోబర్‌లో వారి అత్యధిక నెలవారీస్థాయి 3.93లక్షల యూని ట్లకు పెరిగాయి. అంటే బేస్ ఫిగర్ కంటే 0.9శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 2024లో రెండు ప్రధాన పండుగలు దసరా, దీపావళి రెండూ ఒకే నెలలో రావడంతో ఈస్థాయి అమ్మకాలు సాధ్యమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే కొత్త వాహనాలపై వినియోగదారులను ఆకర్షించేలా వివిధకంపెనీలు ఇచ్చిన ఆఫర్లవల్ల కూడా కొనుగోళ్లు పెరిగాయని పేర్కొంటున్నారు. ప్యాసింజర్ వాహనాలు 2024 అక్టోబర్‌లో అత్యధికంగా 3.93లక్షల యూనిట్ల అమ్మకాలను నమోదు చేశాయి. వాహన రిజిస్ట్రేషన్ డేటాలో కూడా ఈవృద్ధి నమోదైంది. అక్టోబర్ 2023తో పోల్చితే 2024 అక్టోబర్‌లో ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్‌లో 30శాతం కంటే ఎక్కువ వృద్ధి కనిపించిందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత అక్టోబర్‌తో పోలిస్తే త్రీవీలర్‌లు అంతకుముందు సంవత్సరం అక్టోబర్‌తో పోలిస్తే 0.7 శాతం తగ్గాయి. అక్టోబర్ 2024లో



0.77 లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయి. అయితే గత అక్టోబర్‌తో పోలిస్తే రిజిస్ట్రేషన్‌లో 11 శాతం వృద్ధి కనిపించిందని పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం సాధారణ రుతుపవనాల కారణంగా మెరుగైన పంట దిగుబడి వల్ల వ్యవసాయ రంగంలో అధిక ఆదాయాలు లభించినందున ద్విచక్ర వాహనాల అమ్మకాలు పెరగాయని అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభుత్వం వివిధ పంటల కనీస మద్దతు ధరను పెంచడం కూడా రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశానికి సంబంధించిన ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సెక్టార్‌లో కూడా ఇది స్పష్టంగా కనిపించిందని వివరిస్తున్నారు. ఇటీవల వెల్లడైన ఓ సర్వే ప్రకారం ఈ యేడాది జూలైసెప్టెంబర్ త్రైమాసికంలో ఎఫ్ఎంసీజీ వస్తువుల అమ్మకాలు విలువ ప్రకారం 5.7 శాతం, వాల్యూమ్ పరంగా 4.1 శాతం పెరిగాయి. గ్రామీణ డిమాండ్ కారణంగా వరుసగా మూడో త్రైమాసికంలో పట్టణ మార్కెట్‌ల కంటే వేగంగా వృద్ధి చెందింది.

# వడ్డీరేట్లు తగ్గాలంటున్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఒకపక్క అమెరికాలో సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ వరుసగా తన వడ్డీరేట్లను తగ్గిస్తూనే ఉంది. అయితే ఇండియాలో రిజర్వు బ్యాంక్ మాత్రం రేట్లను తగ్గించకుండా యథాతథంగా కొనసాగించటంపై ఆందోళనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వు బ్యాంక్ ఖచ్చితంగా తన వడ్డీ రేట్లను తగ్గించాల్సిందేనని తాజాగా నవంబర్ 14న పేర్కొన్నారు. ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని రేట్లను తగ్గించడంపై ఎంపిక చేసుకోవడం లోపభూయిష్టమైన సిద్ధాంతంగా గోయల్ పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ నాటికి ద్రవ్యోల్బణం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా ఉందని గోయల్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వెళ్లిపోవటంపై కూడా ఆయన తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. దేశీయ ఇన్వెస్టర్లు దీర్ఘకాలికవ్యూహంతో మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలని క్వార్టర్లీ చిత్రాన్ని చూసి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన పేర్కొన్నారు.కూరగాయల ధరలు భారీగా పెరగటంతో ఇండియాలో రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 14 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్న తరుణంలో వడ్డీ రేట్లను తగ్గించాలనే డిమాండ్ సర్వత్రా పెరుగుతోంది. అయితే పీయూష్ గోయల్ చేసిన కామెంట్లపై రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ తాజాగా స్పందించారు. ఖచ్చితంగా వడ్డీ రేట్లను తగ్గించాలి అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గురువారం చెప్పిన కొద్ది క్షణాల తర్వాత దాస్ ఇలా పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకర్లకు అనేక సవాళ్లు ఉంటాయని, ఒకవైపు చాలా తక్కువ లేదా చాలా ఆలస్యంగా చేయడం, మరోవైపు చాలా ఎక్కువ లేదా చాలా



తొందరగా చేయడం అనే సమస్యలు తమకు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంటాయని దాస్ పేర్కొన్నారు. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో జరిగే ద్రవ్యవిధాన సమీక్షలో ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే విషయాన్ని మాత్రం ప్రస్తావించలేదు. ఇదే క్రమంలో పీయూష్ గోయల్ కార్పొరేట్ కంపెనీలకు సైతం కీలక విజ్ఞప్తి చేశారు. మార్కెట్లో ప్రస్తుతం ప్రజల నుంచి వస్తువులు సేవలకు డిమాండ్ తగ్గినందున ఆర్థిక వ్యవస్థలో మందగమనం కొనసగుతోంది. ఈ క్రమంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు కంపెనీలు లాభాల మార్జిన్ కంటే పోటీతత్వంతో కూడిన రేట్లకు వస్తువులను విక్రయించాలని సూచించారు. ఈ క్రమంలో ఇటీవల మార్కెట్లో లిస్ట్ అయిన హ్యూందాయ్ మోటార్స్ ఇండియాను ఉద్దేశించి మాట్లాడుతూ కంపెనీ నికర లాభం 910 శాతం మధ్య ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఈ క్రమంలో మంత్రి కంపెనీ పేరును మాత్రం ప్రస్తావించలేదు.

# శక్తి పంప్స్ ఒక్కో షేరుకు 5 షేర్లు ఫ్రీ




**ముంబై, నవంబరు 14:** స్మాల్ క్యాప్ కంపెనీ శక్తి పంప్స్ లిమిటెడ్ తాజాగా కంపెనీ బోర్డు పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు 5 షేర్ల చొప్పున ఉచితంగా బోనస్ షేర్లను అందుకుంటారని కంపెనీ వెల్లడించింది. దీనికోసం రికార్డు తేదీగా నవంబర్ 25, 2024ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. దిలా ఉండగా కంపెనీ తన వాటాదారులకు గడచిన ఏడాది కాలంలో మంచి రాబడులను సైతం తెచ్చిపెట్టింది. కంపెనీ ఇటీవలి బోర్డు సమావేశం 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఈ ఉచిత షేర్లను పొందటానికి అర్హతపొందాలంటే ఇన్వెస్టర్లుపైనపేర్కొన్న రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాల్లో షేర్లను హోల్డ్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే కంపెనీ బుక్స్ రికార్డుల్లో పెట్టు బడిదారునిగా చేరటానికి వీలు ఉంటుంది. వాస్తవానికి కంపెనీ పుస్తకాల్లో ఉన్న వారికి మాత్రమే బోనస్ షేర్లు అందించబడతాయి కాబట్టి గడువు సమయం నాటికి అర్హత పొందటం అన్నింటి కంటే ముఖ్యమేనదిగా గుర్తుంచుకోవాలి. ఇదే క్రమంలో ప్రముఖ రీసెర్చ్ అనలిస్ట్ ఏఆర్ రామచంద్రన్ శక్తి పంప్స్ స్టాక్‌పై కొనుగోలు ధర లక్ష్యాన్ని అందించారు. ఇందులో భాగంగా కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.4875గా ఉంచారు.

# 'ఎక్స్'కు లక్షల యూజర్లు గుడ్‌బై

**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత పెద్దఎత్తున యూజర్లు సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'ను వీడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. దాదాపు 1,15,000 మంది అమెరికా యూజర్లు ఎన్నికల తర్వాత రోజు వెబ్‌సైట్‌లో తమ ఖాతాలను డీయాక్టివేట్ చేశారు. అయితే ఈ మొత్తం సంఖ్య కేవలం వెబ్‌సైట్ యూజర్లది మాత్రమే అని, మొబైల్ యాప్ ద్వారా డీయాక్టివేట్ చేసిన యూజర్ల సంఖ్య కాదన్న వార్తలు ప్రచురితమవుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (డొనాల్డ్ ట్రంప్) విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపులో ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆయన సోషల్‌మీడియా ప్లాట్ ఫామ్‌లో ఆందోళనలు కొనసాగుతున్నాయి.



దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి మస్క్ దీన్ని వినియోగిస్తారని చాలా మంది అన్నారు. గతంలో నిషేధించిన ఖాతాలను పునరుద్ధరించడం, వెరిఫికేషన్ విధానాలను మార్చడం వంటి మస్క్ నిర్ణయాలు పెద్ద ఎత్తున విమర్శలకు దారితీశాయి. స్థాయితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ బ్యాడ్జ్ కోసం డబ్బులు చెల్లించేలా తీసుకొచ్చిన మార్పులతో ప్లాట్‌ఫామ్ ప్రకటనల వ్యాపారం దెబ్బతింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ చుట్టూ కొనసాగుతున్న వివాదాల మధ్య ముగ్గురు ప్రముఖ పాత్రికేయులు ఈ వారంలోనే ఎక్స్‌ను వీడారు. చార్లీ వార్జెల్, న్యూయార్క్ టైమ్స్ మారా గే, మాజీసీఎన్ఎన్ యాంకర్ డాన్ లెమన్ ఈ మాధ్యమాన్ని వీడి బ్లూ స్కైలో చేరారు. బ్రిటన్ మీడియా సంస్థ 'ది గార్డియన్' కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్స్ వేదికగా ఎటువంటి పోస్టులు చేయబోమని ప్రకటించారు. అందుకే ఈ మాధ్యమంలో జాత్యహంకారం, కుట్రలతోపాటు కలవరపరిచే అంశాలు కనిపిస్తున్నాయి. ఈ వేదికలో ఆందోళన కలిగించే అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఆ సంస్థ తాజాగా గుర్తించింది. మొత్తంమీద ఈ వేదికగా ప్రయోజనాల కంటే ప్రతికూలతలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు ఎక్స్ ప్రత్యామ్నాయ సోషల్ మీడియా వేదిక 'బ్లూస్కై' 90 రోజుల్లోనే దాని యూజర్ బేస్‌ను రెండింతలు పెంచుకుంది. ఈ సంఖ్య 15 మిలియన్లకు చేరుకుంది. కేవలం ఒక్క వారంలోనే మిలియన్ కొత్త సైన్ అప్‌లను అందుకుంది.

# ఫార్చ్యూన్ జాబితాలో ముఖేష్ అంబానీ

**న్యూఢిల్లీ,నవంబరు 14:** రంగంలో ఫార్చ్యూన్ (ఫార్చ్యూన్) అత్యంత శక్తివంతమైన 100 మంది వ్యక్తులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినత ముఖేష్ అంబానీ ఒకరుగా నిలిచారు. ఈ జాబితాలో చోటుదక్కించుకున్న భారతీయ వ్యాపారవేత్త ఆయనొక్కరే కావడం విశేషం. శక్తిమంతుల జాబితాలో ఆయన 12వ స్థానంలో నిలిచారు. ఇంకా ఈ జాబితాలో ఆరుగురు భారతీయ సంతతి వ్యక్తులు ఉన్నారు. ఈ జాబితాలో చోటు దక్కించుకున్నవారు 40 మంది పరిశ్రమల నుండి ఉన్నారు. వీరిలో 30 నుండి 90 ఏళ్ల వరకు పలు వయసుల వారు ఉన్నారు. ఇందులో వ్యవస్థాపకులు, ప్రముఖ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆవిష్కర్తలు, ఇతర ప్రభావవంతమైన వ్యక్తులు ఉన్నారు. ఇక ఇందులో స్థానం పొందిన ఐదుగురు భారతీయ సంతతి సీఈవోలలో నలుగురు టెక్ దిగ్గజాల సీఈవోలు కాగా, ఒకరు మేకప్ బ్రాండ్‌ను నడుపుతున్నారు. భారతీయ సంతతికి చెందిన సత్య నాదెళ్ల ఫార్చ్యూన్ జాబితాలో 3వస్థానంలో ఉండగా గూగుల్ సీఐ సుందర్ పిచాయ్ కూడా ఈసారి టాప్ 10 అత్యంత శక్తివంతమైన వ్యక్తుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇక అడోబ్ సీఈవో శంతను నారాయణ్ 52వ స్థానంలో, యూట్యూబ్ సీఈఓ



నీల్ మోహన్ 69వ స్థానంలో ఉన్నారు. వెంచర్ కేపిటలిస్ట్ వినోద్ ఖోస్లా 74వ ర్యాంక్, మేకప్ బ్రాండ్ ఐస్ లిప్స్ ఫేస్ (ఇఎల్ఎఫ్) సీఈవో తరంగ్ అమిన్ 94వ ర్యాంక్ దక్కించుకున్నారు.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాల నేపథ్యంలో వరుసగా ఆరో ట్రేడింగ్‌లో సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా ఎఫ్ఐసీజీ కంపెనీలైన హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ వంటి షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడం సూచీలపై ప్రభావం చూపింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 77,636.94 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో కొనసాగాయి. తర్వాత కాసేపు లాభాల్లోకి వెళ్లినప్పటికీ ఆ



ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ఆపై రోజంతా నష్టాల్లోనే సూచి కదలాడింది. ఇంట్రాడేలో 77,424.81 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేసిన సూచి చివరికి 110.64 పాయింట్ల నష్టంతో 77,580,31 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 26.35 పాయింట్ల నష్టంతో 23,532.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత క్షీణించి 84.41కి చేరింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టపోగా, అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.23 డాలర్ల వద్ద ట్రేడయింది. అదేవిధంగా బంగారం ఔన్సు 2546 వద్ద కొనసాగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.